ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 336 పేజీలు : 10+4 వెల : 6.50


కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు గ్రీన్ సిగ్నల్ 2లో

నేడు యుపిఎస్సీ చైర్మన్‌తో సిఎం రేవంత్ భేటీ 7లో






# కాళేశ్వరం ఇక ప్రశ్నార్థకమేనా?

## మేడిగడ్డ ఘటనతో ప్రాజెక్టు భవిష్యత్తుపై నీలినీడలు


### వేసవినాటికి వట్టిపోనున్న 15 రిజర్వాయర్లు

### వరదనీట మునిగిన పంప్‌హౌజ్ మోటార్లకు మరమ్మతులే లేవు

### ఆర్థిక వ్యవస్థను కుంగదీసే ఐరావతంగా మారిన ప్రాజెక్టు



**హైదరాబాద్, జనవరి 4,ప్రభాతవార్త:** మేడిగడ్డ ప్రాజెక్టు ఏడవ బ్లాక్‌లోని 20వ పియర్ కుంగుబాటు,సరస్వతి బ్యారేజీ లీకేజితో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భవిష్యత్‌పై అనిశ్చితి నెలకొనడమే కాకుండా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కుంగదీసే ఐరావతంగా అవతరించింది. కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా బీడుబారిన భూముల ధరలు వందింతల రెట్లు పెరిగాయి. మరోవైపు నిజామాబాద్-హైదరాబాద్,వరంగల్-హైదరాబాద్, కరీంనగర్-హైదరాబాద్ రహదారుల్లో రియల్ భూమ్ కూడా కుప్పకూలే ప్రమాదం వాటిల్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు వేగంగా నిర్మించాలని రికార్డులు సృష్టించాలని నాటి ప్రభుత్వం ఆరాటపడిందేకాని గోదావరి నదిలో భూభౌతిక స్థితిపై భవిష్యత్‌లో సంభవించబోయే అనర్థాలను నిపుణులతో సమీక్షచేయకపోవడం ఇప్పుడు తెలంగాణ సమాజంకు తీవ్రశాపంగా మారింది. లక్ష్మీ,సరస్వతి,పార్వతి బ్యారేజీలు వాటి ఆధారంగా నిర్మించిన 15 రిజర్వాయర్లు ఈ వేసవి నుంచే వట్టిపోనున్నాయి. బ్యారేజిల నుంచి నీటిని ఎత్తిపోయడానికి గోదావరి ప్రవాహానీటి మట్టానికి దిగువన ఉండే ప్రాంతాలలో పంపుహౌజ్‌లు నిర్మించారు.మేడిగడ్డ వద్ద నిర్మించిన బ్యారేజిలో నుంచి కన్నెపల్లి పంప్ హౌజ్ ద్వారా అన్నారం బ్యారేజికి, అన్నారం బ్యారేజి బ్యాక్ వాటర్‌ను సిరిపురం పంప్‌హౌజ్ ద్వారా సుందిళ్ళ బ్యారేజికి, సుందిళ్ళబ్యారేజి నీటిని గోలివాడ పంప్‌హౌజ్ ≫2



గురువారం లక్షద్వీప్ సముద్రతీరంలో ప్రధాని మోదీ 2లో

## అలల సవ్వడిలో ప్రధాని మోదీ

### లక్షద్వీప్ సముద్ర తీరంలో కాస్సేపు ప్రధాని విహారం

మరో 29 మందిని కేటాయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరిన సిఎం రేవంత్‌రెడ్డి

పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలి

మెట్రో రెండో దశ తాజా ప్రతిపాదనలనూ ఆమోదించాలి

కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్, హర్‌దీప్ సింగ్‌ను కోరిన సిఎం

మంత్రులతో కలిసి ఢిల్లీలో సిఎం బిజీబిజీ

# ఐపిఎస్‌ల సంఖ్య పెంచండి



గురువారం కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి4:** రాష్ట్ర పునర్విభజన చట్టం అమలుతో పాటు కేంద్రం నుంచి కావాల్సిన సహాయాన్ని కోరేందుకు రేవంత్ సర్కార్ ఢిల్లీ బాట పట్టింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులను, అధికారులను వెంట తీసుకుని గురువారం నాడు ఢిల్లీలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా, కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్, కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హార్‌దీప్‌సింగ్‌లను కలిసి పలు వినతిపత్రాలను అందజేశారు. కేంద్రహోం మంత్రి అమిత్‌షాతో రాష్ట్రవిభజన సమస్యలపై ప్రధానంగా ఆయన చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపిఎస్ ≫2

# ఏప్రిల్ 1 నుండి ఉచిత విద్యుత్!

## చార్జీల పెంపుదలకు రాష్ట్ర సర్కార్ నో

### 2024-25లో రూ.3,500 కోట్ల భారం పడుతుందని అంచనా

### కసరత్తు పూర్తి చేసిన విద్యుత్ పంపిణీ సంస్థలు



**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా రేవంత్‌రెడ్డి సర్కార్ వడి వడిగా అడుగులు వేస్తోంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడంతో పాటు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో సామాన్యులపై భారం పడకుండా కరెంటు చార్జీల పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం నో చెప్పినట్లు తెలుస్తోంది. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయడంపై దృష్టిసారించింది. అద్దెఇళ్లలో నివసించే వారికి కూడా ఉచిత విద్యుత్ సరఫరాను అమలు చేయనుంది. ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే ఉచిత పథకాన్ని ఏప్రిల్ నెల 1వ తేదీ నుండి రాష్ట్రంలో అమలు చేసేందుకు రంగం సిద్ధమైంది. 1 నుండి 200 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తే విద్యుత్ పంపిణీ సంస్థలపై 3,500 కోట్ల రూపాయల మేర భారం పడుతుందని అంచనా వేశాయి. ఈ సొమ్మును సబ్సిడీ కింద తెలంగాణ ప్రభుత్వం పంపిణీ సంస్థలకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిని అనుమతి కోరేందుకు పంపిణీ సంస్థలు ప్రతిపాదనలు పూర్తి చేసినట్లు అధికార వర్గాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ అవసరాలకు వాడుకునే 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకం అమలు చేసే అంశంపై పంపిణీ సంస్థలు కసరత్తును పూర్తి చేశాయి. ఇందుకు గాను 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనల్లో వంపిణీ సంస్థలు ఉచిత విద్యుత్ పథకాన్ని చేర్చాయి. రాష్ట్రంలో 200 యూనిట్ల లోపు వినియోగించే వినియోగదారులు ఎందరు? వారికి ఉచిత్ విద్యుత్ కోసం అయ్యే వ్యయం ఎంత అనే గణంకాలతో ప్రతిపాదనలను సిద్ధం చేశాయి. ప్రధానంగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఈ 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఉచితంగా సరఫరా చేసేందుకు సిఫారసు చేసినట్లు సమాచారం. అంతే కాకుండా అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారికి కూడా ఈ పథకం కింద ఉచిత విద్యుత్ అందించాలని దాదాపు ఒక నిర్ణయానికి పంపిణీ సంస్థలు వచ్చి ఆ మేరకు ప్రతిపాదనల్లో కూడా పేర్కొంటున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టారిఫ్ ప్రతిపాదనల్లో దాదాపు 25 వేల కోట్ల రూపాయల మేర పంపిణీ సంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుందని అంచనా. ప్రస్తుత ఏడాదిలో వ్యవసాయ, దోబీఘాట్లు, సెలూన్లు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు 11 వేల కోట్ల రూపాయలను పంపిణీ సంస్థలకు కేటాయించింది. అయితే పంపిణీ సంస్థలకు వచ్చే ఆదాయం, చేస్తున్న వ్యయానికి మధ్య అంతరం నెలకు దాదాపు 1,400 కోట్ల రూపాయలకు పెరిగి, ఆ మేరకు పంపిణీ సంస్థలప ఆర్థిక ఇబ్బందులు ≫2



గురువారం ఢిల్లీలో వైఎస్ షర్మిలకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న రాహుల్, ఖర్గే

రాహుల్‌ను పిఎం చేయడం

# వైఎస్సార్ కల

అందుకే కాంగ్రెస్‌లో చేరా..

బిజెపిని గద్దెదించడమే లక్ష్యం

## వైఎస్సార్‌టిపి కాంగ్రెస్‌లో విలీనం

### ఖర్గే, రాహుల్ సమక్షంలో పార్టీలో చేరిన షర్మిల

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన తండ్రి, దివంగత వైఎస్సార్ కల అని కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల అన్నారు. ఇకపై తాను ఆ బాధ్యత తీసుకుని పనిచేయనున్నట్లు షర్మిల తెలిపారు. గురువారం ఢిల్లీలో వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. ఆమెతో పాటు ఆ పార్టీకి చెందిన 30 మంది ముఖ్యనేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం షర్మిల దంపతులు సోనియాగాంధీని కలిసారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇక నుంచి వైఎస్సార్ తెలంగాణ పార్టీ కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగం అన్నారు. దివంగత సిఎం వైఎస్సార్ చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారన్నారు. తెలుగు ప్రజలు ఆత్మీయ నాయకుడిగా చెరగని ముద్ర వేశారన్నారు. దేశంలోనే అతి పెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ అన్నారు. అన్ని వర్గాలు, కులాలు, ≫2

## ఇండియాకూటమితో కలిసి పది భారీ ర్యాలీలు

### 291 సెగ్మెంట్లలో కాంగ్రెస్ ఒంటరి పోటీ 7లో

### ఎఐసిసి సమావేశంలో పార్టీ అధిష్ఠానం నిర్ణయం



గురువారం హైదరాబాద్‌లో మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శించిన ఏపి సిఎం జగన్

# కెసిఆర్‌కు జగన్ పరామర్శ

## స్వాగతం పలికిన మాజీ మంత్రులు కెటిఆర్, ప్రశాంత్‌రెడ్డి

### లోటస్‌పాండ్‌లో కాస్సేపు తల్లి విజయమ్మతో మాటామంతీ

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** బీఆర్ఎస్ వ్యవస్థాపకులు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం పరామర్శించారు.గత నెలలో కేసీఆర్ ప్రమాదవశాత్తు బాత్‌రూమ్‌లో జారిపడటంతో ఎడమ తుంటి తీవ్రగాయమైంది.ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేసారు.ఆస్పత్రి నుంచి డిశార్జి అయిన తరువాత బంజార హిల్స్‌లోని నందినగర్‌లోని తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ రోజు ఆయనను పరామర్శించేందుకు విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం నుంచి సీఎం జగన్ హైదారాబాద్‌కు ప్రత్యేక విమానంలో బయలు దేరారు.ఉదయం 111.30గంటల ప్రాంతంలో ఆయన బేగంపేట విమానాశ్రయం నుంచి కెసిఆర్ నివాస గృహానికి చేరుకున్నారు.అక్కడ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,మాజీ మంత్రి ప్రశాంతరెడ్డి స్వాగతం పలికారు.కెటీర్ జగన్ ఆలింగనం చేసుకుని,తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు సమాచారం.అనంతరం సీఎం జగన్ కేసీఆర్‌ను పరామర్శించారు.ఆయన ఆరోగ్యపరిస్దితిని అడిగి తెలుసుకున్నారు.ఇరువురి నడుమ వ్యక్తిగతంశాల మాత్రమే ఎక్కువ చోటు చేసుకున్నట్లు సమాచారం.కేసీఆర్ త్వరగా కొలుకొని క్రియాశీలకం కావాలని సీఎం జగన్ ఆయనతో వ్యాఖ్యానించారు.ఎన్నకల సమయంలో వైఎస్ జగన్ అచితూచి అడుగులు వేయాలని,ప్రజల అండ మీకు దండిగా ఉంది కాబట్టి మళ్ళీ మీరే సీఎం అవుతారని సీఎం జగన్‌తో కేసీఆర్ వా ్యఖ్యానించినట్లు సమాచారం.సీఎం అనుసరించి ≫2

# రెండు ఎమ్మెల్సీ సీట్లకు షెడ్యూలు

## 11న నోటిఫికేషన్.. 29న పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి4:** శాసనమండలి ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఇటీవల శాసనసభ ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందిన ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి,పాడి కౌశిక్‌రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు ఉపఎన్నిక జరగనుంది. ఈఇద్దరు శాసనసభ కోటా నుంచి ఎన్నికైనందున వారి స్థానంలో ఎమ్మెల్యేలు ఇద్దరినీ పెద్దల సభకు ఎన్నుకోవాల్సి ఉంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఉప ఎన్నిక కోసం ఈనెల 11వ తేదీన నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఆ రోజు నుంచి 18వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 19వ తేదిన నామినేషన్ల పరిశీలన చేపడతారు. ఉపసంహారణకు 22వ తేదీ వరకు గడువు ఉంటుంది. పోలింగ్ అవసరమైతే ఈనెల 29వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారు. పోలింగ్ అనంతరం ≫2

# 14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర షురూ

### 6700 కి.మీ. మేర ప్రణాళిక

**న్యూఢిల్లీ, జనవరి 4:** లోక్‌సభ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ ప్రధానపార్టీలుప్రచారంపై ఫోకస్ పెంచాయి. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ మరో యానరతతో ప్రజలముందుకు వస్తున్నారు. ఇప్పటికే భారత్‌జోడోయాత్రచేపట్టగా ఆపార్టీకి బూస్టింగ్ ఇచినచంది. ఈ యాత్రవల్ల కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.గతంలో దక్షిణభారత దేశం నుంచి ఉత్తరభారత దేశానికి భారత్‌జోడోయాత్ర చేపట్టగా ఇపుడు తూర్పునుంచి పడమరకు భారత్ జోడోన్యాయ్ ≫2



# అది గందరగోళ 'హస్తం'

## దరఖాస్తుల పేరుతో కాలయాపన

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పేరుతో దరఖాస్తులు అంటే ప్రజల్లో అయోమయం సృష్టిస్తోందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడారు. అభయహస్తం దరఖాస్తు విధానం పూర్తిగా రాజకీయ దృక్పథంలో భాగంగానే కనబడుతుందే తప్ప ప్రజలకు లబ్ది చేకూర్చే విధానం సరిగా లేదన్నారు. దరఖాస్తు ఫారం వెనుక మతలబు ఏంటో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల నేపథ్యంలో దరఖాస్తులు చేయకపోతే ఎలాంటి సాయం అందదని ప్రచారం చేస్తున్నారన్నారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, దరఖాస్తులు అవసరం లేకుండానే ప్రజలకు సంబందించి ఇచ్చిన హామీలు అమలు చ ఏసేందుకు అవకాశాలు ఉన్నాయి. మరి ఎందుకు ప్రజలకు అయోమయానికి గురిచేస్తున్నారు. పథకాల అమలు విషయంలో కేవలం కాలయాపన చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ్యం అన్నారు. గత పదిసంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదు, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు సమర్పించాలని ఎలా అడుతుందన్నారు. ఉద్యమం సమయంలో జైలుకు వెళ్లినవారు ఎఫ్ఐఆర్ పత్రం సమర్పించాలని అడగటం వెనుక మతలబేంటి? అంటూ ప్రశ్నించారు. ఉద్యమకారులు, ప్రజలు జైలుకు వెళ్లిన వివరాలన్ని ప్రభుత్వం దగ్గరే ఉన్నాయన్నారు. దరఖాస్తుల్లో వివరాలివ్వాలని అడగడం చూస్తుంటే ప్రజలను మరోసారిజైళ్ల చుట్టూ పోలీసు స్టేషన్‌ల చుట్టూ తిప్పాలనుకోవాలా? అంటూ ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రతినెల రూ.2500 చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చింది. పొదుపు సంఘాలకు మహిలలకు ఇవ్వాలనుకున్నప్పుడు ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంది కందా అంటూ ప్రశ్నించారు. అసలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న మహిళలకు ఇస్తారా? లేక మహిళందరికి ఇస్తారా అనేది స్పష్టత ఇవ్వలేదన్నారు. కేవలం దరఖాస్తుల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఎదిగిందన్నారు. ఇటీవల ≫2




**కవరట్టి, జనవరి 4:** తన పర్యటనల్లో ప్రధాని మోడీ చూపించే వైవిధ్యం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. అటు అభివృద్ధిపథకాలపై ర్యాలీలు బహిరంగసభలు చేస్తూనే మరోపక్క వైవిధ్యంతో కూడిన శైలి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ప్రధానిమోడీ మొదటి సారిగా లక్షద్వీప్‌లో రెండురోజులపర్యటనకు వచ్చారు. సముద్ర తీరంలో నడుస్తూ మరికొంతసేపు సేద తీరుతూ సముద్ర తీర అలల సవ్వడిని ఆస్వాదించారు. తీరప్రాంతంలోప్రశాంతంగా కాసేపు ప్రకృతి అందాలను ఆస్వాదించారు. అంతేకాకుండా సాహసకృత్యాలు కూడా చేసారు. లక్షద్వీప్ తీరంలో ప్రధానిమోడీ స్నార్కలింగ్‌చేసారు. కళ్లజోడు తరహాలో ఉండే ఒక గొట్టంలాంటిపరికరాన్ని ధరించి గాలిపీలుస్తూ నీటిలో కాసేపు ఈతకొట్టారు. ఆ ఫోటోలు కూడా ఇపుడు సోషల్‌మీడియా ఖాతాలోప్రధాని వైరల్‌చేసారు. సాహసయాత్రికుల జాబితాలో లక్షద్వీప్ ఉండాల్సిందేనని తన చర్యల ద్వారా పర్యాటకులకు సూచిం చారు. స్నార్కలింగ్‌లో సముద్రగర్భంలోని పగడపు దిబ్బలు, జీవరాశు లను ప్రత్యక్షంగా వీక్షించారు. లక్షదీవుల సౌందర్యం అకనకడిప్రజల మమకా రం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంతమైన వాతావరణంతో ఈ దీవులు మనల్నిమంత్రముగ్ధులను చేస్తున్నాయి. 140కోట్లమందిభారతీయుల సంక్షేమంకోసం నేను మరింత కష్టపడి ఎలాపనిచేయాలో ఈ వాతావరణం నాకు నేర్పింది. సాహసాలు చేయాలనుకునేవారు మీ లిస్ట్‌లో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోండి అని మోడీ పోస్టులో రాసారు. స్నార్కలింగ్‌చేసానని, ఇది ఎంతో అద్భుతమైన అనుభవం అన్నారు. సముద్రగర్భంలో చేసేడైవింగ్‌తో పర్యావరణంజీవరాశులను కూడా అన్వేషించే అవకాశం లభించిందని మోడీ అన్నారు.

# కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు గ్రీన్ సిగ్నల్

## సింగిల్ జడ్జి ఉత్తర్వులను కొట్టివేసిన డివిజన్ బెంచ్

### నాలుగు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అడ్డంకులు తొలిగాయి. గతంలో సింగిల్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ గురువారం కొట్టివేసింది. నాలుగు వారాల్లో నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టిఎస్ఎల్ పిఆర్‌బి)ని ఆదేశించింది. అయితే, ప్రశ్నల తప్పిదాలపై నిపుణుల కమిటీని నియమించి పరిశీలించాలని, ఎవ్వరికీ కూడా అన్యాయం జరగకుండా చూడాలని సూచించింది. కానిస్టేబుల్ పరీక్ష పత్రంలో ఇచ్చిన 4 ప్రశ్నలు తెలుగులో ఇవ్వలేదని, అందుకు తాము మార్కులు కోల్పోయామని, మార్కులు కలిపేలా ఆదేశించాలని అభ్యర్థిస్తూ గతంలో హైకోర్టులో దాఖలైన పిటిషన్లను విచారించిన సింగిల్ జడ్జి నాలుగు మార్కులు కలపాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మరికొందరు అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. పిటిషన్లపై విచారణ సందర్భంగా నాలుగు ప్రశ్నలకు అప్పన్లను చర్చించాల్సి ఉన్న పదాలనే వాడామని, ఆ ప్రశ్నలు అందరికీ అర్థమయ్యేవేనని రిక్రూట్‌మెంట్ బోర్డు తరపు న్యాయవాది నివేదించారు. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేయాలని అభ్యర్థించారు. పిటిషనర్లు, ప్రతివాదుల వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారుల సహకారంతో నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని, అభ్యంతరాలున్న నాలుగు ప్రశ్నలపై ఏ విషయం తేల్చి నియామకాలు చేపట్టాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో 15,640 కానిస్టేబుల్ పోస్టుల నియమకాలకు అడ్డంకులు తొలిగాయి.

## వారం - వర్జ్యం

తేది : 05-01-2024, శుక్రవారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, మార్గశిర మాసం, దక్షిణాయనం హేమంత ఋతువు, బహుళపక్షం నవమి రా.11.47, చిత్త రా.7.49 వ.రా.1.47-3.29,దు.ఉ.8.59-9.43 (2) మ.12.42-1.26, ఉత్తరాషాఢ కార్తె శుభసమయం లేదు రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వారఫలం

**మేషం:** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణబాధలు తీరుతాయి.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**మిథునం:** కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపరుస్తాయి.

**కర్కాటకం:** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. రుణబాధలు పెరుగుతాయి. దైవదర్శనం.

**సింహం:** వైద్య, పారిశ్రామిక రంగాలలోని వారికి పరీక్షా కాలంగా ఉంటుంది.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు.

**తుల:** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగుతుంది. ధనలాభం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. అనుకోని అతిథులను కలుస్తారు.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. ధనలాభం.

**మకరం:** రుణ బాధలు తొలగుతాయి. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**కుంభం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం:** అంతర్గత శత్రువులు అధికమవుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాళేశ్వరం ఇక ప్రశ్నార్థకమేనా?

≫ ద్వారా ఎగువకు ఎత్తిపోసేందుకు కాళేశ్వరం లిఫ్ ఇరిగేషన్‌ను రూపకల్పన చేశారు. పంప్‌హౌజ్‌లు గోదావరి వరదనీటి ప్రవాహంకు దిగువన ఉండటంతో అవి ఇప్పటికే 2021,2022 సంవత్సరంలో సంభవించిన వరదల కారణంగా సిరిపురం, కన్నెపల్లి పంప్‌హౌజ్ మోటార్లు రెండు పర్యాయాలు మునిగిపోయాయి. మోటార్లు అన్ని నేటికి మరమ్మతుకు నోచుకోలేదు. కాళేశ్వరం పంప్‌హౌజ్‌లోని కన్నెపల్లి పంప్ హౌజ్ పరిశీలిస్తే ఈ మూడు ప్రాజెక్టుల నిర్మాణంలో విస్తుపోయే లోపాలు కళ్ళకు కట్టినట్లు తెలుపుతాయి. పిల్లర్లు, పంప్‌హౌజ్ గోడలతో కలిపి నిర్మాణాలు చేయకుండా వేర్వేరుగా నిర్మించడం వల్ల కాళేశ్వరంప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగిపోవడానికి కారణమని చెప్పొచ్చు. కాంట్రాక్టర్లకు ఇంజనీర్లకు సమన్వయం కొరవడటం వల్ల కన్నెపల్లి మూడు పంపు హౌజ్‌లు కూడా నీటిమట్టానికి దిగువన నిర్మించడం వల్లే ముంపుకు గురైనాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సిరిపురం పంపుహౌజ్ ఇప్పటికే రెండు సార్లు కొద్దిపాటి వరదకు ముంపుకు గురైంది. గోదావరి నదుల నీటిమట్టానికి దిగువకు పంపుహౌజ్‌ల ఏర్పాటుకు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సిఇ ఆమోదించడం కూడా సాగునీటిరంగ నిపుణులను విస్మయంకు గురిచేసింది. జెన్‌కో,ఎం.జి.ఎ. డి ఆమోదం ప్రకారం +111.00 మీటర్లు, నీటి మట్టం పైన పంప్‌హౌజ్‌లు నిర్మాణంలు వుండాలి కానీ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సిఇ కూడా ఎందుకో ఏమో కానీ +106.70మీటర్లు, వద్ద ఆమోదించింది. నీటి మట్టం కంటే 4.30ఎం, దిగువకు కట్టడానికి ఆమోదం తెలిపారు. 2022లో గోదావరి వరద +108ఎం, ఎత్తులో ప్రవహించడం వల్లే కన్నెపల్లి పంపుహౌజ్ ముంపుకు గురైనది. అన్నారం సరస్వతి పంప్‌హౌజ్ జెన్‌కో ఎంజిఎడి ఆమోదించిన దాని ప్రకారం +132.00 మీటర్లు కాగా సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సిఇ మాత్రం +124 మీటర్లకు నిర్మాణంకు అనుమతి ఇచ్చారు. 8మీటర్ల దిగువన పంప్‌హౌజ్ నిర్మించారు. పార్వతి పంప్ హౌజ్ గోలివాడలో జెన్‌కో ఎంజిఎడి +143మీటర్లు సూచించగా +137 మీటర్లకు పరిమితమై కట్టారు. గోదావరి నీటి మట్టంకు 6మీటర్ల దిగువన పంప్‌హౌజ్ నిర్మించారు. గోదావరి నీటి ప్రవాహానికి సమీపంలోనేన ఏర్పాటు చేసిన పంప్‌హౌజ్ మోటార్లు వరదనీటిలో మునిగిపోతే లా అన్న విషయాన్ని ఇటు కాంట్రాక్టర్లు, అటు ఇరిగేషన్ అధికారులు ఎందుకు విస్మరించారు. అదృశ్యశక్తుల ఒత్తిడికి వీరు తలవొగ్గడంతో రెండు పంపుహౌజ్‌లను వరద నీరు ముంచి మోటార్లు అని చెడిపోయాయి. గోదావరి నీటిప్రవాహమట్టంకు దిగువన ఈ మూడు బ్యారేజీల పంపుహౌజ్‌ల నిర్మాణం చేయడమే ఈ ప్రాజెక్టు భవిష్యత్‌పై నీలినీడలు ఆవరించేలా చేశారు.

# రెండు ఎమ్మెల్సీ సీట్లకు షెడ్యూలు

≫ అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు. అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు. ఫిబ్రవరి 1లోగా ఈ ఉప ఎన్నిక ప్రక్రియ ముగియనుంది. ఉప ఎన్నిక ద్వారా ఎన్నికయ్యే ఎమ్మెల్సీల పదవీకాలం 2027 నవంబర్ 30 వరకు ఉంటుంది. తెలంగణ శాసనమండలిలో మొత్తం 40 స్థానాలు ఉండగా బిఆర్‌ఎస్‌కు 28 మంది ఎమ్మెల్సీల బలం ఉంది. కాంగ్రెస్ పార్టీకి కేవలం ఒకే ఒక్క సభ్యుడు జీవన్‌రెడ్డి ఉన్నారు. ప్రస్తుతం మండలిలో మజ్లీస్‌కు ఇద్దరు సభ్యులు, బిజెపికి ఒక సభ్యుడు, ఒక స్వతంత్ర సభ్యుడు ఉన్నారు. ప్రస్తుతం గవర్నర్ నామినేటెడ్ కోటాలో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో శాసనమండలిలో బిఆర్‌ఎస్‌నే అత్యధిక ఎమ్మెల్సీలను కలిగి ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నలుగురు ఎమ్మెల్సీలు గెలుపొందారు. దీంతో వీరు శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. వీరిలో బిఆర్‌ఎస్‌కు చెందిన శాసనసభ కోటా ఎమ్మెల్సీలైన కడయం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి, అలాగే పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ జాబితాలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు. స్థానిక సంస్థల కోటా సభ్యుడైన కసిరెడ్డి నారాయణరెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలో చేరి కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలిచి గెలుపొందారు. బిఆర్‌ఎస్‌కు చెందిన మరో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఇప్పుడు ఎమ్మెల్యే కోటా కింద ఎన్నికైన ఎమ్మెల్సీలు రాజీనామాతో రెండు స్థానాలు ఖాళీ అయి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేసన్ రిలీజ్ చేసింది.

# ఏప్రిల్ 1 నుండి ఉచిత విద్యుత్!

≫ తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో మరో రెండు, మూడు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో విద్యుత్ చార్జీల పెంపు దలకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖత కనపరచ లేదని వెల్లడైంది. అయితే ఇదే సమయంలో వస్తున్న ఆదాయ, వ్యయం మధ్య అంతరాన్ని తగ్గించుకునేందుకు ప్రత్యమ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు స్పష్టం చేసినట్లు తెలియవచ్చింది.

# కెసిఆర్‌కు జగన్ పరామర్శ

≫ ఆయన వ్యక్తిగత వ్యవహారాల ఇన్‌చార్జ్ ఎంఎల్‌సీ తలశిల రఘురామ్, ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి అనా న్నరు. సీఎం జగన్ అనుహ్యాం లోటస్‌పాండ్‌లో తన నివాసగృహానికి వెళ్ళారు. అక్కడ ఉన్న తల్లి విజయమ్మను కలుసుకున్నారు. తల్లితో ఆయన పలు అంశాలు మాట్లాడారు. కుమారుని యోగక్షేమాలను విజయమ్మ సీఎం జగన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయనను ముద్దాడిన విజయమ్మ, కుమారుని కౌగలించుకుని భావోద్వేగాని గురయ్యారు. అనంతరంవిజయమ్మ తన కుమారుడు రాజకీయాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రత్యేకంగా ప్రార్ధన చేసారంటున్నారు. తల్లి విజయమ్మ చేతుల మీదుగానే ఆయన లోటస్‌పాండ్‌లోని ఇంట్లోనే ఆయన లంచ్‌చేసి, అక్కడ సుమారు 40నిమిషాలు అక్కడ గడిపారు. విజయవాడ బయలు దేరారు. దాదాపు రెండేళ్ళగా ఆయన లోటస్‌పాస్ ఇంటికి రాలేదు. లోటస్‌పాండ్ నుంచి ఆయన బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి తాడేపల్లిలోని నివాసగృహానికి చేరుకున్నారు.

# అది గందరగోళ 'హస్తం'

≫ జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నభూతో న భవిష్యత్తు అనేలా అద్భుత రీతిలో ప్రజలు నరేంద్రమోడి పట్టం కట్టారన్నారు. ప్రధాని మోడిని గజదొంగ అని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గజదొంగల పాలిట యముడు నరేంద్రమోడి అన్నారు. యుపిఎ ప్రభుత్వంలో సుమారు రూ.12లక్షలకోట్ల దోపిడి జరిగిందన్నారు. భారతీయ జనతాపార్టీపై ఆరోపణలు చేస్తే తిరుగుబాటు తప్పదన్నారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ లేదు, ఆ పార్టీ అవసరం లేదు, బిఆర్‌ఎస్ అంటే బిచాన ఎత్తేసే పార్టీ అన్నారు. ఒకటి రెండు సీట్లు గెలిచి సాధించేది ఏమీ లేదని, అందుకే తెలంగాణ ప్రజలు బిఆర్‌ఎస్‌కు ఓటు వేసే అవకాశమే లేదు, ఓటు వేస్తే ఆ ఓటు మురిగిపోవడం ఖాయం అందుకే ప్రజలు బిజెపికి పట్టకడుతున్నారన్నారు. జనవరి 22వ తేదిన అయోధ్య శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం జరనుందని, అయోధ్య భవ్యరామాలయం భారత సంస్కృతికి చిహ్నం అన్నారు.

# 14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర షురూ

≫ యాత్రచేపడుతున్నారు. ఈనెల 14వ తేదీ రాహుల్‌గాంధీ యాత్రప్రారంభం అవుతుంది. 15 రాష్ట్రాల మీదుగా 67 రోజులపాటు యాత్రకొనసాగుతుంది. 6700 కిలోమీటర్లమేర రాహుల్‌గాంధీ యాత్రచేస్తారని పార్టీనేతలు వెల్లడించారు. గురువారం జరిగిన పార్టీ అగ్రనాయకత్వం సమావేశంలోకూడా ఇదే చర్చను కొనసాగించారు. కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ నాలుగువేల కిలోమీటర్లమేర భారత్‌జోడోయాత్రను రాహుల్‌గాంధీ చేపట్టారు. 136 రోజులుజరిగిన యాత్ర కాశ్మీర్‌లోని లాల్‌చౌక్‌లోముగిసింది. ఇపుడు భారత్‌జోడో న్యాయ్‌యాత్రచేపడుతున్నారు. యాత్రపేరుముందు భారత్ న్యాయ్‌యాత్ర అని ఉండేది. తర్వాత దానికి జోడోచేర్చారు. మొదటి యాత్రకు జోడోచ ఏపట్టడంతో సెంటిమెంట్‌వర్కవుట్ అయింది. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఇపుడు దానినే ఫాలో అవుతున్నారు. అలాగేముందు 14 రాష్ట్రాల్లో యాత్రను షెడ్యూలుచేసారు. ఇపుడు మరో రాష్ట్రాన్ని చేర్చారు. దీనితో పర్యటించే కిలోమీటర్లు కూడా 6200నుంచి 6700కు పెరిగాయి. భారత్ న్యాయ్‌జోడోయాత్ర 110 జిల్లాలగుండా 100 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాగుతుంది. వీటిలో 337అసెంబ్లీ నియోజకవర్గాలుకూడా కలుస్తాయి. రాహుల్‌గాంధీచేపట్టే యాత్రలో పాల్గొనాలని ఇండియా కూటమి పార్టీలను కోరామని కాంగ్రెస్ పార్టీచెపుతోంది.

# రాహుల్‌ను పిఎం చేయడం వైఎస్సార్ కల

≫ మతాలకు న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు. దేశాన్ని నిర్మించిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. బిజెపి పాలనతో మణిపూర్ అల్లకల్లోలమైందన్నారు. 60వేల మంది నిరాశ్రయులు అయ్యారన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే అన్ని రాష్ట్రాలకూ మణిపూర్ గతే పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్‌గాంధీ ప్రజల్లోకి వెళ్లారని, ఆ యాత్ర ప్రభావం ఈ రోజు కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కెసిఆర్‌ను గద్దె దించడం, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా వైఎస్సార్ తెలంగాణ పార్టీ తెలంగాణలో పోటీ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శక్తి మేరకు పనిచేస్తానన్నారు. ఏపికాదు అండమాన్‌లో బాధ్యత ఇచ్చినా కాంగ్రెస్ పార్టీకోసం పనిచేస్తానని, రెండు, మూడు రోజుల్లో అన్ని విషయాలను క్లారిటీగా చెప్తానని వెల్లడించారు.

# ఐపిఎస్‌ల సంఖ్య పెంచండి

≫ అధికారులను కేటాయించాలని సిఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన సమయంలో 76 మంది ఐపిఎస్ అధికారులను కేటాయించారని తెలిపారు. జిల్లాల విభజన, వివిధ శాఖల పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్రానికి అదనంగా 29 మంది అదనపు ఐపిఎస్ పోస్టులను కేటాయించాలని కోరారు. 2024లో కొత్తగా వచ్చే ఐపిఎస్ బ్యాచ్ నుంచి తెలంగాణకు అధికారులను అదనంగా కేటాయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర పునర్విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల వివాదాన్ని పరిష్కరించాలని, ఢిల్లీలోని ఉమ్మడి రాష్ట్ర భవన్ విభజనను సాఫీగా పూర్తి చేయాలని, చట్టంలో ఎక్కడా పేర్కొన్నకుండా ఉన్న సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకోవడం విషయంపై దృష్టి సారించాలని కేంద్ర హోమ్ మంత్రికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో బలోపేతానికి రూ.88 కోట్లు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో బలోపేతానికి రూ.90 కోట్లు అదనంగా కేటాయించాలని కోరారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్, హైకోర్టు భవనం, లోకాయుక్త, ఎస్‌హెచ్‌ఆర్సీ వంటి భవనాలను ఆంధ్రప్రదేశ్ వినియోగించుకున్నందున ఆ రాష్ట్రం నుంచి వడ్డీతో కలిపి మొత్తం రూ.408 కోట్లు ఇప్పించాలని అమిత్‌షాను కోరారు.

**ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే విధానం ప్రస్తుతం అమలులో లేదన్న కేంద్రం**

తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి వసతి పెంపొందించి వెనుకబడి ప్రాంతాల అభివృద్ధికి దోహదపడేందుకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర జలశక్తి మంత్ర గజేంద్రసింగ్ షెకావత్‌తో ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు సమావేశమయ్యారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను కేంద్రమంత్రికి వారు వివరించారు. కరువు, ఫ్లోరైడ్ పీడిత జిల్లాలైన నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి సాగునీరు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నుంచి ఆరు జిల్లాల పరిధిలోని 1226 గ్రామాలతో పాటు హైదరాబాద్ మహానగరానికి తాగు నీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే పలు అనుమతులు తీసుకున్నా ఇంకా హైడ్రాలజీ, ఇరిగేషన్ ప్లానింగ్, అంచనా వ్యయం, బీసీ రేషియో, అంతరాష్ట్ర అంశాలు కేంద్ర జల సంఘం పరిశీలనలో ఉన్నాయని, వాటికి వెంటనే ఆమోదం తెలపాలని కోరారు. ప్రాజెక్టు ప్రాధాన్యం దృష్ట్యా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులు కేంద్రం నిధులు పొందేందుకు అర్హత కలిగిన వున్నాయని వాటికి నిధులు కేటాయించాలని వారు కోరారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మిడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. 2014 తర్వాత కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించలేదని, ఆ విధానం ప్రస్తుతం అమలులో లేదని జల్‌శక్తి తెలిపారని పేర్కొన్నారు. అయితే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ప్రాధాన్యం దృష్ట్యా ఆ ప్రాజెక్టుకు తమ శాఖ పరిధిలోని మరో పథకం కింద 60శాతం నిధులు కేటాయిస్తామని జల్‌శక్తి మంత్రి హామీ ఇచ్చారని ఉత్తమ్ తెలిపారు. అంతకు ముందు కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖమంత్రి హార్‌దీప్‌సింగ్ పురితో కూడా సమవేశమయ్యారు. మెట్రో రెండో దశ సవరించిన ప్రతిపాదనలు అమోదించాలని ఆయనకు సిఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశను(బిహెచ్‌ఈఎల్-లక్డీకాపూల్, నాగోల్-ఎల్‌బీ నగర్-26 కి.మీ. రూ. రూ.9100 కోట్ల అంచనా వ్యయం కానుంది. విమానాశ్రయం మెట్రోకారిడార్-రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు 32 కి.మీ రూ.6,250 కోట్ల అంచనా వ్యయం) సవరించాల్సి ఉందని తెలిపారు. సవరించిన ప్రతిపాదనల ప్రకారం ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టే విషయాన్ని పరిగణించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. హైదరాబాద్‌లోని మూసీ రివర్ ఫ్రంట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, అమ్యూజ్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, బిజినెస్ ఏరియా, దుకాణ సముదాయాలతో బహుళ విధాల ఉపయోగపడేలా చేయాలనుకుంటున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వాటిని ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి వెంట ప్రధానకార్యదర్శి శాంతికుమారి, డిజిపి రవిగుప్తా, ఇంటిలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్‌తో భేటీ అయిన సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:04/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 576761
2nd Prize Rs.7000/- 14547
3rd Prize Rs.3500/-
02150 06754 16295 19120 31982
36077 55182 76878 82734 88453
4th Prize Rs.200/-
1596 1789 1973 3686 4488 6035 7143
8008 8098 9958
5th Prize Rs.100/-
1204 1686 2183 2464 3274 4238 5774
5789 6217 7083
6th Prize Rs.50/-
0067 1474 3329 4546 5768 7086 8907
0389 1535 3378 4697 5897 7148 9110
0500 1608 3546 4706 5965 7432 9143
0511 1859 3652 4729 6005 7497 9326
0644 1866 3660 4735 6209 7620 9376
0820 1891 3721 4742 6325 7852 9425
0823 1936 3778 4804 6397 7935 9475
0891 2051 3974 4958 6407 8180 9482
1008 2074 3989 4968 6420 8304 9610
1150 2255 4105 5010 6475 8326 9980
1180 2298 4227 5057 6513 8342
1277 2593 4248 5088 6608 8504
1318 2607 4354 5323 6789 8601
1356 2705 4513 5474 6869 8618
1456 3110 4515 5746 6977 8842

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 259868
2nd Prize Rs.7000/- 34705
3rd Prize Rs.3500/-
01862 03496 03773 35671 39571
40389 62403 67342 78195 95267
4th Prize Rs.200/-
1279 1281 2423 3508 5344 5534 6367
6601 6731 9769
5th Prize Rs.100/-
1567 2286 2932 3126 3854 4049 4606
4777 7550 9130
6th Prize Rs.50/-
0079 2053 3471 4846 6863 8052 9234
0134 2109 3540 4848 6994 8097 9244
0262 2140 3587 5287 7097 8101 9403
0532 2147 3597 5341 7107 8174 9505
0536 2265 3717 5588 7112 8203 9613
0918 2407 3752 5598 7151 8332 9652
1311 2464 4009 5869 7181 8429 9680
1343 2498 4120 6008 7317 8748 9759
1514 3030 4172 6122 7515 8791 9770
1534 3115 4223 6211 7777 8814 9789
1686 3154 4370 6224 7867 8825
1708 3232 4488 6284 7876 8868
1879 3290 4533 6464 7917 8887
1980 3328 4628 6716 7960 8916
2050 3394 4837 6808 7981 9103

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:04/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 398383
2nd Prize Rs.7000/- 86781
3rd Prize Rs.3500/-
11637 25863 33093 46979 47374
61600 65154 73728 87684 98408
4th Prize Rs.200/-
0255 1966 3584 4147 4533 4710 5548
5806 7792 7948
5th Prize Rs.100/-
1700 3508 4366 4432 5814 5842 6092
6398 7477 9828
6th Prize Rs.50/-
0153 1837 3265 4631 6570 7577 9374
0197 2018 3391 4663 6702 7698 9395
0262 2035 3456 4801 6756 7882 9416
0413 2142 3548 5073 6805 8040 9457
0693 2263 3702 5105 6877 8077 9550
0808 2505 3822 5129 6913 8326 9592
0871 2541 3971 5300 6962 8385 9767
0990 2552 4182 5374 6999 8473 9813
1062 2613 4198 5542 7019 8619 9966
1241 2616 4270 5683 7039 8835 9993
1294 2717 4355 6097 7267 8927
1416 2910 4364 6123 7278 9205
1439 2927 4404 6442 7322 9289
1520 2951 4527 6503 7326 9290
1649 3085 4578 6538 7348 9317

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 189952
2nd Prize Rs.7000/- 57412
3rd Prize Rs.3500/-
29323 29885 30741 32338 35061
39479 70679 78237 82105 96802
4th Prize Rs.200/-
0585 1425 2342 4032 4685 5201 5672
7594 8321 9735
5th Prize Rs.100/-
0621 2169 4242 4276 5015 5459 5510
5955 8426 9926
6th Prize Rs.50/-
0106 1552 3278 4835 5666 7093 8978
0229 1690 3327 4848 5682 7861 9108
0234 1841 3363 4959 5721 7926 9197
0276 2036 3498 5038 5815 7944 9251
0397 2091 3665 5043 5870 7994 9306
0601 2172 3722 5068 6073 8238 9451
0772 2297 3847 5134 6081 8267 9468
0831 2392 3860 5306 6393 8329 9472
0853 2598 3871 5317 6489 8401 9568
0974 2685 3875 5350 6646 8536 9971
1048 2757 4039 5381 6716 8763
1068 3114 4097 5396 6717 8795
1132 3133 4613 5397 6744 8841
1195 3147 4790 5403 6890 8870
1507 3216 4828 5411 7091 8943

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:04/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 949135
2nd Prize Rs.7000/- 49770
3rd Prize Rs.3500/-
04009 25070 32016 36018 48461
55078 57703 92574 99515 99597
4th Prize Rs.200/-
0559 2938 3876 3878 5063 5211 6317
7766 8025 9891
5th Prize Rs.100/-
0250 0262 1618 1781 2230 4355 5832
6061 8349 8725
6th Prize Rs.50/-
0016 1284 3400 4604 5621 6842 8582
0046 1492 3448 4623 5648 6885 8688
0165 1566 3465 4693 5708 6893 8698
0184 1697 3710 4810 5845 6922 9011
0199 1707 3824 4934 5991 6953 9530
0247 1709 3932 4968 6026 7150 9551
0273 1865 3942 5025 6068 7177 9560
0390 2122 4001 5053 6231 7229 9618
0701 2254 4085 5056 6389 7448 9893
0731 2407 4091 5249 6457 7636 9936
0747 2590 4144 5284 6503 7812
0765 2615 4255 5309 6557 7831
0781 2741 4330 5319 6572 7951
0930 3153 4440 5375 6745 8174
1035 3267 4484 5613 6834 8206

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 417503
2nd Prize Rs.7000/- 74324
3rd Prize Rs.3500/-
09881 12792 36585 47628 52771
54593 76060 90949 94811 99152
4th Prize Rs.200/-
0407 1100 1437 3031 4209 4513 6277
7844 8114 9414
5th Prize Rs.100/-
0286 1922 2058 2175 3145 4884 5095
5490 8142 9307
6th Prize Rs.50/-
0049 1727 3097 4648 5602 6678 8974
0065 1858 3114 4778 5623 6721 8990
0128 1881 3320 4826 5915 6724 9043
0209 1885 3501 4918 5947 6824 9088
0338 1961 3645 4931 5984 7031 9139
0497 1977 3731 5031 6017 7046 9601
0559 2204 3732 5049 6045 7456 9645
0578 2213 3736 5097 6059 7498 9823
0645 2361 3835 5241 6190 7504 9852
0953 2446 3908 5261 6217 7567 9917
1167 2464 3980 5309 6415 7671
1188 2470 4013 5419 6456 8085
1652 2745 4181 5468 6560 8324
1661 2870 4254 5527 6588 8397
1668 2956 4360 5572 6621 8901

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:04/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 745205
2nd Prize Rs.7000/- 63890
3rd Prize Rs.3500/-
04957 07118 17408 24666 34275
51581 55774 64543 65138 82680
4th Prize Rs.200/-
0489 0826 1913 3160 3287 3505 4432
5894 7337 9094
5th Prize Rs.100/-
1184 1912 2365 3019 4278 5231 5776
7192 7844 9975
6th Prize Rs.50/-
0121 1945 3474 5583 6814 8184 9404
0141 2013 3495 5647 6854 8215 9435
0254 2091 3588 5682 6895 8268 9499
0327 2107 3608 6034 6990 8333 9578
0334 2247 3695 6176 7244 8341 9608
0703 2265 3926 6208 7271 8350 9613
0858 2382 3948 6263 7445 8634 9614
0874 2432 4031 6326 7500 8700 9659
1017 2530 4681 6333 7506 8750 9832
1058 2579 4802 6523 7525 8803 9920
1161 2652 4922 6545 7591 8864
1323 2988 4971 6629 7735 9008
1324 3000 5160 6650 7931 9250
1439 3146 5184 6761 8053 9340
1534 3157 5434 6786 8059 9379

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 863272
2nd Prize Rs.7000/- 69230
3rd Prize Rs.3500/-
00738 30019 34252 38788 41818
46092 58209 59702 71201 82015
4th Prize Rs.200/-
0061 1522 2280 2524 4097 5015 5533
7135 8428 9213
5th Prize Rs.100/-
0908 1704 3347 3417 5624 6591 7865
7958 8082 8925
6th Prize Rs.50/-
0011 1480 2624 3939 5467 7503 8619
0124 1631 2681 4161 5643 7611 8875
0218 1707 2762 4171 5734 7617 8930
0255 1718 2858 4250 5744 7697 9125
0449 1804 2949 4348 5854 7699 9221
0525 1845 3032 4455 6030 7918 9273
0570 1947 3213 4500 6173 8061 9292
0755 2254 3265 4507 6635 8123 9751
0847 2283 3411 4570 6860 8172 9933
1052 2328 3482 4595 6868 8174 9987
1128 2392 3595 4607 6951 8275
1227 2453 3694 5137 6984 8303
1281 2489 3708 5312 7129 8375
1371 2553 3833 5321 7138 8390
1392 2607 3937 5422 7373 8519

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:04/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 645501
2nd Prize Rs.7000/- 32846
3rd Prize Rs.3500/-
14181 21321 24193 25254 52130
57479 70967 77518 88515 93447
4th Prize Rs.200/-
1779 2364 2841 3179 4012 4366 5999
7234 8511 8763
5th Prize Rs.100/-
0606 0792 2414 3523 4242 5936 7309
7340 9583 9634
6th Prize Rs.50/-
0060 1473 2954 4320 5934 7239 9178
0092 1535 3043 4359 5963 7246 9204
0093 1632 3077 4867 6022 7502 9370
0118 1703 3204 4882 6163 7521 9403
0174 1723 3261 5039 6204 7709 9596
0175 1904 3412 5115 6313 7725 9623
0225 1906 3471 5250 6355 8096 9645
0289 2099 3604 5279 6452 8136 9698
0394 2258 3974 5290 6526 8218 9720
0404 2491 4111 5445 6560 8436 9938
0620 2548 4116 5476 6621 8607
0689 2666 4156 5528 6639 8769
0952 2674 4175 5625 6744 8975
0978 2694 4251 5697 7083 9014
0996 2792 4259 5804 7205 9056

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 172737
2nd Prize Rs.7000/- 43983
3rd Prize Rs.3500/-
32802 39758 45750 56252 57110
68529 76901 78615 97674 98199
4th Prize Rs.200/-
0493 1549 2531 2705 2835 5884 6159
6504 7032 7097
5th Prize Rs.100/-
0559 2571 2591 2597 3218 4283 6393
6773 8033 9664
6th Prize Rs.50/-
0147 1446 2854 4065 5402 6673 8594
0155 1465 2888 4103 5498 7163 8640
0247 1471 3129 4291 5512 7308 8951
0305 1550 3325 4314 5572 7646 9254
0509 1641 3351 4469 5771 7689 9365
0613 1706 3574 4474 5783 7790 9399
0632 1796 3584 4606 5789 7800 9435
0671 1922 3616 4643 5791 7804 9486
0933 1993 3693 4733 5883 8074 9684
1090 2012 3855 4781 6048 8254 9879
1156 2051 3857 4854 6088 8273
1195 2295 3872 5050 6207 8306
1293 2547 3911 5240 6477 8319
1297 2610 3970 5268 6616 8424
1347 2820 4046 5303 6631 8439

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:04/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 564316
2nd Prize Rs.7000/- 86202
3rd Prize Rs.3500/-
18547 29252 31385 42623 53756
64935 75461 75749 86796 97481
4th Prize Rs.200/-
2149 2639 2870 3453 5559 6076 6317
6516 7078 9517
5th Prize Rs.100/-
2115 2792 2803 3447 3586 4642 4750
7512 8160 8452
6th Prize Rs.50/-
0141 1535 2721 3700 4921 6765 8694
0144 1591 2760 3776 4924 6866 8770
0172 1636 3034 3790 4965 7073 8788
0393 1689 3064 3925 5064 7200 9236
0558 1773 3186 4018 5153 7398 9379
0571 1856 3235 4037 5487 7483 9420
0647 1861 3282 4125 5752 7621 9558
0667 2058 3412 4281 5780 7761 9723
0759 2172 3417 4294 5999 7768 9732
0888 2266 3443 4327 6199 7977 9944
0960 2293 3450 4369 6229 8077
1100 2299 3457 4598 6542 8359
1168 2547 3470 4635 6579 8428
1191 2638 3491 4755 6650 8577
1208 2711 3517 4775 6693 8652

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 728305
2nd Prize Rs.7000/- 85168
3rd Prize Rs.3500/-
17795 28703 39593 41824 52906
63362 74567 85720 96308 96857
4th Prize Rs.200/-
1095 1470 5681 6021 6994 7188 7230
7411 8948 9376
5th Prize Rs.100/-
0091 0142 0717 1214 1538 5653 6014
6090 6258 8233
6th Prize Rs.50/-
0010 2025 3973 5598 7049 8022 9102
0251 2277 3998 5727 7069 8054 9179
0472 2309 4352 5821 7088 8138 9194
0543 2653 4408 5948 7202 8139 9410
0818 3026 4705 5968 7271 8284 9565
0883 3121 4808 6046 7315 8499 9692
1009 3131 4868 6103 7467 8557 9701
1129 3216 4932 6152 7527 8562 9783
1205 3246 4947 6447 7551 8578 9791
1261 3566 5080 6457 7561 8671 9809
1370 3623 5224 6614 7621 8777
1412 3704 5235 6656 7776 8866
1491 3784 5495 6681 7956 8932
1562 3812 5588 6801 7964 9058
1581 3939 5596 7048 7983 9096

# గగ్గోలు పెడుతున్న బిఆర్ఎస్ నేతలు.. ఎందుకింత తొందర?

## ఎవరు 420..ఎవరు డబుల్ 420 అనేది ప్రజలు తెలుసు: మంత్రి శ్రీధర్‌బాబు

## వారిలో అధికారం పోయిందనే అక్కసు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48గంటలలో ఇచ్చిన హామీలు అమలు చేయడం మొదలు పెట్టామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మరో మంత్రి సీతక్కతో కలిసి మాట్లాడారు. మూడో తేదిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయని, మార్పు కావాలని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ఏడో తేదిన ప్రభుత్వం ఏర్పడిందని, సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశామన్నారు. మీరు బిఆర్ఎస్ 2018లో ప్రభుత్వం ఏర్పడిన తరువాత నెల గడిచిన తరువాత, వారి ప్రభుత్వం నడవదని, ముఖ్యమంత్రి మాత్రమే పదవిలో ఉన్న విషయం గుర్తుంచు కోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48గంటలలోనే ఇచ్చిన హామీలను అమలు చేయడం మొదలు పెట్టామన్నారు. హామీల్లో రెండు ప్రధానమైన మహిళా సోదరీమణుల కోసం ఉచిత బస్సు సర్వీసు సేవలను ప్రారంభిం చామన్నారు. ఇప్పటి వరకు ఆరు కోట్ల మంది మహిళలు సేవలు వినియోగించుకున్నారన్నారు. రాష్ట్రంలోనూ ప్రతి మహిళా స్వేచ్ఛగా తన సొంత బస్‌లాగా భావిస్తూ సేవలు వినియోగిం చుకున్నారన్నారు. ప్రజల ఓటమి రుచి చూపించి నా ఇంకా ఇదే అహంకార రీతిలో బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారన్నారు. బిఆర్ విడుదల చేసిన ఒక బుక్ లేట్ వ్యవహారాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 3500 రోజులు పాలించిన వాళ్లే 35 రోజులు కూడా కాని తమపై అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. ఎందుకు ఇంత గగ్గోలు, ఎందుకింత తొందరపాటు అంటూ ప్రశ్నించారు.
ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒకటి తరువాత ఒకటి పూర్తిచేస్తూ వస్తున్నామన్నారు. ప్రజలందరికి తెలుసు ఎవరు 420, ఎవరు డబుల్ 420 అన్న విషయం తెలుసునన్నారు. ముందు పార్టీని చక్కదిద్దుకోవాలని, అంతేకానీ అధికారం దూరమయిందన్న అక్కసుతో ఆరోప ణలు చేయడం అధికార దుగ్ధగా కనిపిస్తుం దన్నారు. మరో మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారం పోయిందనే అక్కసు బిఆర్ఎస్‌లో కనిపిస్తుందన్నారు. గడిల పాలన కాదు, గల్లీ బిడ్డల పాలన కావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. ఆటో డ్రైవర్లను కావాలని రెచ్చగొడుతున్నారన్నారు. ధర్నాచౌక్ చేసిన 420 మీరు, బంగారు తెలంగాణ భ్రమలు కల్పించారు. బంగారు తెలంగాణ అన్ని ఆరు ల్షక్షల అప్పులు చేశారన్నారు. 420 అనే పేరు పోతుందని, టిఆర్ఎస్ పేరు మార్చుకుందన్నారు.



గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌భాబు


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

ఇ-టెండర్ ఆహ్వానిస్తూ టెండరు ప్రకటన
నం. Dy.CE-GS-BZA-28-2023-24
తేది: 03.01.2024.

భారత రాష్ట్రపతి తరఫున Dy. చీఫ్ ఇంజనీర్, గతిశక్తి దక్షిణ మధ్య రైల్వే విజయవాడ వారు ఈ క్రింద పేర్కొన్న పనులకు ఓపెన్ టెండరు/సింగిల్ ప్యాకెట్ పద్ధతి టెండరింగ్ ద్వారా ఇ-టెండరు ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ నం.: Dy.CE-GS-BZA-28-2023-24, తేది: 03.01.2024. పని వివరణ : BZA డివిజన్: గతిశక్తి యూనిట్- విజయవాడ డివిజన్‌లో గతిశక్తి యూనిట్ ప్రాజెక్ట్‌ల కొరకు ప్రాజెక్ట్ సూపర్ విజన్ సర్వీసెస్ (PSS) ఏర్పాటు. టెండరు విలువ : రూ. 14835132.18. బయానా : (రూ) 224200/-. పూర్తి చేయు కాలం : 18 నెలలు. టెండరు ఫారం ధర : (రూ) నిల్. ముగింపు తేదీ, సమయం : 25.01.2024 మ.15.00 గంటలు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు వెబ్ సైట్ https://ireps.gov.in లాగిన్ అవ్వండి.
2. బయానా చెల్లింపు మరియు టెండరు డాక్యుమెంట్ ధర నెట్ బ్యాంకింగ్/IREPS లో ఆన్‌లైన్‌లో అందుబాటులోని గేట్‌వే సౌకర్యాల చెల్లింపు (లేదా) బిడ్ సెక్యూరిటీకి బ్యాంక్ గ్యారంటీ సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్, S.C.రైల్వే, విజయవాడ పేరిట మ్యాన్‌వెల్‌గా దాఖలు చేయవచ్చును.
3. టెండరుదారులు టెండరు ముగింపు కాలానికి 15 రోజులు బిడ్డింగ్ కాలముగా ఆన్‌లైన్ టెండరు ద్వారా వారి ఆఫర్లను దాఖలు చేయవచ్చును.
4. టెండరు దాఖలు/బిడ్డింగ్ కాలం యొక్క ప్రారంభ తేది వరకు టెండరుదారులు ఏ సవరణకైన (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ అయినవి) పరిశీలించుకొనవలెను.

Dy. చీఫ్ ఇంజనీర్, గతిశక్తి, విజయవాడ.

PUB0016

టెండర్ నం. GTL-EM-04 -2023-24
తేది: 04.01.2024.

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు ఈ క్రింద పేర్కొన్న పనుల కొరకు ఈ టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ నం.: GTL-EM-25-2023-24 పని పేరు : గుంతకల్ డివిజన్‌లో రైల్వే గూడ్స్ షెడ్ (12 నం.లు) వద్ద ప్రతిపాదిత లైటింగ్ ఏర్పాటు. సుమారు విలువ : (రూ) 7,35,96,184.11/-. బయానా: (రూ) 5,18,000/-.

ముగింపు తేది మరియు సమయం : 25.01.2024 మ.15.00 గంటలు.

టెండరు బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి టెండరుకు ఏ సవరణ అయినా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

గమనిక: ఇ-టెండర్ బిడ్‌లో పాల్గొనడానికి టెండరుదారునకు చెల్లుబాటు కలిగిన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్) తప్పక కల్గియుండవలెను.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (M), గుంతకల్.
A0016

PUB0017

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.


# చిరు కాంట్రాక్టర్లకు సంక్రాంతి నుంచి చెల్లింపులు

## రూ.600 కోట్లతో ఏడువేల మందికిపైగా ఊరట

## కాళేశ్వరం బిల్లుల చెల్లింపులపై ఆంక్షలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం మూడు బ్యారేజిల చివరి బిల్లులు చెల్లించకుండా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆంక్షలు విధించింది. మేడిగడ్డ బ్యారేజిలోని ఏడో బ్లాక్ 20వ పియర్ కుంగిపోవడం, సరస్వతి బ్యారేజి లీకేజి కారణంగా చివరి బిల్లులు చెల్లించకూడదని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. సుందిళ్ళ అన్నారం బ్యారేజీల నాణ్యతా ప్రమాణాలపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అధికారులు అనుమానం వ్యక్తం చేయడం కూడా తెలంగాణ ప్రభుత్వ నిర్ణయానికి కారణం కావొచ్చని నీటిరంగ నిపుణులు భావిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ పని చేసిన ఎల్ అండ్ టి సంస్థకు ఇంకా 400 కోట్ల రూపాయలు తుది బిల్లు చెల్లించాల్సి వుంది. అన్నారం బ్యారేజి నిర్మాణపు పనులుచేసిన అఫ్కాన్స్ సంస్థకు రూ.161 కోట్ల రూపాయలు సుందిళ్ళ బ్యారేజి పనిచేసిన నవయుగ కంపెనీకి కూడా చెల్లింపులు చేయడంలేదు. 2022లో వరదలకు నీటమునిగిన అన్నారం బ్యారేజికి కాంక్రీట్ గోడను నిర్మాణం చేస్తున్నారు. ఇంకా పదిశాతం పనులు మాత్రమే మిగిలి వున్నప్పటికి మెఘా ఇంజనీరింగ్‌కు రూ.74కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. మూడు బ్యారేజిలపై తుది నిర్ణయం తీసుకున్నాకనే చివరి బిల్లులు చెల్లించే అవకాశం వుంది. సంక్రాతి లోగా సుమారు ఎనిమిదివేల చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని ఆర్థికశాఖకు ప్రభుత్వం సూచించినట్లు తెలిసింది. రోడ్లు భవనాలు, నీటిపారుదలశాఖలకు పెండింగ్‌పెట్టి ప్రభుత్వంకు అద్దెవాహనాలు, అద్దెభవనాలు, వసతి గృహాలకు ప్రొవిజన్స్ సరఫరాచేసిన వారికి గత సంవత్సరంకుపైగా బిల్లులు అందడంలేదు. వీరిలో చాలావరకు ఆర్థికంగా బలహీనంగా వున్నవారు, దిగువ మధ్యతరగతి వారు వున్నారని వారిని సంతృప్తి పరచాలని ప్రభుత్వం భావిస్తోంది. అదే విధంగాపంచాయతీరాజ్ ఇతర శాఖల కాంట్రాక్టర్లకు కూడా చిన్నచిన్న మొత్తాల్లో చెల్లింపులు చేయనున్నారు.

# రాష్ట్రంలో నంబర్‌వన్ 420 కెసిఆర్

## తెలంగాణ హక్కులను రక్షించేది కాంగ్రెస్

## జ్యుడీషియల్, సిబిఐలో ఏది పెద్దది కిషన్‌రెడ్డి!

## రాష్ట్రంలో15 ఎంపి సీట్లు మావే : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ వన్ 420 అంటే కెసిఆర్ మాత్రమే అని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కెటిఆర్ మెసగాడు ఆయన అందరినీ మోసాగాళ్ళని అనుకుంటే ఎట్లా అని ప్రశ్నించారు. నెలరోజుల్లోనే హామీలన్ని అమలు చేయలేదని కాంగ్రెస్‌ను 420 అని కెటిఆర్ అనడం ఆశ్చర్యంగా వుంది. దళితులను ముఖ్యమంత్రి చేస్తా అని మొదట కెసిఆర్ దళితులను మోసం చేశాడని గుర్తుపెట్టుకొని కెటిఆర్ మాట్లాడాలని జీవన్ హితవు చెప్పారు. దళితులకు మూడెకరాలు భూమి ఇస్తా అని మోసం చేసింది కెసిఆర్, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు కట్టించలేదు అని జీవన్‌రెడ్డి ఎత్తి చూపారు. కెసిఆర్ సిఎం అయిన మొదటి నెలలో సీలేరు పవర్ ప్రాజెక్టును అప్పగించిన అసమర్థ ముఖ్యమంత్రి అని రెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణ హక్కులను పరిరక్షణ చేసేది కాంగ్రెస్ మాత్రమే అని ఆయన అన్నారు. కాళేశ్వరం అవినీతి బయటపడుతుందని జాతీయ హోదా అడగలేదని కెసిఆర్‌ను, కెటిఆర్‌ను ఆయన నిందించారు. ప్రతిపక్షహోదాను ముందు కెటిఆర్ కాపాడుకోవాలని అది తన్నుకు పోవడానికి సిద్దంగా వున్నారని జీవన్ హెచ్చరించారు. మేం రాబోయేపార్లమెంట్ ఎన్నికలలో 15ఎంపి స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. షర్మిల చేరిక కాంగ్రెస్‌కు కలిసి వస్తుందని అన్నారు. కాళేశ్వరంపై జ్యుడిషియల్ విచారణ వేస్తే సిబిఐ విచారణ కేంద్రమంత్రిబిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి కోరడం విడ్డూరం అని అన్నారు. కిషన్‌రెడ్డి ఇంతకు జ్యుడిషియల్ కంటే సిబిఐవిచారణనీకు పెద్దగా అనిపిస్తుందా అని ప్రశ్నించారు.

# తెలంగాణ హక్కులు కాలరాచిన బిజెపి

## టిపిసిసి అధికార ప్రతినిధి రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** బిజెపి పదేళ్ల కేంద్రంలో అధికారంలో వుండి విభజన చట్టప్రకారం సంక్రమించిన హక్కులను కాల రాచిందని టిపిసిసి అధికార ప్రతినిధి రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో రాములవారు రాముడు కాదా బిఆర్ఎస్ ప్రభుత్వం రాముడి ఆస్తులు ఆయనకు దక్కకుండా చేస్తే బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. కెటిఆర్ ఒ పచ్చకామెర్లరోగి ఆయనకు లోకం మొత్తం అలాగే కనపడుతుంది అని ఎగతాళీ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో కూడా అవినీతికి పాల్పడిన ప్రభుత్వం వారిదని ఆరోపించారు. పదేళ్ళు రాష్ట్రంను అవినీతిలో ముంచెత్తారని దుయ్యబ్టారు. కెటిఆర్‌కు కాంగ్రెస్ హామీలు అబద్దపు హామీలుగా కనపడుతన్నాయని వాళ్ళ నాయన దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా అని చేయలేదుకదా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. బిజెపి పదేళ్లుగా రాష్ట్రానికి న్యాయంగా అమలు చేయాల్సిన హక్కులను ఎందుకు అమలు చేయలేదో ముందుగా బిజెపిని అడుగాలని రామ్మోహన్ రెడ్డి కెటిఆర్‌ను కోరారు.

# అయ్యప్ప భక్తులకు టిఎస్ఆర్టీసి స్పెషల్ సర్వీసులు

## నేడు ఎంజిబిఎస్ నుంచి ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** అయ్యప్ప భక్తులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. అయ్యప్ప దర్శనం కోసం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈమేరకు గురువారం ప్రకటన విడుదల చేసింది. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఈ స్పెషల్ సర్వీసులు తొలి రోజు సాయంత్రం 3 గంటలకు ఎంజీబీఎస్ నుంచి బయల్దేరతాయి. మరుసటి రోజు సాయంత్రం 7 30కు కాణిపాకం చేరుకుని అక్కడ దర్శనం అనంతరం తిరిగి రాత్రి 10 30కు బయల్దేరి తెల్లవారి ఉదయం 6 30 గంటలకు గురవాయూర్ చేరుకుని తిరిగి 12 30 కు బయల్దేరుతుంది. అక్కడి నుంచి రాత్రి 11 30కు ఎరుమేలి చేరుకుని ఆ తరువాత ఉదయం 8 10కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9 20కి పంబ చేరుకుంటుంది.
అక్కడి నుంచి మద్యాహ్నం 1 30కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 20కి తిరువనంతపురం చేరుకుంటుంది. తిరిగి అక్కడి నుంచి 9 20కి ప్రారంభమై అరుణాచలం, కంచి, మహానంది మీదుగా ఎంజీబీఎస్ చేరుకుంటుందని ఆర్టీసీ పేర్కొంది. కాగా, హైదరాబాద్ నుంచి శబరిమల వెళ్లే ప్రతీ ప్రయాణికునికి ఒక్కొక్కరికి రూ.13,600 చార్జీగా టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ ప్యాకేజీలో భాగంగా బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ సౌకర్యం కూడా కల్పించనున్నారు.

# మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఏ పదవి ఇవ్వలేదు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో పార్టీ నేత విక్రంగౌడ్

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఆ పార్టీ నేత విక్రంగౌడ్ కలిసారు. గురువారం మధ్యాహ్నం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డితో విక్రంగౌడ్ అర గంటకుపైగా భేటి అయ్యారు. తాను పార్టీలో చేరి మూడు సంవత్స రాలు గడుస్తున్నా తనకు ఎలాంటి పదవి ఇవ్వ లేదని వివరించారు. అయితే నిరాశ చెంద వద్దని, త్వరలోనే పార్టీలో సముచిత స్థానం కల్పించ నున్నట్లు విక్రంగౌడ్‌కు కిషన్‌రెడ్డి హామి ఇచ్చారు.

# అద్దె బస్సుల సమ్మె లేదు

## యజమానులతో టిఎస్ఆర్టీసి చర్చలు సఫలం

## సమస్యల పరిష్కారానికి వారంలోగా కమిటీ : ఎండి సజ్జనార్

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** తెలంగాణలో అద్దె బస్సులు యథా విధిగా నడువనున్నాయి. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో శుక్రవారం నుంచి సమ్మెకు వెళతామని అద్దె బస్సుల యజమానుల హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గురువారం బస్‌భవన్‌లో టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్ వారితో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో అద్దె బస్సుల యజమానులు ప్రధానంగా ఐదు అంశాలను సజ్జన్నార్ దృష్టికి తీసుకు రాగా వాటి పరిష్కారానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
వారం రోజుల్లో ఈ కమిటీని ఏర్పాటు చేస్తామనీ, కమిటీ చేసే సిఫారసులను పరిశీలించిన తరువాత ఆ మేరకు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటుందని అద్దె బస్సుల యజమానులకు వివరించారు. ఈ ప్రతిపాదనకు అద్దె బస్సుల యజమానులు సానుకూలంగా స్పందించడంతో శుక్రవారం నుంచి తలపెట్టిన సమ్మె యోచనను విరమించుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అద్దె బస్సుల యజమానులు కలిశారు. తమ సమస్యలను పరిశీలించాలని కోరారు. దీంతో మంత్రి సజ్జన్నార్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ మాట్లాడుతూ హైర్ బస్సు యజమానులు కొన్ని అంశాలను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారనీ, మహాలక్ష్మి స్కీం అమలు తరువాత తలెత్తిన ఇబ్బందులను వివరించారని పేర్కొన్నారు. ఈ అంశంపై సంస్థ ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందనీ, మంత్రి పొన్నం ఆదేశాల మేరకు కమిటీని నియమించి ఆ నివేదిక ప్రకారం ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. సంక్రాంతికి కూడా ఫ్రీ బస్‌లను నడుపుతామని ఈ సందర్భంగా సజ్జన్నార్ స్పష్టం చేశారు.


దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
"విద్యుత్ ఆదాతోనే విద్యుత్ ఉత్పత్తి"
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన-20/2023-24

CGM/OP/రూరల్ జోన్ యొక్క కొత్త స్పెసిఫికేషన్ నం.లు 36/23-24, 37/23-24 (SC కొరకు రిజర్వ్ అయినవి)లకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన వివరములు ఈ విధంగా:- CGM/OP/రూరల్ జోన్ యొక్క కొత్త స్పెసిఫికేషన్ నం.లు 36/23-24, 37/23-24 (SC కొరకు రిజర్వ్ అయినవి)లకు ఈ క్రింది విధంగా:- 1) బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం 05.01.2024 మ.14.00 గం. నుండి, 2) బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ, సమయం ఆన్‌లైన్: 18.01.2024 మ.14.00 గం. వరకు, 3) బిడ్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 18.01.2024 మ.14.00 గం. వరకు, 4) హార్డ్ కాపీలకు DDలు/BGలుతోసహా చివరి తేదీ, సమయం: 19.01.2024 మ.14.00 గం. వద్ద, 5) టెక్నికల్ బిడ్ తెరుచు తేదీలు, సమయం: 19.01.2024 మ.15.00 గం. వద్ద, 6) ప్రైస్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 27.01.2024 మ.15.00 గం. వద్ద. **వివరాలు:** CGM/OP/రూరల్ జోన్ యొక్క స్పెసిఫికేషన్ నం.లు 35/23-24 యొక్క 1వ విస్తరింపుకు ఈ విధంగా:- 1) బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 05.01.2024 మ.14.00 గం. నుండి, 2) బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ, సమయం ఆన్‌లైన్: 12.01.2024 మ.14.00 గం. వరకు, 3) బిడ్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 12.01.2024 మ.14.30 గం. వరకు, 4) హార్డ్ కాపీలకు DDలు/BGలుతోసహా కొరకు చివరి తేదీ, సమయం: 16.01.2024 మ.14.00 గం. వద్ద, 5) టెక్నికల్ బిడ్ తెరుచు తేదీలు, సమయం: 16.01.2024 మ.15.00 గం. వద్ద, 6) ప్రైస్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 22.01.2024 మ.15.00 గం. వద్ద. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in మరియు www.tssouthernpower.com దయచేసి దర్శించండి మరియు CGM/OP/రూరల్ జోన్, గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్, ఫోన్ నం: 040-29301311 యొక్క కార్యాలయాన్ని సంప్రదించండి.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్, ఆపరేషన్, రూరల్ జోన్, TSSPDCL, గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్
DIPR.No.9154-PP/CL/Advt/1/2023-24, తేది: 04.01.2024

తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము, హైదరాబాద్
నెం.వ్య.మా.క./హై/RBZ/32/2023-24 తేది: 04.01.2024
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ, హైదరాబాద్ పరిధిలో గల ఎర్రగడ్డ మరియు మెహిదీపట్నం మరియు ఫలక్‌నూమ రైతు బజార్ల యందు ఒక్క సంవత్సరం కాల వ్యవధికిగాను ఈ దిగువ తెలిపిన పనుల నిర్వహణకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | టెండరు పేరు | ధరావత్తు (EMD) రూ. | టెండరు షెడ్యూలు సరఫరా చేయు తేది మరియు సమయం | టెండరుషెడ్యూలు దాఖలు చేయు చివరి తేది మరియు సమయము | టెండరు తెరువబడు తేది మరియు సమయము |
|---|---|---|---|---|---|
| 1. | ఎర్రగడ్డ రైతు బజార్: టాయిలెట్ బ్లాక్-I | 20,000/- | 08.01.2024 నుండి 09.01.2024 వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు | 10.01.2024 రోజున మధ్యాహ్నం 12.00 గంటల వరకు | 10.01.2024 రోజున సాయంత్రం 4.00 గంటలకు |
| | టాయిలెట్ బ్లాక్-II | 20,000/- | | | |
| | చెత్త చెదారము ఊడ్చుట, ప్రోగుచేయుట, ఎత్తివేయుట మరియు చెత్తను మార్కెటు బయటకు తరలించుటకుగాను | 1,00,000/- | | | |
| 2. | మెహిదీపట్నం రైతు బజార్ | | | | |
| | చెత్త చెదారము ఊడ్చుట, ప్రోగుచేయుట, ఎత్తివేయుట మరియు చెత్తను మార్కెటు బయటకు తరలించుటకుగాను | 1,00,000/- | | | |
| 3. | ఫలక్‌నూమ రైతు బజార్ టాయిలెట్ బ్లాక్ | 20,000/- | | | |


నిబంధనలు :- 1. టెండర్ షెడ్యూలు కొరకు రూ.3,000/- డి.డి. రూపేన Selection Grade Secretary, Agril, Market Committee, Hyderabad గారి పేరున తీసి వ్యవసాయ మార్కెట్ కమిటీ, హైదరాబాద్, మలక్‌పేట్ కార్యాలయము నందు లిఖితపూర్వక దరఖాస్తుతో జతపరచి టెండర్ షెడ్యూల్ ఫారం పొందవచ్చును. 2. ధరావత్తు (EMD) బాపతు డి.డి.రూపేన మాత్రమే Selection Grade Secretary, Agril, Market Committee, Hyderabad పేరున, టెండర్ షెడ్యూలుతో పాటు దాఖలు పర్చవలెను. 3. పై తెలిపిన పనులకు రిజిస్ట్రేషన్ మరియు లేబర్ లైసెన్స్, GST రిజిస్ట్రేషన్ గల కాంట్రాక్టర్లు మాత్రమే టెండరు నందు పాల్గొనవలెయును మరియు. 4. చెత్త చెదారము ఊడ్చుట, ప్రోగుచేయుట, ఎత్తివేయుటకుగాను స్వంత/లీజుకు తీసుకొనబడిన డంపింగ్ యార్డు ఉండవలెయును. దాని ధ్రువీకరించిన పత్రములు సమర్పించవలెను. 5. బుల్ గార్బేజ్ లిఫ్టింగ్ 200 సి.సి.టి.కి. తక్కువ కాని చెత్త తరలింపుకు రెండు వాహనములు ఉండవలెయును వాటి ఆర్.సి కాపీ జతపర్చవలెను. 6. 10 మందికి తక్కువ కాకుండా లేబర్ కలిగియుండవలెను వారి వివరాలు వారి ఒక్క లిస్టు జతపర్చవలెను ఆధార్ కార్డు Xerox copy జతపర్చవలెను.7. కాలుష్య నియంత్రణ బోర్డు వారి ఒక్క ధ్రువీకరించిన పత్రములు జతపరచవలెను. 8. టాయిలెట్ బ్లాక్ నిర్వహణ కొరకు రిజిస్టర్/సొసైటీ ఫరమ్స్ వారు మాత్రమే టెండరు కొరకు దరఖాస్తు చేసుకోగలరు. 9. పై తెలిపిన పనులను ఏదేని ప్రభుత్వ సంస్థలో కనీసం (2) సంవత్సరములు పని చేసిన అనుభవం వుండాలి (అట్టి ధృవీకరణ పత్రములు జతచేయవలెను.) పై తెలిపిన వాటికి టెండరు నిబంధనలు, టెండరు షెడ్యూల్ నందు పొందుపరచబడినవి. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు దినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, హైదరాబాద్ నందు సంప్రదించవచ్చును.
సం/-.సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, హైద్రాబాద్.
DIPR.No.9166-PP/CL/Advt/1/2023-24 తేది: 04.01.2024

తెలంగాణ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం
నిట్ నం.SE/TW/HYD/315 నుండి 345/2023-24, తేది: 02.01.2024
పని పేరు: నిశ్చితమైన 30 నం.ల B.T. రోడ్ పనులు రూ.5497.00 లక్షలకు, బిడ్ దాఖలు ప్రారంభ తేది: 08.01.2024 సా.5.00 గం. వద్ద మరియు బిడ్ దాఖలు ముగింపు తేది: 23.01.2024 మ.3.00 గం. వద్ద. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @https://tender.telangana.gov.in// వద్ద చూడవచ్చును. ఫోన్ నం: 9492770365.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, గిరిజన సంక్షేమం, హైదరాబాద్
DIPR.No.2393-DP/CL/Advt/1/2023-24, తేది: 04.01.2024

నోటీస్ ప్రకటన
చెట్లు యొక్క నరకడం మరియు డిస్పోజల్
డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారి, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సర్కిల్, కోర్టు కాంపౌండ్, SP రోడ్, సికింద్రాబాద్ 500003 వారు, సికింద్రాబాద్, మిలిటరీ ఆసుపత్రి యొక్క ప్రతిపాదిత స్థలం కొరకు 05 నం.ల చెట్లు నరకడం మరియు డిస్పోజల్ నిమిత్తం వారి కార్యాలయంలో 15.01.2024న ఉ.11.00గం.లకు బహిరంగ వేలం నిర్వహింపబడుతుందని నోటీసు ప్రకటిస్తున్నారు. వేలానికి సంబంధించిన నియమాలు మరియు నిబంధనలు ఈ కార్యాలయం నుండి 05.01.2024 నుండి 12.01.2024 తేదీలలో ఏ పని రోజునైనా ఉ.11.00గం. నుండి సా.16.00గం. మధ్య పొందవచ్చును.
సం/- (భూపతి రోహిత్, IDES)
డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్
T&AP సర్కిల్, సికింద్రాబాదు.
నం. 36/1/D/F/చెట్లు
తేది : 03 జనవరి 2024

బహిరంగ ప్రకటన
హై లెవెల్ కమిటీ - ఒక జాతి, ఒక ఎన్నిక
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి సభ్యులకు ప్రస్తుతం ఉన్న చట్ట పాలనా ఫ్రేమ్ వర్క్‌లో దేశంలో ఏకకాల ఎన్నికలు నిర్వహించడానికి తగిన అనుగుణమైన మార్పులు వీలుగా చేయడానికి సూచనలు ఆహ్వానిస్తూ ప్రకటించడమైనది.
భారత ప్రభుత్వం గెజెట్ నోటిఫికేషన్ నం.211 తేది: సెప్టెంబరు 2, 2023 (https://onoe.gov.in/onoe-gazette-notification) ప్రకారం ఒక జాతి, ఒక ఎన్నిక-హై లెవెల్ కమిటీని రూపొందించింది. రిఫరెన్స్ యొక్క నియమాల ప్రకారం, ఆ కమిటీ శాశ్విత ప్రాతిపదికన ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి తగిన అనుగుణమైన చట్ట మరియు పాలనా సంబంధిత ఫ్రేమ్ వర్క్ సృష్టించడానికి సిఫార్సులు చేయవలసిన అవసరం ఉంది. మరియు అవసరమైన రాజ్యాంగ సవరణల గుర్తింపు మరియు సంబంధిత ఎన్నికల చట్టాలకు, కామన్ ఓటర్ల జాబితాల తయారీ, EVMలు/VVPATలు వగైరాల విశాల సవివర అంశాలను కమిటీ దృష్టిలో ఉంచుకొని సిఫార్సులు చేయవలసి ఉంది.
కమిటీ యొక్క రిఫరెన్స్ టెరమ్స్ వివరాలు మరియు నిపుణుల బృందాల నివేదికలు వెబ్‌సైట్ https://onoe.gov.in/onoe-reports వద్ద చూడవచ్చును. దేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి అనువుగా ప్రస్తుత చట్ట పరిపాలనా ఫ్రేమ్ వర్క్‌లో తీసుకు రావలసిన తగిన అనుగుణమైన మార్పులు చేయడానికి సాధారణ ప్రజా సభ్యుల నుండి రాతపూర్వకంగా సూచనలను ఆహ్వానించడమైనది. అటువంటి సూచనలను 15వ జనవరి, 2024 వరకు స్వీకరించిన వాటిని కమిటీ సమక్షంలో దాని పరిగణన నిమిత్తం ప్రవేశ పెట్టడం జరుగుతుంది. సూచనలను https://onoe.gov.inపై పెట్టవచ్చును. లేదా ఇ-మెయిల్ వద్ద sc-hlc@gov.in ద్వారా గానీ లేదా క్రింద పేర్కొనబడిన చిరునామాకు పోస్ట్ ద్వారా పంపవచ్చును.
సెక్రటరీ
హై లెవెల్ కమిటీ - ఒక జాతి, ఒక ఎన్నిక
జోధ్‌పూర్ ఆఫీసర్స్ హాస్టల్, (బ్లాక్ నం.9)
నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్స్ దగ్గర
'C' Hexagon (ఇండియా గేట్ సర్కిల్)
న్యూ ఢిల్లీ-110003
CBC 24301/11/0003/2324

NHPC లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
నమోదిత కార్యాలయం: NHPC ఆఫీస్ కాంప్లెక్స్ సెక్టార్-33, ఫరీదాబాద్-121003 (హర్యానా)
CIN No.-L40101HR1975GOI032564
Advertisement No: NH/Rectt./03/2023
మీ ఆశలను రూపొందించుకోండి - NHPCతో మీ ఉద్యోగ భవిష్యత్ నిర్మించుకోండి
SC/ST/OBC(NCL)/PwBDల అభ్యర్థుల కొరకు సివిల్, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ విభాగాలలో TE ఉద్యోగానికి గేట్-2022 స్కోర్ ద్వారా మరియు CA/CMA స్కోర్ ద్వారా TO (ఫైనాన్స్) ప్రత్యేక రిక్రూట్‌మెంట్ డ్రైవ్ (SRD)



NHPC అత్యంత ప్రధానమైన షెడ్యూల్-A, భారత ప్రభుత్వ 70.95% యాజమాన్యంతో నిర్వహించబడే 'మినీ రత్న' కంపెనీగా భారతదేశంలో అత్యంత పెద్దదైన జల విద్యుత్ కంపెనీ. జల విద్యుత్ కర్మాగారాలకు డిజైన్, నిర్మాణం మరియు ఆపరేషన్‌లకు నాయకత్వం వహిస్తోంది.
NHPC ఇంత వరకు 22 జల విద్యుత్ ప్రాజెక్టులు, 01 పవన విద్యుత్ ప్రాజెక్ట్ మరియు 01 సౌరశక్తి ప్రాజెక్టులను జాయింట్ వెంచర్ ప్రాజెక్టులతో కలిపి మొత్తం 7097.20 మెగా వాట్ల స్థాపిత సామర్థ్యం కలిగిన వాటిని కమిషన్ చేయగలిగిన బృహత్తర సంస్థ.
NHPC దాని JVs సబ్సిడరీలతో కలిపి ప్రస్తుతం మొత్తం 10449 మెగా వాట్ల స్థాపిత సామర్థ్యం ఉత్పత్తి సాధించే 15 ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రగతి పథంలో సాగుతోంది. మొత్తం 4847 మెగా వాట్ల మొత్తం సామర్థ్యంలో 13 ప్రాజెక్టులు క్లియరెన్స్ స్టేజ్‌లో ఉన్నాయి మరియు మొత్తం 890 మెగా వాట్ల సామర్థ్యం గల 02 దాని ప్రాజెక్టులు సర్వే మరియు ఇన్వెస్టిగేషన్ స్టేజ్‌లో ఉన్నాయి. NHPC గత పలు సంవత్సరాలుగా గ్రాస్ టర్నోవర్‌తో రూ.9379.98 కోట్లు లాభాలు ఆర్జిస్తోంది మరియు 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.3834 కోట్లు పన్ను తర్వాత లాభాల బాటలో పయనిస్తోంది. ఈ కంపెనీ యొక్క అత్యుత్తమ సత్ఫలితాలను మా వెబ్‌సైట్ www.nhpcindia.comను దర్శించవల్సిందిగా మిమ్మల్ని ఎల్లప్పుడు ఆహ్వానిస్తుంటాము. ఉద్యోగ ఖాళీల వివరాలు ఈ క్రింది విధంగా:-

| క్ర. సం. | ఉద్యోగం | ఉద్యోగాల సంఖ్య |
|---|---|---|
| 1 | ట్రైనీ ఇంజనీర్ (సివిల్) / (E2) ₹ 50,000-3%-1,60,000 (IDA) | 18 |
| 2 | ట్రైనీ ఇంజనీర్ (మెకానికల్) / (E2) ₹ 50,000-3%-1,60,000 (IDA) | 47 |
| 3 | ట్రైనీ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) / (E2) ₹ 50,000-3%-1,60,000 (IDA) | 16 |
| 4 | ట్రైనీ ఆఫీసర్ (ఫైనాన్స్) / (E2) ₹ 50,000-3%-1,60,000 (IDA) | 08 |
| | మొత్తం | 89 |

సవివరమైన ప్రకటనలో అభ్యర్థులు ఉద్యోగము మరియు రకాలవారీగా ఖాళీల స్థితి అర్హతా ప్రమాణాలు, నియమాలు మరియు ఆన్‌లైన్ దరఖాస్తులు నింపడానికి సూచనలు NHPC వెబ్‌సైట్ యొక్క కెరీర్ సెక్షన్ http://www.nhpcindia.com/career.htm. సందర్శించి తెలుసుకొనవచ్చును. ఆన్‌లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడతాయి.
ఆన్‌లైన్ పోర్టల్ యొక్క తెరుచు తేది: 02.01.2024 (ఉ.10.00 గం.)
ఆన్‌లైన్ పోర్టల్ యొక్క ముగింపుకు చివరి తేది: 22.01.2024 (సా.6.00 గం.)
పూర్తి వివరాలకు మా వెబ్‌సైట్ https://www.nhpcindia.com/career.htm దయచేసి దర్శించండి.
ఆన్‌లైన్ పద్ధతి దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడతాయి.
https://www.nhpcindia.com join us:

వార్త


నిజానికి చరిత్ర అంటే ఏమిటి?
మార్పుల అంచనా మాత్రమే.

- నెహ్రూ

# పరీక్షా విధానం మెరుగుపరచాలి

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ ప్రారంభమైంది. ఈసారి పార్లమెంటు ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీలకు కూడా ఎన్నికలు ఉండడంతో పరీక్షలకు ఇబ్బంది లేకుండా తేదీలను కొద్దిముందుగానే ప్రకటించారు. అయితే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కొన్ని మార్పులు చేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఏదిఏమైనా ఈసారి ఎన్నికల కంటే ముందే పరీక్షలు నిర్వహించుకుంటే అటు విద్యార్థులకు, ఇటు అధికారులకు ఇబ్బందులు ఉండవనే ఆలోచనతో పరీక్షలు ముందస్తు జరిపేందుకు కసరత్తు చేస్తున్నారు. కొన్ని ప్రవేశ పరీక్షలు ఎన్నికల తర్వాత నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. పరీక్షలు ఎప్పుడు జరిగినా పరీక్షా విధానంలో మార్పులు, తప్పులు లేని ప్రశ్నపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడం అందరికి తెలిసిందే. ఈ యేడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలకు లక్షల సంఖ్యలో హాజరవుతారు. ఏ పరీక్షలైనా సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం పెద్దలోపంగా కనిపిస్తున్నది. కీలకమైన ఎంసెట్ ప్రశ్నపత్రాలు గత నాలుగు దశాబ్దాలుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే మన అధికారుల నిర్వాకం ఊహించుకోవచ్చు. ఈసారి కూడా ఎలాంటి తప్పులు లేకుండా ప్రశ్నపత్రాలు సిలబస్ పరిధిలోనే ప్రశ్నలు రూపొందించి పరీక్షల నిర్వాహణకు పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్తున్నారు. ప్రభుత్వాలు మారినా అధికారులు వారే కాబట్టి గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ హామీలపై నమ్మకం కలగడం లేదు. లీక్, ఒకపక్క తప్పులు, మరొకపక్క కొందరు అధికారుల చేతివాటంతో పరీక్షల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ పరీక్షలే కాదు ఉద్యోగాల కొరకు జరుగుతున్న పరీక్షల్లో కూడా ఎంతటి అవకతవకలు చోటుచేసుకుంటున్నాయో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలు ఇందుకు తాజాగా ఉదహరించవచ్చు. ఏదిఏమైనా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుంది. మొన్నటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ, అంతకు ముందు ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు ఈ పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయాయని చెప్పొచ్చు. ప్రశ్నపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతున్నాయి. ఇలా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో పరీక్షలను రద్దు చేసి, తిరిగి నిర్వహిస్తున్నారు. ఇందుకు గతంలో జరిగిన ఉదంతాలను ఉదహరించవచ్చు. నెల్లూరు జిల్లాలో భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు పత్రికా సమావేశాలు పెట్టి ఎంసెట్,(మెడికల్) వెల్లడిస్తే తప్ప ఆనాటి ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఇంజినీరింగ్ విభాగంలో లీక్ కావడంతో రద్దుచేసి పరీక్షలు నిర్వహించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ లీక్ గుట్టురట్టు కాకుండా ఉంటే పరీక్షలు రద్దు చేసే ప్రసక్తే రాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు తయారై సమయానికి వాయిదాపడినా రాసిన పరీక్ష మళ్లీ రాయాలన్నా, ఆవిద్యార్థి ఎంతటి నిరాశా నిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ప్రశ్నపత్రాలు లీక్ అయి బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులై పైకి వెళ్లిపోతుంటే ఏళ్లతరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. అందుకే పరీక్షల తేదీలు ప్రకటించినప్పుడల్లా అటు విద్యార్థుల్లోనూ, తల్లిదండ్రుల్లోనూ టెన్షన్ మొదలవుతున్నది. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం విచారకరం. ఇందుకు అటు కోచింగ్ సెంటర్లు కానీ, మరికొన్ని రెసిడెన్షియల్ కాలేజీలను నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి అమ్ముకునే అవకాశం ప్రభుత్వమే వారికి కల్పిస్తున్నట్లుగా పరిస్థితులు చెబుతున్నాయి. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించే వారు కూడా ఉన్నారు. కానీ తమ కళ్లముందు వెలిసిన కోచింగ్ సెంటర్లు అతిస్వల్ప కాలంలోనే కోట్లకు పడగెత్తడం చూసిన వారికి ఆ 'ఉన్నతి'ని తాము కూడా సాధించాలని ఆశపెరగడం సహజం. ఆశ దురాశగా రూపాంతరం చెందినప్పుడు అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించడానికి ముందు ఈ పరీక్షల నిర్వహణ వేలాది రూపాయల జీతం తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న అధికారులను నిలదీయాలి. కొందరు అధికారుల అవినీతి, ఆశ్రితపక్షపాతం, అశ్రద్ధ వల్లనే పరీక్షలకు ఈ దుస్థితి దాపురిస్తున్నది. తెలంగాణ నూతన ముఖ్యమంత్రి విద్యవిషయంలో ప్రత్యేకశ్రద్ధతీసుకున్నట్లు చెబుతున్నారు. విద్యాశాఖను కూడా ఆయన వద్దనే ఉంచుకున్నారు. సమీక్షలు, అధ్యయనాలు చేస్తున్నారు. ఏ మేరకు ఆచరణలోకి తెస్తారో వేచి చూడాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈసారి జరగబోయే అన్ని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

చదరంగంలో మాదిరిగానే
జీవితంలో కూడా ముందుచూపు
ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

కలకాలం నిలిచిపోయే పనులు
చేయడంలో ఖర్చు అయిన
జీవితమే చాలా
ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

# ప్రజావాక్కు



### మద్దతు ధర పెంచాలి

ఈసంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500రూపాయలుగాఉంది. పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీని వల్ల రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. కావునాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కల్లోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచి అన్నదాతలను ఆదుకోవాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### ఇంటింటికి ఇందిరమ్మ పరిపాలన

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పరిపాలన ఇంటింటికి అందించాలనే ఏకైకలక్ష్యంతో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయాలి. ఇందిరమ్మ 1975లో 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరికం నిర్మూలన కోసం కృషి చేయడం జరిగింది. ఇందిరమ్మ పేరిట పేదలకు నిర్మించే గృహాలకు ఆర్థిక సహాయం, ఇందిరా ప్రభ పథకం ద్వారా దళితుల సేద్యంచేసుకుంటున్న పంచరాయి భూములఅభివృద్ధి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించే దిశలో పథకం అమలు చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్ జిల్లా

### ప్రజల సంక్షేమమే ముఖ్యం

పాలన చేసే కొత్త పార్టీ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. నిరుద్యోగం, పేదరికం, వ్యాధులు, నిరక్ష్యరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలకు ఉన్నవాడు, లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయనిరాకరణ, లేనివాడికి సహాయం చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

### నిజమైన ప్రజానాయకుడు

ఏకాలం వారైనా, ఏ ప్రాంతం ప్రజలైనా మనస్పూర్తిగా కోరుకొనేది నీతిమంతుడైన నాయకుడు తమకోసం ఉండాలని, నాయకుడు పోరాడితే ఒక సామాజిక ప్రయోజనం కోసం పోరాడాలి. ఉన్నవాడికి దోచిపెట్టకుండా లేనివారికోసం పోరాటం చేయాలి. కాలం ఇచ్చే అవకాశాలను, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని వాటిని నిజం చేసేందుకు కృషి చేసినవారే చరిత్ర సృష్టిస్తారు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనాసరే, ఎన్ని అడ్డంకులు సృష్టించినా నమ్ముకున్న ప్రజలకోసం వెనుతిరుగనివాడే నిజమైన రాజకీయ నాయకుడు. అకుంఠిత దీక్ష, విషయపరిజ్ఞానం, పోరాటపటిమను ప్రదర్శించే నాయకుడు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటాడు. సాధించాల్సిన లక్ష్యం కోసం నమ్ముకున్న వాళ్లను నడిపిస్తూ, ప్రజలే తన సైన్యం, ప్రగతే తన లక్ష్యం అనుకునేవాడు నిజమైననాయకుడు. విద్య, వైద్యం, ఇల్లు, తినడానికి తిండివిషయంలో నేనున్నాననే భరోసా కల్పించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదుఅభయహస్తం హామీల అమలు గ్యారెంటీలకు అర్హులైన ప్రజలనుంచి దరఖాస్తు లను స్వీకరిస్తోంది. ఉపాధి కోసం హైదరాబాద్, ఇతర నగరాలకు వలస వెళ్లిన అందరూ కూడా వారి సొంత గ్రామాలకు వచ్చి అప్లికేషన్ పెట్టుకుంటున్నారు. అయితేదరఖాస్తులో వివరాలను నమోదుచేసే క్రమంలో నిరక్ష్యరాస్యులకు ఇబ్బంది ఎదుర వుతోంది. ఈ లోపాన్ని అవకాశంగా చూసుకుని కొంతమంది దుకాణా యజమానులు, చదువుకున్న వారుఒక్కో దరఖాస్తు ఫారాన్ని నింపడానికిడబ్బులు తీసుకుంటున్నారు. కొన్ని గ్రామా ల్లో కొంతమంది జిరాక్స్ షాపుల నిర్వాహకులు డబ్బులకు దరఖాస్తులను విక్రయిస్తున్నారు.

-కూరపాటి శ్రావణ్, జనగామ జిల్లా

### పెద్దలను గౌరవించాలి

ఇటీవలకాలంలో మనదేశంలో కొంతమంది వ్యక్తులు మహాత్మా గాంధీ విగ్రహాలను అవమానపరచడం బాధాకరం. మహాత్మా గాంధీ తన జీవితం అంతాదేశానికి ధారపోశాడు. ఆయన దేశంలో ఉన్న అందరూ కుల స్థులు, మతస్థుల గురించి ఆలోచించాడు. ఆయనను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి

**యూనివర్సిటీలో సమాజానికి వికాస కేంద్రాలుగా పనిచేయాలంటే యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను కూడా ప్రభుత్వం పెంచాలి. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు అత్యంత కీలకం. కాబట్టి యూనివర్సిటీలకు సంబంధించి నటువంటి స్వతంత్రత దెబ్బతీయకుండా రాజకీయ ప్రభావం లేకుండా ఒక ప్రత్యేకమైనటువంటి చొరవ చూపెట్టాల్సినటు వంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోరుకుందాం. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఉన్నత విద్యలో పేర్కొన్న అన్ని అంశాలను కూడా వచ్చే యేడాదిలోపే పూర్తి చేస్తే మరిన్ని ఫలితాలను ఆశించవచ్చు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి. అలాగే విద్యాశాఖామంత్రిగా అనుభవమైన ఉన్నత విద్యను అభ్యసించిన వారిని వెంటనే నియమించాలి.**

**డాక్టర్ శ్రవణ్ కుమార్ కందగట్ల**

తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే పేరొందిన విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందులో ప్రధానంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం. ఇవి కూడా చిన్నస్థాయి విశ్వవిద్యాలయాలు కూడా ఉన్నత విద్యలో నేడు కీలకపాత్రను పోషిస్తున్నాయి. అయితే గత పదేళ్లలో విశ్వవిద్యాలయాలకు సంబంధించినటువంటి అభివృద్ధి పెద్దగా జరగలేదని చర్చ నడుస్తుంది. ఎందుకంటే బిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ప్రత్యేకమైనటువంటి నిధు లను గాని, పర్యవేక్షణ లేకుండా వదిలేసిందని విమర్శలు కూడా ఉన్నాయి. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు ఎక్కువ మంది ఆచార్యులతో, గ్రామీణ స్థాయి నుండి వచ్చిన విద్యా ర్థులతో పూర్తిస్థాయి అడ్మిషన్లతో కళకళలాడుతూ ఉండేవి. అందువల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకులను, గుర్తింపులను కూడా పొందాలి. కానీ నేడు ఆ పరిస్థితి కని పించడం లేదు. ముఖ్యంగా కొవిడ్ తర్వాత ఉన్నత విద్య లో అనేక రకమైనటువంటి మార్పులు వచ్చాయి. ఎందు కంటే కొవిడ్ తర్వాత ఎక్కువగా బాలికలు మాత్రమే ఉన్నత విద్యను అభ్యసిస్తూ బాలురు వివిధ వృత్తుల్లో నిమగ్నమై పోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. నగర ప్రాంత విద్యార్థులు ఎక్కువగా ప్రైవేట్ యూనివర్సిటీ, జాతీయ స్థాయి సంస్థల్లో చదవడానికి వెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యపై ప్రత్యేకమైనటువంటి పర్యవేక్షణ ఉంచాలని విద్యార్థులు, మేధావులు అందరూ కోరుకుంటున్నారు. ఎందుకంటే గత పదేళ్లల్లో ఎక్కువగా నష్టపోయిన రంగం ఏదైనా ఉందంటే అది విద్యారంగమేనని ఫలితాలు తెలుపు తున్నాయి. ఇటీవల ప్రభుత్వం ఉన్నత విద్యపై సమీక్ష చేసినప్పుడు ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో కూడా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా చర్యలు తీసు కోవాలని భావిస్తుంది. అదే విధంగా స్థానిక కోటాతోపాటు బిసి విద్యార్థులకు కూడా రిజర్వేషన్లు కల్పించాలి. ఎందు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారు బిసి విద్యార్థులే. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వం ఆదిలాబాదు, ఖమ్మంలో కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పడంలో పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఉపాధి నైపుణ్యాలను అందించే స్కిల్ యూనివర్సిటీలను ప్రారంభించాలని ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. అది ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందు కంటే ఇంటర్మీడియేట్ స్థాయి నుంచి డిగ్రీ స్థాయి వరకు స్కిల్ యూనివర్సిటీలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉపాధిని అందించే కోర్సులను ప్రవేశపెడితే దాదాపు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్య లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. దాని వల్ల ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడేవారి సంఖ్య కూడా తగ్గుతుంది. యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యతగా భావిస్తే నిరుద్యోగ సమస్యను కొంతవరకు అధిగ మించవచ్చు. అదే విధంగా ఆదిలాబాద్, ఖమ్మం లాంటి వెనుకబడిన జిల్లాల్లో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కూడా ఏర్పాటు



చేయాల్సినటువంటి అవసరం ఉంది. లేకపోతే ఇదివరకే అక్కడ ఉన్నటువంటి యూనివర్సిటీ పిజి సెంటర్లను విశ్వవిద్యాలయాలుగా మార్చినా, అక్కడి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువవుతుంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉపకులపతులుగా వ్యవహరిస్తున్న వారి పదవికాలం మరొక ఆరు నెలల్లో ముగుస్తుంది. కాబట్టి దానికంటే ముందే ఉపకులపతుల భర్తీ ప్రక్రియ పూర్తిచేసి, ఆ సమయానికి నిష్ణాతులైన ఆచార్యులని రాజకీయాల ప్రభావాలు లేకుండా నిజాయితీగా ఉన్నటువంటి వారిని మాత్రమే నియమిస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఉపకులపతులు ఎంపిక సంబంధిత యూనివర్సిటీల అభివృద్ధిపై కూడా ప్రభావం పడుతుంది. విజన్ ఉన్న ఆచార్యులని ఎంపికచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. మన రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. గత పదేళ్లలో చాలా మంది ఆచార్యులు పదవి విరమణ పొందారు. వారి స్థానంలో కొత్త వారిని కూడా తీసుకోలేదు. గత ప్రభుత్వం కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లు తీసుకురావాలని ప్రయత్నాలు చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వవిద్యాలయ నిధుల సంఘం ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమాకానికి నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఎటువంటి న్యాయ సంబంధమైనటువంటి చిక్కులు లేకుండా కాంగ్రెస్ ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో భాగంగా సహాయ ఆచార్యుల ఖాళీలను కూడా వెంటనే ఈ యేడాదే భర్తీ చేయాలి. లేకపోతే భవిష్యత్తులో విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి గుర్తింపు, అంతర్జాతీయ, జాతీయ ప్రమాణాలకు కావలసినటువంటి ర్యాంకులు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. దేశంలో అన్ని యూనివర్సిటీలు నిబంధనలకు అనుసరించి నియామకాలు చేస్తున్నాయి. వారికి లేని న్యాయ సమస్యలు మన రాష్ట్రంలోనే ఎందుకు వస్తున్నాయో ప్రభుత్వం సమీక్ష చేయాలి. గతంలో జరిగిన అవకతవకలు దృష్టిలో పెట్టుకొని నియామకాలు పారదర్శకంగా మెరిట్ అభ్యర్థులని ఎంపిక చేయాలి. ఈ విధానంలో దేశంలో పలు రాష్ట్రాల్లో జరుగుతున్న ఉత్తమ పద్ధతులని కూడా అవలంబించాలి. అదే విధంగా విశ్వవిద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం లేదు. కొన్ని యూనివర్సిటీలు మాత్రమే గత రెండు మూడేళ్లలో ఒకటి, రెండు కోర్సులు మాత్రమే ప్రవేశపెట్టారు. కాలానుగుణంగా నేటి కోర్సులను కూడా పునఃసమీక్ష చేసి కొత్త కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వచ్చే యేడాది నుంచి కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలనుకోవడం హర్షణీయం. అదే విధంగా అన్ని యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ స్టాఫ్‌ని కూడా నియమించాలి. యూనివర్సిటీలో సమాజానికి వికాస కేంద్రాలుగా పనిచేయాలంటే యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్‌ను కూడా ప్రభుత్వం పెంచాలి. ఉన్నత విద్యలో యూనివర్సిటీలు అత్యంత కీలకం. కాబట్టి యూనివర్సిటీలకు సంబంధించి నటువంటి స్వతంత్రత దెబ్బతీయకుండా రాజకీయ ప్రభావం లేకుండా ఒక ప్రత్యేకమైనటువంటి చొరవ చూపెట్టాల్సినటు వంటి అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోరుకుందాం. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఉన్నత విద్యలో పేర్కొన్న అన్ని అంశాలను కూడా వచ్చే యేడాదిలోపే పూర్తి చేస్తే మరిన్ని ఫలితాలను ఆశించవచ్చు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి. అలాగే విద్యాశాఖామంత్రిగా అనుభవమైన ఉన్నత విద్యను అభ్యసించిన వారిని వెంటనే నియమించాలి. •

# బొగ్గు కార్మికులకు వెలుగులివ్వాలి..

**దండంరాజు రాంచందర్ రావు**

భూగర్భం కిలోమీటర్ లోతులో 21 శాతం ఆక్సిజన్‌తో 78 శాతం చెడు కాలుష్యంతో అడుగడుగునా ప్రమాదం పొంచి ఉన్నదని తెలిసినా జాతి శ్రేయస్సు దృష్ట్యా కడుపు తిప్పలకు కుటుంబ పోషణకు బొగ్గు ఉత్పత్తి కోసం రక్త మాంసాలు చెమటను ధారపోసిన చీకటి సూర్యులు నల్లటి సూర్యులు బిరుదాంకితులు ఉద్యోగ విరమణ తర్వాత ఆరోగ్యవంతమైన గౌరవమైన జీవనయానం కోసం అలమటించిపోతున్నారు. భూగర్భ ఉపరితల గనులలో ప్రమాదంతో సహజీవనం సాగిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమిస్తూ దేశానికి ఇంధన శక్తిని అందిస్తూ లాభాలు గడిస్తూ తద్వారా ఆర్థిక పురోభివృద్ధికి దోహదం చేస్తున్నారు. 1998లో కాంట్రిబ్యూటరీ కోల్‌మైన్స్ పెన్షన్ స్కీమ్ ప్రారంభించారు. 25 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా సమీక్ష జరిపి పెంపుదల చేయలేదు. పెంపుదల కోసం రాష్ట్రపతి, ప్రధానమంత్రి బొగ్గు శాఖ మంత్రి సంబంధిత అధికారులకు దాదాపు వందకుపైన వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం శూన్యం. అధికారులకు రాజకీయ కార్మిక సంఘాల నాయకులకు చేతులెత్తి మొక్కిన ఆందోళనలు ధర్నాలు చేసిన కనికరం చూపించడం లేదు. పెన్షన్ పెంచుటకు నిధులు లేవని రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉండడం వలన పెన్షన్ అసలు ఇవ్వడమే సాధ్యం కాదని భయభ్రాంతులను సృష్టిస్తున్నారు. రిటైర్డ్ బొగ్గు గని కార్మికుల పెన్షన్ పథకం ఉపనిషత్తులు ఇతిహాసాలు వేదాలు భగవద్గీత ఖురాన్ బైబిల్ మార్పు చేయుటకు వీలులేనంత పవిత్ర గ్రంథం కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్‌వారు నిర్మించిన పార్లమెంట్ భవన స్థానంలో కొత్తగా అధునాతన సాంకేతికతో కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించినారు. కాలా



నుగుణంగా మన రాజ్యాంగాన్ని ఇప్పటివరకు 106 సార్లు సవరించుకున్నాం. అధికార అనధికార ఉన్నతస్థాయి సమావేశాలు లక్షలాది రూపాయలు వెచ్చించి స్టార్ హోటల్లో నిర్వహిస్తున్నారు. రాజకీయ నాయకుల బహిరంగ సభలకు ఖర్చులు వరదలాగా ఉంటుంది. ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. దేశంలో నిధుల కొరత వలస పరిపాలనలో భాగస్వామ్యులైన ఉద్యోగుల జీతభత్యాలు పెన్షన్ పెంచడం లేదని పలుమార్లు ప్రభుత్వం తరఫున తెలియచేయడం జరుగుతున్నది. కానీ ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు జీతభత్యాలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయి. కాలానుగుణంగా బొగ్గు ఉత్పత్తిలో భాగంగా మార్కెట్ పోటీలు తట్టుకునేందుకు రక్షణ భద్రతా పరంగా గనులలో కంప్యూటర్ ఆధారిత అత్యాధునిక యంత్రాలు ప్రవేశపెడుతున్నారు. కానీ పదవి విరమణ చేసిన రోజున పెన్షన్ ఎంత నిర్ణయించబడిందో అంతే జీవితాంతం ఇస్తున్నారు. పెన్షన్ పెంపుదల కోసం ఆధునికత చూపకపోవడం వలన దేశవ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల రిటైర్డ్ ఉద్యోగులు దుర్భర జీవితం గడుపుతున్నారు. దేశానికి విద్యుత్ కాంతులు, ఇంధనం అందించిన వారు ప్రస్తుతం మాడిపోయిన విద్యుత్ బల్బు స్థితిని జీవిత చరమాంకంలో ఎదుర్కొంటున్నారు. దేశంలో ఏ రంగానికైనా నిధుల కొరత అసలు లేదనిపిస్తుంది. కానీ బొగ్గు గని ఉద్యోగులకు పెన్షన్ పెంపుదలకు నిధులు కొరత ఉంటుంది. సమాజంలోని అన్ని వర్గాలు బొగ్గు రిటైర్డ్ ఉద్యోగుల అత్యల్ప పెన్షన్ పథకం గురించి చర్చించి తగు రీతిగా సవరించుటకు కరవు భత్యం, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలు అమలు చేయడానికి తోడ్పడాలని ఆవేదనతో వేడుకుంటున్నారు. •

# శరణార్థులకు ఆశ్రయం కల్పించాలి

**జె.మోహన్‌రావు**

ఇండోనేషియాలో రోహింగ్యాలకు రక్షణకరవు డిసెంబరు 27వ తేదీ నాడు మయన్మార్‌కు చెందిన వందలాది మంది రోహింగ్యా శరణార్థులు ఇండోనేషియాలోని బండా అచే నగరంలో ఉన్న కన్వెన్షన్ సెంటర్‌పై పెద్ద సంఖ్యలో ఆ దేశ విద్యార్థులు దాడి చేశారు. వారిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలా మంది రోహింగ్యాలు భవనం పెద్ద బేస్మెంట్ స్థలంలోకి పరిగెత్తారు. రోహింగ్యా పురుషులు, మహిళలు, పిల్లలు గుంపులు గుంపులుగా నేలపై కూర్చుని భయంతో ఏడుస్తున్నారు. పోలీసుల వలయాన్ని బద్దలు కొట్టి, బలవంతంగా 137 మంది శరణార్థులను రెండు ట్రక్కులపై ఎక్కించి, వారిని బండా ఆచేలోని మరొక ప్రదేశానికి తరలించారు. ఈ సంఘటనల శరణార్థులను దిగ్భ్రాంతికి గురిచేసింది అని యుయన్‌హెచ్‌సిఆర్ (ఐక్యరాజ్యసమితి హై కమిషనర్) తెలిపింది. శరణార్థుల కోసం ఐక్యరాజ్య సమితి హై కమిషన్ అనేది ఐక్యరాజ్య సమితి శరణార్థ ఏజెన్సీ. ఇది శరణార్థులను రక్షించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శరణార్థుల సమస్యలను పరిష్కరించడానికి, శరణార్థుల హక్కులు, శ్రేయస్సును కాపాడే సంస్థ. యు.యన్.హెచ్.సి.ఆర్ ప్రకారం రోహింగ్యాలు ఒక ముస్లిం జాతి మైనారిటీ సమూహం, వీరు ప్రధానంగా బౌద్ధ మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. దీనిని గతంలో బర్మా అని పిలుస్తారు. అనేక తరాలుగా మయన్మార్‌లో నివసిస్తున్నప్పటికీ, రోహింగ్యాలను అధికారిక జాతిగా గుర్తించలేదు. 1982 నుండి పౌరసత్వం నిరాకరించబడింది. తద్వారా వారు ప్రపంచంలోనే అతిపెద్ద దేశంలోని జనాభాగా ఉన్నారు. రోహింగ్యాలు మయన్మార్‌లో దశాబ్దాలుగా హింస, వివక్ష, పీడనాన్ని ఎదుర్కొంటున్నారు. మయన్మార్‌లోని రఖైన్ స్టేట్‌లో భారీ హింసాకాండ చెలరేగడంతో 7,42,000 మందికిపైగా బంగ్లాదేశ్‌లో ఆశ్రయం పొందవలసి వచ్చింది. వారిలో సగం మంది పిల్లలు ఉన్నారు. తర్వాత వారి అతిపెద్ద వలస ఆగస్టు 2017లో ప్రారంభమైంది. 1990ల నుండి ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు మయన్మార్‌లో హింస వలన అక్కడ నుండి పారిపోయారు. ఇప్పుడు 9,60,000 కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు బంగ్లాదేశ్‌లో నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది బంగ్లాదేశ్‌లోని బజార్ ప్రాంతంలోని కుటుపలాంగ్, ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత జనసాంద్రత కలిగిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటు న్నారు. బంగ్లాదేశ్‌లోని రోహింగ్యా శరణార్థులలో సగానికి పైగా (52 శాతం) పిల్లలు కాగా, 51శాతం మంది మహి ళలు, బాలికలు ఉన్నారు. కాక్స్ బజార్ ప్రాంతంలోని మొత్తం జనాభాలో మూడింట ఒకవంతు మంది శరణా ర్థులే. 2021 నుండి కాక్స్



బజార్‌లోని 33 శిబిరాల రద్దీని తగ్గించడానికి దాదాపు 30వేల మంది శరణార్థులను థాయి లాండ్ 92వేలమంది, భారతదేశం 21వేల మంది ఇతర పొరుగు దేశాలలో కూడా ఆశ్రయం పొందారు. తక్కువ సంఖ్యలో ఇండోనేషియా, నేపాల్, ప్రాంతంలోని ఇతర దేశాలలో స్థిరపడ్డారు. మయన్మార్ అంతటా సాయుధ ఘర్షణలు వలన ఫిబ్రవరి 2021 నుండి 1.5 మిలియన్ల అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు. బంగ్లాదేశ్‌లో వర్షాకాలం ప్రతి సంవత్సరం జూన్ నుండి అక్టోబర్ వరకు ఉంటుంది. దీని వలన బంగ్లాదేశ్‌కు భారీ వర్షపాతం, బలమైన గాలులను తెస్తుంది. వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని పెంచుతుంది. బంగ్లాదేశ్‌లోని లక్షలాది మంది రోహింగ్యాలు కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలలో నిర్మించిన వెదురు, టార్ప్‌తో చేసిన నాసిరకం షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు. మే 2023లో మోచా తుఫాను బంగ్లాదేశ్, మయన్మార్‌లను తాకింది. ఇది ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత తీవ్రమైన తుఫాను, ఇది విస్తృతమైన విధ్వంసానికి కారణమైంది. బంగ్లాదేశ్, మయన్మార్ అంతటా ఇళ్లు, మౌలిక సదుపాయాలు, మిలియన్ల మంది ప్రజలపై మోచా తుఫాను వినాశకరమైన ప్రభావాన్ని చూపింది. తుఫాను బంగ్లాదేశ్‌లో 9,30,000 మంది రోహింగ్యా శరణార్థులతోసహా 2.3 మిలియన్ల మందిని ప్రభావితం చేసింది. యు.యన్.హెచ్.సి.ఆర్ (శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ దాని భాగస్వాములు అత్యవసర ఆశ్రయం) స్వచ్ఛమైన తాగునీరు, ఆహార సరఫరా, ఆరోగ్యం, పారిశుధ్య సౌకర్యాలను కల్పిస్తుంది. రోహింగ్యా శరణార్థులకు చట్టపరమైన హోదా, జీవనోపాధి అవకాశాలు లేని కారణాన వారు పూర్తిగా మానవతా సహాయంపై ఆధారపడతారు. యు.యన్.హెచ్.సి.ఆర్ కార్యకలాపాలలో శరణార్థులను నమోదుచేయడం, రక్షణ, న్యాయ సహాయం అందించడం, లింగ, ఆధారిత హింసను నిరోధించడం, తగిన ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, విద్య, నైపుణ్యాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం, అలాగే జీవనోపాధి అవకాశాలు, అవసరమైన చోటప్రాణాలను రక్షించే సహాయక వస్తువులను పంపిణీచేయడం వంటివి ఉన్నాయి. ఇది వారి స్వచ్ఛంద స్వదేశానికి వెళ్లడంపై రాజకీయ చర్చలను కొనసాగిస్తోంది. వందల వేలమంది రోహింగ్యా శరణార్థులకు ప్రాణాలను కాపాడే మానవతా సహాయాన్ని అందిస్తోంది. భారతదేశంలో వలసలు పెరిగిపోతున్నాయి. వలసల కారణంగా ఎన్నో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు. జనాభా పెరుగుదల కారణంగా వాతావరణం కాలుష్యం కావడం జరుగుతుంది. ఆహార కొరత ఏర్పడడం, ఇతర అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. వలస వచ్చే వారికి కొద్ది వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేవరకు వారికి అన్ని విధాల ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలి. కానీ ఎప్పటికీ ఇక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకోకుండా చూడాలి. అన్ని మతస్తులను గౌరవించడం భారతదేశంలోనే ఉంది. భారతీయులకు ఎటువంటి లోటులేకుండా వలస వచ్చిన వారికి కూడా అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలి. గౌరవప్రదమైన రాబడి సాధ్యమయ్యేవరకు, బంగ్లాదేశ్, రోహింగ్యా శరణార్థులు సురక్షితంగాజీవించగలరని నిర్ధారించడానికి వారికి స్థిరమైన తగిన ఆర్థిక సహాయం అవసరం. •

# బెయిల్‌పై వచ్చిన మాజీ మోడల్ దారుణ హత్య




## అశ్లీల ఫొటోలతో బెదిరిస్తోందనే చంపేశానన్న హోటల్ యజమాని!

**ముంబయి, జనవరి 4:** గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలీ హత్య కేసులో ఏడేళ్లపాటు జైలులో ఉండి ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన మాజీ మోడల్ దివ్య పహుజా (27) నిన్న గురుగ్రామ్‌లో దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. తాజాగా ఈ కేసుకు సంబంధించిన సిసిటివి ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అభిజిత్‌సింగ్ సహా మొత్తం అయిదుగురు వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దివ్య మృతదేహాన్ని మాయం చేసేందుకు ప్రయత్నిస్తుండగా వీరిలో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు అభిజిత్ దివ్యనుహోటల్ రూమ్‌కు తీసుకెళ్లి కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. హోటల్ యజమాని అయిన తనను అశ్లీల ఫొటోలతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం వల్లనే ఆమెను హతమార్చినట్లు అభిజిత్ అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. దివ్య సోదరి నైనా పహుజా వాదన మరోలా ఉంది. సందీప్ గడోలీ సోదరి సుదేశ్ కటారియా, సోదరుడు బ్రహ్మ ప్రకాశ్‌లే కలిసి అభిజీత్‌తో హత్య చేయించారని ఆరోపించింది. గడోలీ హత్య విషయానికి వస్తే 6 ఫిబ్రవరి 2016లో ముంబైలో జరిగిన కాల్పుల్ల గడోలీ మరణించాడు. గర్ల్‌ఫ్రెండ్ దివ్య సాయంతో ఉచ్చులోకి లాగి అతడిని చంపేసినట్లు ఆరోపించారు. ఈ కేసులో ఏడేళ్లపాటు జైలులో ఉన్న దివ్య ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చింది. అంతలోనే ఆమె హత్యకు గురికావడం కలకలం రేపింది.

**బ్లాక్‌మెయిల్‌చేస్తోందనే చంపేసా: దివ్య హత్యకేసులో నిందితుడి అంగీకారం**

మాజీ మోడల్ గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలి ప్రియురాలు దివ్య పహూజా హత్యకేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరంచేసారు. హత్యానంతరం గురుగ్రామ్ హోటల్‌నుంచి మృతదేహాన్ని తరలించిన బిఎండబ్ల్యు కారును పోలీసులు పంజాబ్‌లోని పాటియాలాలో గుర్తించారు. కారులో దివ్యమృతదేహం ఉందాలేదా అనే అంశం పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. పాటియాలాలోని బస్‌స్టేషన్‌లో బిఎండబ్ల్యు కారు పార్క్‌చేసి ఉందని గురుగ్రామ్‌పోలీస్, క్రైమ్ డిప్యూటి కమిషనర్ విజయప్రతాప్‌సింగ్ తెలిపారు. దివ్య మృతదేహాన్ని పంజాబ్‌కు తరలించినట్లు అనుమానిస్తున్న నిందితులు బాల్‌రాజ్, రవి బంగార్ పరారీలో ఉన్నారని వీరికోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు. దివ్యతోపాటు ప్రధాన నిందితుడు అభిజీత్‌సింగ్‌కు చెందిన సెల్‌ఫోన్లను స్వాధీనంచేసుకుంటున్నట్లు చెప్పారు. అయితే దివ్యవద్ద మరో ఫోన్ ఉందని, ఆమె సోదరిచెప్పిందని దానికోసం కూడా పోలీసులు వెతుకుతున్నారని తెలిపారు. కాగా పహూజా తన ప్రియుడు గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలి హత్యకేసులో ఏడేళ్ల జైలుశిక్ష అనుభవించి జూన్‌లో బెయిల్‌పై విడుదలయ్యాడు. గురగ్రామ్‌లోని ఒక హోటల్‌లో విగతజీవిగా కనిపించారు.

హోటల్‌యజమాని అభిజీత్ ఆమెను దారుణంగా హతనయచేసినట్లు పోలీసులు గుర్తించారు. సిసిటివి ఫుటేజిని పోలీసులు స్వాధీనంచేసుకుని అభిజీత్ సింగ్‌సహా మొత్తం ఐదుగురు వ్యక్తులు ఈఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దివ్య మృతదేహాన్ని మాయంచేసేందుకు ప్రయత్నిస్తుండగా వీరిలోముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అభిజీత్ మంగళవారం రాత్రే దివనయను హోటల్‌రూమ్‌కు తీసుకెళ్లి కాల్చిచంపినట్లు పోలీసులు తెలిపారు. తనకు చెందిన కొన్ని అశ్లీలఫొటోలు దివ్యఫోన్‌లో ఉన్నాయని, వాటిని డిలీట్‌చేయాలని చెప్పినా ఆమె వినిపించుకోలేదని నిందితుడు పోలీసులకు చెప్పినట్లుసమాచారం.

ఆఫొటోలతో అనేకసార్లు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి డబ్బులు డిమాండ్ చేయడంవల్లే ఆమెను హతమార్చినట్లు అభిజీత్ అంగీకరించినటున లపోలీసులు పేర్కొన్నారు. దివ్య సోదరినైనా పహూజా వాదన మరోలా ఉంది. సందీప్ గడోలి సోదరి సుధేష్ కటారియా, సోదరుడు బ్రహ్మ ప్రకాశ్‌లేకలిసి అభిజీత్‌తో హత్యచేయించారని ఆరోపించింది. గడోలి పరంగాచూస్తే 2016 ఫిబ్రవరి ఆరున ముంబైలో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లోమరణించాడు. ఆతని గర్ల్‌ఫ్రెండ్ అయిన దివ్య పహూజా సందీప్ వివరాలను పోలీసులకు చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈకేసులో ఏడేళ్లపాటు జైలులో ఉన్న దివ్య ఇటీవలే బెయిల్‌పై బయటకు వచినచంది. అంతలోనే ఆమె హత్యకు గురికావడం కలకలంరేపింది.




## 73కు పెరిగిన భూకంప బాధితులు

**టోక్యో,జనవరి 4:**నూతన సంవత్సరం రోజునే భూకంపం బారిన పడిన జపాన్ సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఇషికావా ప్రిఫెక్చర్‌లో రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 73కి పెరిగింది. భారీ వర్షాలు, చంపేసే చలి కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, అయినా సరే సహాయక చర్యల్ని ముమ్మరం చేసినట్లు ప్రధాని ముపియోకిషిదా చెప్పారు. సగం కూలిక భవనాల కింద ఇంకా చాలామంది చిక్కుకుని ఉన్నారని సహాయక సిబ్బంది అంచనా వేశారు. రాత్రంతా కేవలం నాలుగు డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత ఉండడంతో చలిలో శిథిలాల వద్ద అన్వేషణ, గాలింపులకు ఆటకం ఏర్పడింది.

## ఇరాన్‌లో పేలుళ్లపై భారత్ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, జనవరి 4:** ఇరాన్‌లో జరిగిన జంట పేలుళ్లపై భారత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధించిందని విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లోని కెర్మన్ నగరంలో చోటు చేసుకున్న బాంబు పేలుళ్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈకఠినసమయంలో ఇరాన్ ప్రభుత్వం, పౌరులకు మాసానుభూతి తెలియచేస్తున్నాం. క్షతగాత్రులు త్వరలో కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం' అని జైశ్వాల్ పేర్కొన్నారు. కెర్మన్ నగరంలో బుధవారం జరిగిన జంటపేలుళ్లలో దాదాపు100 మంది మృతి చెందగా, 200మందికిపైగా గాయపడ్డారు.

## అయోధ్య రామాలయంలో భక్తులకిచ్చే ప్రసాదం ఇదే



### తింటే వ్యాధులు దూరం!

**లక్నో, జనవరి 4:** దేవాలయాల్లో ప్రసాదానికి ప్రత్యేకత ఉంటుంది. కొంత మంది కేవలం ప్రసాదాల కోసమే గుళ్లకు వెళ్తారు. తిరుపతిలో లడ్డూ.. అన్నవరంలో గోధుమనూకతో చేసిన ప్రసాదం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పులిహోర.. శబరిమల అయ్యప్ప ఆలయంలో అవరణ పాయసం.. షిర్డీలో దూద్‌పేడా.. శ్రీకృష్ణ దేవాలయంలో మఖన్‌మిశ్రీ, ఇలా వేటకవే ప్రత్యేకత. మరి త్వరలోనే ప్రారంభం కానున్న అయోధ్య రామమందిరంలో ప్రసాదంగా ఏమి అందిస్తారనే ఆసక్తి నెలకొంది. రామమందిర ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నెల 22న ప్రాణప్రతిష్ఠ తర్వాత దర్శనంకోసం భక్తులకు అనుమతించనున్నారు. అయితే, రామాలయ సందర్శనకు వచ్చే భక్తులకు అందజేసే ప్రసాదం విషయంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రసాదంగా ఏలకులను (ఇలాచీ దానా) అందించాలని ట్రస్టు నిర్ణయించింది. ఇది తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుందని అంటున్నారు. పంచదార, ఏలకులతో తయారుచేసి ఇలాచీదానాను ఇప్పటికే దేశంలోని కొన్ని ఆలయాలల్లో భక్తులకు అందిస్తున్నారు.

దీంతో ఈ ప్రసాదం తయారీ బాధ్యతను రామ్‌విలాస్ అండ్ సన్స్ దుకాణానికి రామజన్మభూమి ట్రస్ట్ అప్పగించింది. ప్రసాదం తయారీ సంస్థ యజమాని బోల్ చంద్రగుప్తా మాట్లాడుతూ.. 'ఇలాచీదానా ఉదర సంబంధిత సమస్యలను పరిష్కరిస్తుంది.. పూర్వాంచల్ ప్రాంతం నుంచి కూడా వచ్చి దీన్ని ప్రసాదంగా మా వద్ద కొనుగోలు చేస్తారు' అని చెప్పారు. ప్రాణప్రతిష్ఠ జరగనున్న జనవరి 22లోపు 5 లక్షల ఇలాచీ దానా ప్రసాదం ప్యాకెట్లను ఆలయ ట్రస్టుకు అందించేందుకు తాము కృషి చేస్తున్నామని వివరించారు.

యాలకుల గింజల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని గుప్తా అన్నారు. దీనిలో పొటాషియం, మెగ్నీషియం సహా పలు ఔషధ గుణాలు ఉన్నాయని వివరించారు. ఇది ఉదర సంబంధిత సమస్యలకు చాలా చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు.

## షాకింగ్ ఘటన.. కోర్టులోనే జడ్జిపై దాడి చేసిన నిందితుడు!



**వాషింగ్‌టన్,జనవరి 4:** అమెరికాలోని కోర్టులో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. బెయిల్ నిరాకరించారన్న కోపంతో నిందితుడు తీర్పు చెబుతున్న జడ్జిమీదకు దూసుకెళ్లి దాడి చేశారు. ఈ అనూహ్య పరిణామం లాస్‌వెగాస్‌లోని కోర్టు హాలులో జరిగింది. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు కోర్టులోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. వివరాల ప్రకారం లాస్ వెగాస్‌లోని క్లార్క్ కౌంటీ డిస్ట్రిక్ కోర్టులో క్రిమినల్ కేసుపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో నిందితుడు 30 ఏళ్ల డియోబ్రా రెడెన్‌కు బెయిల్ ఇచ్చేందుకు మహిళా జడ్జి మేరికే హోల్డస్ నిరాకరించారు.

దీంతో రెచ్చిపోయిన నిందితుడు ఒక్కసారిగా జడ్జి బెంచ్ వద్దకు దూసుకొచ్చాడు. న్యాయమూర్తి వద్దకు దూకి దాడి చేశారు. పిడికిలితో పదేపదే కొట్టడంతో సాయం కోసం ఆమె కేకలు వేసింది. ఆమె పక్కనే ఉన్న క్లర్క్,సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించి అతడిని అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే నిందితుడి దాడిలో జడ్జితో సహా ఆమె సహాయకుడికి స్వల్పంగా గాయాలయ్యాయి.

ఇదంతా నిమిషాల వ్యవధిలో జరిగిపోయింది. నిందితుడి చర్యతో అక్కడ భయానక పరిస్థితి ఏర్పడింది. అనంతరం నిందితుడిని అరెస్ట్‌చేసి అతడిపై కొత్త నేరారోపణలు మోపి జైలుకు తరలించారు.

# సెక్స్ కుంభకోణంలో.. బిల్‌క్లింటన్ సహా ప్రముఖుల పేర్లు!



**వాషింగ్‌టన్, జనవరి 4:** జేఫ్రీ ఎప్‌స్టీన్ సంబంధించిన సెక్స్ కుంభకోణం కేసుపత్రాలను అమెరికాలోని ఒక కోర్టు తాజాగా బహిర్గతం చేసింది. ఇందులో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ సహా పలువురు ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అమెరికాను కుదిపేసిన హైప్రొఫైల్ సెక్స్‌కుంభకోణం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎఫ్‌స్టీన్ దుర్మార్గాల చిట్టాలు న్యూయార్క్ కోర్టు తాజాగా బయటపెట్టింది. ఈకేసుకు సంబంధించిన రహస్య పత్రాలను బహిర్గతం చేసే ప్రక్రియను ప్రారంభించారు.

తొలి విడతగా 40పత్రాలను విడుదల చేశారు. ఈ కుంభకోణంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, డొనాల్డ్‌ట్రంప్‌సహా పలువురు ప్రముఖులు, సంపన్నుల పేర్లు బయటకు వచ్చాయి. తాజాగా విడుదల చేసిన పత్రాల్లో చాలా వరకు ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన న్యూస్‌పేపర్ కథనాలు.. టీవీ డాక్యుమెంటరీలు, ఇంటర్వ్యూలు, బాధితుల వాంగ్మూలాలు ఉన్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో ఎప్‌స్టీన్ సాన్నిహిత్యం, బ్రిటన్ రాజకుటుంబానికి చెందిన ప్రిన్స్ ఆండ్రూపై వచ్చిన ఆరోపణల వంటి వివరాలు వీటిలో ఉన్నాయి. ఈ డాక్యుమెంట్లలో పాప్ ఐకాన్ మైఖెల్ జాక్సన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా దాదాపు 200 మంది ప్రముఖుల పేర్లు ఉండటం గమనార్హం. ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు చేసిన జొహన్నా సొబెర్గ్ ఇచ్చిన వాంగ్మూలంలో మైఖెల్ జాక్సన్ ప్రస్తావన ఉంది. ఎప్‌స్టీన్‌కు చెందిన ఫ్లోరిడాలని పామ్ బీచ్ నివాసంలో తాను ఓసారి ఆయన్ను కలసినట్లు పేర్కొన్నారు. అయితే అప్పుడు ఆ పాప్ స్టార్ తనను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని తెలిపారు.

సొబెర్గ్ ఇచ్చిన మరో వాంగ్మూలంలో ఆమె ప్రిన్స్ అండ్రూపై సంచలన ఆరోపణలు చేశారు. 2001లో తాను న్యూయర్క్ వెళ్లినప్పుడు ఎప్‌స్టీన్ వివాసంలో ఓ గ్రూప్ ఫొటో దిగామని ఆమె తెలిపారు. అప్పుడు ప్రిన్స్ తనని అసభ్యంగా తాకినట్లు పేర్కొన్నారు. ఇదే వాంగ్మూలంలో బిల్ క్లింటన్. ట్రంప్ పేర్లను కూడా ఆమెప్రస్తావించారు. 'న్యూయార్క్‌కు వెళ్తున్నప్పుడు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఎప్‌స్టీన్ తన ప్రైవేట్ జెట్‌ను న్యూజెర్సీలోని అట్లాంటిక్ సిటీకి మళ్లించాడు. అక్కడ మేం కొన్నిగంటలపాటు ట్రంప్ క్యాసినోలో ఉన్నాం అయితే, నేను ఆయనని కలవలేదు. ఇక బిల్ క్లింటన్‌ను కూడా నెనెప్పుడూ ప్రత్యక్షంగా కలవలేదు. ఆయన బాలికలు, యువతులంటే ఇష్టమని ఎప్‌స్టీన్ ఓసారి నాతో అన్నాడు' అని సొబెర్గ్ వాంగ్మూలం ఇచ్చినట్లు ఆ పత్రాల్లో ఉంది. ఈ కేసులో బిల్ క్లింటన్ పేరు దాదాపు 50 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. గొలుసుకట్టు పథకాన్ని పోలినట్లు ఎప్‌స్టీన్ పాల్పడిన సెక్స్‌కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. పేద, మధ్యతరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం డబ్బుఇచ్చి.. మరోయువతిని బంగ్లాకు తెస్తే ..పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడు. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి.. మరో యువతిని ఆ బంగ్లాకు తెస్తే ఇంకొంత మొత్తం కమిషన్ ఇస్తానని ఆశచూపేవాడు. దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. అప్పుడు అతడ్ని అతన్ని అరెస్టు చేసి కొన్ని నెలలు పాటు జైల్లో ఉంచారు. 2019లో మీటూ ఉద్యమం సమయంలో మరోసారి ఎప్‌స్టీన్‌పై ఆరోపణలు రాగా అతడిని అరెస్టు చేశారు. అదే ఏడాది అగస్టులో అతడు జైల్లో అనుమానస్పద స్థితిలో మరణించాడు. అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తేల్చారు.



## లక్షదీవుల్లో మోడీ స్నార్కెలింగ్!

### సముద్రగర్భంలో జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించిన ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 4:** లక్షద్వీప్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. సముద్రం ఒడ్డునకూర్చుని కొంతసేపు సేద తీరారు. అంతేకాదు సముద్రంలో స్నార్కెలింగ్ కూడాచేశారు. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు, జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

లక్షదీవుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంత మైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం నేను మరింత కష్టపడి ఎలా పనిచేయాలో ఈవాతావరణం నాకు నేర్పింది. సాహసాలు చేయాలనుకునేవారు మీ లిస్ట్‌లో లక్షద్వీప్‌నుకూడా చేర్చుకోండి అని మోడీ రాసుకొచ్చారు. లక్షద్వీప్‌లో తాను స్నార్కెలింగ్ కూడా ప్రయత్నించినట్లు మోడీ తెలుపుతూ, ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు.

పగడపు దీవులు, చేపల ఫొటోలు పంచుకున్నారు. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం అని పేర్కొన్నారు. స్నార్కెలింగ్ అనేది సముద్రం లోపల ఈత కొడతారు. ఈ స్నార్కెలింగ్‌తో సముద్ర గర్భంలో పర్యావరణాన్ని, జీవరాశులను అన్వేషించవచ్చు.

## మకరజ్యోతికి పరిమితి మేరకే అనుమతి!



**తిరువనంతపురం, జనవరి 4:** కేరళలో ఇసుకేస్తే రాలనంత మంది అయ్యప్ప భక్తులు కేరళ అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు రావడంతో భక్తుల సందడి కొనసాగుతోంది. శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో రావడంతో అయ్యప్పస్వామి దర్శనానికి ఆలస్యం అవుతుంది. ప్రస్తుతం శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి 10 గంటల నుంచి 12 గంటల సమయం పడుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తుల రాక శబరిమలకు విపరీతంగా ఉంది. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో మాలధారులు శబరిమలకు చేరుకుంటున్నారు. కేరళ అయ్యప్ప దర్శనానికి భక్తులు భారీగా వస్తున్న క్రమంలో ఈ మేరకు భక్తులు గంటల తరబడి లైన్‌లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ట్రావెన్ కోర్ దేవస్థానం ఎన్ని ఏర్పాట్లు చేసినా అక్కడ వసతులు అరా కొరగానే ఉన్నాయి. అయితే శబరిమలకు పోటెత్తుతున్న భక్త జన సాగరం నేపథ్యంలో, భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. మకరజ్యోతి దర్శనం కోసం పరిమితి మేరకే భక్తులను అనుమతి ఇస్తామని ట్రావెన్ కోర్ దేవస్థానం ట్రస్ట్ పేర్కొంది.

ఈ నెల 14న 40వేల మంది భక్తులకు, 15వ తేదీన 50వేల మంది భక్తులకు దర్శనం చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. అంతేకాకుండా 14, 15 తేదీలలో మహిళలు, పిల్లలు రావొద్దని భక్తులను కూడా అప్రమత్తం చేసింది. అంతేకాకుండా ఈ నెల 10వ తేదీ నుంచి స్పాట్ బుకింగ్‌లను రద్దు చేసినట్లు సంచలన ప్రకటన చేశారు. శబరిమలలో అయ్యప్ప స్వామిని ప్రతీరోజూ లక్షకు తక్కువ కాకుండా అయ్యప్ప భక్తులు దర్శించుకుంటున్నారు. నవంబరు 17 నుంచి డిసెంబరు 27 వరకు మండల దీక్షకు వచ్చిన భక్తులే 32 లక్షల మంది ఉన్నట్లు ట్రావెన్ కోర్ దేవస్థానం పేర్కొంది. దీంతో ఏకంగా 241 కోట్ల రూపాయల ఆదాయం వచ్చినట్లు వెల్లడించింది.

## నా అరెస్టుకు బిజెపి కుట్ర: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి 4:** మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఇడి విచారణకు గైర్హాజరైన విషయం విదితమే. దీనిపై తాజాగా ఆయన స్పందించారు. ఈ కేసులో రెండేళ్లుగా దర్యాప్తు జరుగుతున్నా, ఎన్నికలకు ముందే తనకు సమన్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కేవలం తనను అరెస్టు చేసేందుకు బిజెపి చేస్తున్న కుట్ర ఇది అని దుయ్యబట్టారు. 'గత రెండేళ్లుగా ఈ మద్యం కుంభకోణంవార్త అనేక సార్లు వింటున్నాం. ఈ సమయంలో బిజెపి తమ ఏజెన్సీలను ఉపయోగించి అనేక ప్రాంతాల్లో సోదాలు జరిపించింది. పలువుర్ని అరెస్టు చేయించింది. కానీ ఈ తనిఖీల్లో అవినీతి సొమ్ము అంటూ ఒక్క పైసా కూడా బయటపడలేదు. ఒకవేళ నిజంగానే అవినీతి జరిగితే ఆ రూ.కోట్లన్నీ ఎక్కడికి వెళ్లాయి?' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. వాస్తవానికి మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, ఈ కేసులో తనను విచారించడం బిజెపి ప్రధాన లక్ష్యం కాదని ఢిల్లీ సిఎం అన్నారు. 'ఇడి సమన్లు చట్ట వ్యతిరేకంగా ఉన్నాయని మా లాయర్లు చెప్పారు. అదే విషయాన్ని నేను ఇడి దృష్టికి తీసుకెళ్లా. కానీ వారి నుంచి ఎలాంటి వివరణా రాలేదు. నన్ను అరెస్టు చేయడానికే ఈ విచారణకు పిలుపునిస్తున్నారు. వచ్చే లోక్‌సభ ప్రచారం చేయకుండా నన్ను అడ్డుకోవడమే బిజెపి లక్ష్యం' అని కేజ్రీవాల్ అన్నారు. నిజాయితీ తన అతిపెద్ద ఆస్తి అని, ఇలాంటి తప్పుడు ఆరోపణలతో తన పేరును చెడగొట్టడానికి బిజెపి చేస్తోందని మండిపడ్డారు. ఈ కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఇడి మూడుసార్లు సమన్లు జారీచేయగా ఆయన విచారణకు హాజరు కాలేదు. ఆయన ఇంట్లో సోదాలు జరిపే అవకాశముందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలను పోలీసు వర్గాలు తోసిపుచ్చాయి.

## సైనిక చర్యకు దిగుతామని హౌతీలకు అమెరికా వార్నింగ్

**వాషింగ్టన్, జనవరి 4:** హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులను నిలిపివేయాలని అమెరికా సహా 12 మిత్రదేశాలు పిలుపునిచ్చాయి. లేనిపక్షంలో సైనిక చర్యను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేశాయి. ఇదే చివరిసారి మరోసారి హెచ్చరికలు ఊహించకూడదని పేర్కొంటూ ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధానికి వ్యతిరేకంగా హౌతీ ఉగ్రవాదులు ఎర్ర సముద్రంలో డిసెంబర్ 19 నుంచి ఇప్పటివరకు 23 దాడులకు పాల్పడ్డారు. చట్టవిరుద్ధమైన దాడులను తక్షణమే ముగించాలి. నిర్బంధించిన ఓడలు, సిబ్బందిని తక్షణమే విడుదల చేయాలని పిలుపునిస్తున్నాం. హౌతీలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నారు. జలమార్గాలలో వాణిజ్య ప్రయాణాలపై బెదిరింపులకు పాల్పడితే తర్వాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని అమెరికా మిత్రదేశాలు హెచ్చరించాయి. ఎర్ర సముద్రంలోఓడలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో అంతర్జాతీయ సహనం దెబ్బతింటుందని అమెరికా మిత్రదేశాలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ ప్రకటనపై అమెరికా, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బెల్జియం, కెనడా, డెన్మార్క్, జర్మనీ, ఇటలీ, జపాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్ సంతకాలు చేశాయి. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల దాడితో యుద్ధం ప్రారంభం అయింది. హమాస్ ఉగ్రవాదులను అంతం చేసే దిశగా ఇజ్రాయెల్ ముందుకు వెళుతోంది. గాజాపై భీకర యుద్ధం చేస్తోంది. ఇప్పటివరకు జరిగిన యుద్ధంలో హమాస్ వైపు 22వేలకు పైగా మంది మరణించారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని నిరసిస్తూ యెమెన్ ఆధారిత హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులు చేస్తున్నారు.

## అమెరికాలో రాష్ట్రాల క్యాపిటల్ భవనాలకు బాంబు బెదరింపులు!

**న్యూయార్క్, జనవరి 4:** అమెరికాలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. పలు రాష్ట్రాల క్యాపిటల్ భవనాల్లో పేలుళ్లు జరుపుతామని బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా భవనాలను ఖాళీ చేయించారు. కనెక్టికట్, జార్జియా, కెంటుకీ, మిచిగాన్, మిన్నెసోటా, మిస్సిస్సిప్పి, మిచిగాన్, మోంటానా స్టేట్ హౌస్ కార్యాలయాలకు బెదిరింపు వచ్చాయి. దుండగులు ఈ మెయిల్ ఐడి ద్వారా ఆయా కార్యాలయాలకు బెదిరింపు సందేశాలు పంపించారు. దీంతో ఆయా క్యాపిటల్ భవనాలను ఖాళీ చేయించి బాంబు స్క్వాడ్ బృందాలు గాలింపు చేపట్టాయి. అయితే ప్రస్తుతానికి ఎలాంటి పేలుళ్ల ఆనవాళ్లు లభించలేదని అధికారులు తెలిపారు. దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. మరోవైపు అమెరికా దాడిలో మరణించిన ఇరాన్ జనరల్ ఖాసీం సులేమానీ సంస్మరణ ర్యాలీలో భారీ పేలుడు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనుక అమెరికా, ఇజ్రాయల్ హస్తం ఉందని ఇరాన్ ఆరోపిస్తోంది.

## దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో

# కేంద్ర ప్రభుత్వం సకలచర్యలు

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో డా.లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బ్రెయిలీ 217వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** దేశంలో దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, దివ్యాంగులకు కేంద్రం ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలిచిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అంధుల అక్షర ప్రధాత డా.లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడులను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో మూడు శాతం మంది దివ్యాంగులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రధాని మోడి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. మోడి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వికలాంగుల హక్కుల చట్టం 2016ను తీసుకుని వికలాంగుల రిజర్వేషన్ మూడు నుంచి నాలుగు శాతం పెంచామని తెలిపారు. దివ్యాంగుల వైఫల్యాలను ఏడు నుంచి 21 రకాలకు పెంచిన ఘనత ప్రధానిది అన్నారు. దేశంలో దివ్యాంగులకు కావాల్సిన సహాయపరికరాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యఓఉలు కొల్లి నాగేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, రామచందర్, పులిపాటి శ్రీనివాస్ పాండు, చంద్రప్పలు పాల్గొన్నారు.

# 'రైతుబంధు' సొమ్ములు జమ ప్రారంభం

### బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిలిచిన పథకం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయంలో నిలిచిపోయిన రైతు బంధు పథకం నిధులను రేవంత్‌రెడ్డి సర్కార్ తిరిగి రైతుల ఖాతాలకు జమ చేయడం ప్రారంభించింది. గురువారం నుండి ఒక ఎకరం నుండి రెండు ఎకరాల భూమి ఉన్న రైతుల ఖాతాల్లోకి పెట్టబడి సాయం డబ్లులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మిగిలిన రైతులందరికీ ఒకటి లేదా రెండు రోజుల్లోగా వారి బ్యాంకు ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేయనున్నారు. కాగా తెలంగాణలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో రైతు బంధు నిధుల విడుదలకు బ్రేక్ పడింది. మూడు వారాల క్రితమే రైతు బంధు సొమ్ములు విడుదలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న రైతు బంధు పెట్టుబడి సాయాన్ని రైతులకు చెల్లించాలని స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం తొలుత 10 గుంటల భూమి ఉన్న రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేసింది. తదుపరి ఎకరం ఉన్న వాళ్లకు అలా నిధులు జమ చేమ చేస్తూ వచ్చినా ఎన్నికల నేపథ్యంలో అని నిలిచిపోయింది. దీంతో నిలిచిపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేయడం ప్రారంభించింది. మరోపక్క కొత్తగా పట్టాదార్ పాసన పుస్తకాలు వచ్చిన రైతుల నుండి పంట పెట్టుబడి సాయం కోసం మొన్నటి వరకూ దరఖాస్తులను స్వీకరించారు. అయితే రెండు రోజుల క్రితం సంబంధిత వెబ్ సైట్‌ను అధికారులు ఫ్రీజ్ చేసి దరఖాస్తుల స్వీకరణను నిలిపివేశారు అయితే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసాకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దీంతో వెబ్ సైట్‌ను తాత్కాలికంగా నిలిపి వేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# జగన్, కెసిఆర్ భేటీ రాజకీయాల్లో భాగమే

### ఓట్లు దండుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోన్న బిజెపి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ రాజకీయాల్లో భాగమేనని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. దేశంలో బీజేపీ అయోధ్య పేరుతో ఓట్లు దండుకోవడానికి ప్లాన్ చేస్తోందని విమర్శించారు. రెండు రోజులపాటు సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశాలు హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో బుధ, గురువారాల్లో జరి గాయి. గురువారం జాతీయ కార్యదర్శి నారాయణ, అజీజ్ పాషాతోపాటు, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలింగ్ రోజే నాగార్జునసాగర్ వివాదం తెరపైకి తెచ్చి రెండు రాష్ట్రాల మధ్య గొడవ సృష్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

సెంటిమెంట్ రెచ్చగొట్టే కేసీఆర్‌ను గెలిపించాలని జగన్ ప్రయత్నించారని నారాయణ గుర్తు చేశారు. ఇప్పుడేమో తనను గెలిపించేందుకు ఏదైనా చేయాలని కోరేందుకే కేసీఆర్‌ను జగన్ కలిశారని.. జగన్‌కు తమ కుటుంబ సభ్యులు ఒక్కొక్కరూ దూరమయ్యారని.. వైఎస్ షర్మిలను ఏపీ కాంగ్రెస్ తీసుకుని జగన్ భయపెట్టారని, తెలంగాణలో కేసీఆర్ సర్కార్ పోయినట్టే ఏపీలో జగన్ ప్రభుత్వం పోవాలని అక్కడి ప్రజలు భావిస్తున్నారని నారాయణ అన్నారు.

దేశంలో ఇండియా కూటమి బడపడుతున్న నేపథ్యంలో బీజేపీ ప్రీప్లాన్ చర్యలకు





పాల్పడుతోందని నారాయణ మండిపడ్డారు. రాజకీయాలు శరవేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రతిపక్షాల ఇండియా కూటమి బలపడుతోందన్నారు.

అయోధ్యను అడ్డుపెట్టుకొని లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో పరిస్థితి తిట్టబోతే అక్క కూతరు.. కొట్టబోతే కడుపుతో ఉన్న చందంగా ఉందన్నారు. తెలం గాణ రాష్ట్రంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి మారడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతుందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజా ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా కాకముందే ప్రతిపక్ష బీఆర్ఎస్ హడావుడి చేయడం మంచిదికాదన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం, వరంగల్, పెద్దపల్లి, నల్గొండ, భువనగిరి స్థానాలపైన ఫోకస్ పెట్టినట్టు తెలిపారు. 17 లోక్‌సభ స్థానాలకు కమిటీలను నియమించి మరింత క్రియాశీలంగా వ్యవహరించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

# ఎస్‌సిఇఆర్‌టి ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ఉండాలి

### టీచర్లు-విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు అవసరం

### సమీక్షలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(ఎస్‌సీఈఆర్‌టీ) ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా ఉండాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. ఎస్‌టీఈఆర్‌టీపై ముఖ్యకార్యదర్శి గురువారం సమీక్షను నిర్వహించారు. సమీక్షలో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ, ఓపెన్ స్కూల్స్, పాఠశాల విద్య ఆర్‌జేడీ, గ్రంథాలయ శాఖ, ఎస్‌సీఈఆర్‌టీ అధికారులు పాల్గొన్నారు. ఎస్‌సీఈఆర్‌టీలో సంస్కరణలు తీసుకురావాలని బుర్రా వెంకటేశం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌సీఈఆర్‌టీలో విద్యా శిక్షణ, పరిశోధన సంస్థ ప్రమాణాలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచే లా మంచి శిక్షణ, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులను అనుసంధానం చేసేలా కార్యక్రమాలు ఉండా లన్నారు. విద్యా పరిశోధన శిక్షణ సంస్థను విద్యా అవసరాలకు ఉప యోగపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని బుర్రా వెంకటేశం వెల్లడించారు. సమీక్ష అనంతరం ఎస్‌సీఈఆర్‌టీ కార్యాలయం, వివిధ అనుబంధ విభాగాలను క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి తగు సూచనలు చేశారు. ఫైల్స్‌ను భద్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### సెలూన్లు, లాండ్రీలు, దోబీఘాట్లకు

## ఉచిత విద్యుత్ కొనసాగింపు

### బిసి సంక్షేమ మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన సెలూన్లు, దోబీఘాట్లు, లాండ్రీలకు సంబం ధించి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వీటికి విద్యుత్ సరఫరాను నిలిపివేయవద్దని ఆదేశించినట్లు వెల్లడించారు.

ఈ మేరకు మంత్రి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో ఉచిత విద్యుత్ సరఫరా విషయంలో రజకులైన లబ్దిదారులు 76,060 మందికి సంబంధించి 78.55 కోట్ల రూపాయలు, 36,526 మంది నాయి బ్రాహ్మణులకు గానడు 12.34 కోట్ల రూపాయలు, ఈ నెల 3వ తేదీ నాటికి విద్యుత్ పంపిణీ సంస్థలకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల నడుండి ఈ బకాయిల సొమ్మును విడుదల చేయాల్సిందిగా ఆర్థిక శాఖకు సమాచారం ఇచ్చామని చెప్పారు. ఆయా వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

### తెలంగాణ భవన్‌కు

# రెవెన్యూ శాఖ నోటీసులు

### వారంలోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ భవన్‌కు రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో వాణిజ్య కార్యకలాపాలు (టీవీ చానల్) జరు గుతున్నాయనీ, ఎప్పటి లోగా ఖాళీ చేస్తారో వారం లోపు వివరణ ఇవ్వాలని తెలంగాణ భవన్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డికి నోటీసులు అందజేసింది. పార్టీ వ్యవహారాలకు సంబంధించిన తెలంగాణ భవన్ కార్యాలయంలో 2011 నుంచి టీవీ చానల్ వ్యవహారాలను నిర్వహిస్తున్నారు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమి అనతంరం మరో భవనానికి షిఫ్ట్ చేసే ప్రయ త్నాలు మొదలుపెట్టారు.

తాజాగా, రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేయడంతో ఆ ప్రక్రియను వేగవంతం చేసినట్లు సమాచారం.

# రాష్ట్రంలో కొండెక్కిన గుడ్డు

### రూ.8కి పెరిగిన రేటు

### తగ్గిన ఉత్పత్తి, పెరిగిన వినియోగం

### చలి తీవ్రత, దాణా రేట్లతో పెరిగిందన్న పౌల్ట్రీ వర్గాలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కోడి గుడ్డు కొండెక్కింది. కార్తీక మాసం ముగి యడంతో పాటు, అత్యధిక మంది అయ్యప్ప భక్తుల దీక్షలు పూర్తి కావడంతో మళ్లీ మాంసం, గుడ్ల వినియోగం పెరిగింది. దీనికి తగినట్లుగా చలి తీవ్రత పెరగడంతో దాని ప్రభావం కోళ్లపై పడి గుడ్ల ఉత్పత్తి తగ్గింది. ఈ నేపథ్యంలో కేవలం వారం రోజుల వ్యవధిలోనే డజను గుడ్లు 72 రూపాయల నుండి 85 రూపాయలకు పెరిగింది. దీంతో గుడ్డు ఒకటి అయితే 8 రూపాయలు చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. గత నెలలో ఒక్కో గుడ్డు ధర 5.50 రూపాయలు ఉండగా, వారం క్రితం అది 6 రూపాయలకు చేరింది. తాజాగా గుడ్డు ధర 8 రూపాయలకు పెరిగింది. చికెన్ ధర కూడా కార్తీక మాసంలో కిలో 170 రూపాయల నుండి 190 రూపాయల వరకూ ఉండగా, తాజాగా దీని ధర 240 రూపాయల నుండి 260 రూపాయల వరకూ పెరిగింది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా 1,110 కోళ్ల ఫారాలు ఉండగా, సంవత్సరానికి 17.67 బిలియన్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. అయితే గత 20 రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గడంతో చలి తీవ్రత పెరిగి కోళ్ల ఆరోగ్యంపై పడింది. దీంతో గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గుముఖం పట్టింది. దీనికి తగినట్లుగా డిమాండ్ పెరిగింది.

సాధారణంగా హైదరాబాద్‌లో రోజుకు 80 లక్షల కోడి గుడ్ల అమ్మకాలు జరుగుతుండగా వాటి వినియోగం భారీగా పెరిగింది. గత నెలలో 90 లక్షల కోడి గుడ్లు విక్రయం జరగ్గా, వారం రోజుల నుండి కోటికి పైగా అమ్ముడవుతున్నాయి. మరోపక్క దాణా చార్జీ లు, రవాణా ఖర్చులు 15 శాతం మేరకు పెగడం వల్ల గుడ్ల ధర పెంచాల్సి వచ్చిందని పౌల్ట్రీ యజమానులు చెబు తున్నారు. గత ఏ దాది క్వింటాలు మొక్కజొన్న క్వింటాలుకు 1,800 రూపాయలు ఉండగా, అది ఇప్పుడు 2,100 రూపాయలకు, సోయ చెక్క దాణా ధర 5 వేల రూపాయల ఉండగా, ప్రస్తుతం దాని ధర 7,300 రూపాయలకు చేరుకుంది. దీంతో కోడి గుడ్ల ధరలు పెంచాల్సి న వచ్చిందని పౌల్ట్రీ యజ మానులు చెబుతున్నారు.

# జిఎస్‌డిపిలో 11.97 శాతంతో అగ్రస్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో తెలంగాణ తన సత్తా చాటింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 11.97 శాతం వృద్ధి రేటను నమోదు చేసింది. తద్వారా 3,08,732 కోట్ల రూపాయల జీఎస్‌డీపీతో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ అగ్ర స్థానంలో నిలిచింది. ఈ మేరకు వీటి వివరాలను తాజాగా విడుదల చేసింది. ఈ టాప్ 10 జాబితాలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉండగా, తర్వాత కర్నాటక, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ టాప్ 10లో 7వ స్థానంలో ఉంది. జీఎస్‌డీపీ టాప్ 10 జాబితాలో కర్నాటక రాష్ట్రం 3,01,673 కోట్ల రూపాయలతో రెండో స్థానంలోను, 2,96,685 కోట్ల రూపాయలతో మూడో స్థానంలో హర్యానా, 2,73,288 కోట్ల రూపాయలతో నాల్గవ స్థానంలో తమిళనాడు, 2,42,247 కోట్ల రూపాయలతో 5వ స్థానంలో మహారాష్ట్ర, 2,33,565 కోట్ల రూపాయలతో 6వ స్థానంలో ఉత్తరాఖండ్, 2,19,518 కోట్ల రూపాయలతో 7వ స్థానంలో ఆంధ్రప్రదేశ్, 1,73,873 కోట్ల రూపాయలతో 8వ స్థానంలో పంజాబ్, 1,56,149 కోట్ల రూపాయలతో రాజస్థాన్ 9వ స్థానంలో, 1,40,583 కోట్ల రూపాయల జీఎస్‌డీపీతో మధ్యప్రదేశ్ రాష్ట్రం 10వ స్థానంలో నిలిచింది.

# వ్యవసాయ కార్పొరేషన్ల ఎండిలకు పదవీగండం!

### వివరాలను సేకరిస్తున్న సర్కార్

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలం గాణలో ప్రభుత్వం మారిన దృష్ట్యా అందుకు అనుగుణంగా పాలనాపరమైన వాటిల్లో మార్పులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖకు సంబంధించి వివిధ కార్పొరేష్లకు మేనేజింగ్ డైరక్టర్లుగా ఉన్న వారికి పదవీ గండం రానుంది. వారితో పాటు సంబంధిత కార్పొరేషన్లకు జనరల్ మేనేజర్లను కూడా బదిలీ చేసే ఆలోచనలో కాంగ్రెస్ సర్కార్ పావులు కదుపుతోంది. వ్యవసాయ శాఖలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), ఆయిల్ ఫెడ్, ఆగ్రోస్, విత్తనాభివృద్ధి సంస్థ, హాకా, వేర్ హౌసింగ్ లాంటి కార్పొరేషన్లు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తర్వాత కూడా వీటిల్లో కొన్నింటికి ఐఎఎస్‌లు ఎండీలుగా ఉన్నారు. అయితే గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో మాత్రం ఐఎఎస్‌లు కాని వారిని వివిధ కార్పొరేషన్లకు ఎండీలుగా నియమించి వారినే కొనసాగించింది. గత ప్రభుత్వ హయంలో మార్క్‌ఫెడ్‌కు సత్యనారాయణరెడ్డిని ఎండీగా నియమించింది. అలాగే వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు ఎండీగా జితేందర్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీగా కేశవులు, ఆగ్రోస్ ఎండీగా రాములు, హాకా, ఆయిల్ ఫెడ్‌కు ఎండీగా సురేందర్ ఉన్నారు. తాజాగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావడంతో ప్రస్తుతం వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్పొరేషన్లలో ఎండీలుగా పని చేస్తున్న వారి గురించి సమాచారాన్ని సేకరిస్తోంది. గత ప్రభుత్వంతో వీరికి ఉన్న సత్ సంబంధాలు తదితర వివరాలపై ఆరా తీస్తోంది. కొన్ని కార్పొరేషన్లలో ఎండీలు, చైర్మన్లు కలిసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. వీరిలో కొందరికి స్థాన చలనం తప్పదని తెలుస్తోంది.

# యాసంగిలో వరి వద్దు

### ఆరుతడి పంటలపై దృష్టి పెట్టండి

### పలుచోట్ల రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సరిపడా లేనందున ప్రస్తుత యాసంగి సీజనులో వాటి ఆయకట్లు కింద భూముల్లో వరి పంటను సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వరికి బదులుగా ప్రత్యమ్నాయంగా ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని చెబుతున్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని శ్రీరాంసాగర్, కాళేశ్వరం ప్రాజెక్టుల నుండి పుష్కలంగా నీరందడంతో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని దాదాపు 9 లక్షల ఎకరాలకు నీటి సరఫరా గతంలో జరిగింది. అయితే ప్రస్తుతం మారిన పరిస్థితుల్లో నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు రైతుల్లో వరి సాగుపై అవగాహనకు శ్రీకారం చుట్టారు. వరి సాగుకు నీరు సరిపోదు కనుక ఆరుతడి పంటలను వేసుకుంటే అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. కరీంనగర్ జిల్లా మధ్యమానేరు, దిగువమానేరు రిజర్వాయర్ల పరిధిలో వారబంధి పద్ధతిలో నీటిని ఇస్తామని స్పష్టం చేస్తున్నారు. ఇందువల్ల చివరి ఆయకట్లు రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో మొక్కజొన్న తదితర ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచిస్తున్నారు.

# రూ.1.62 కోట్ల విలువైన 650 కిలోల గంజాయి పట్టివేత

### లారీతోపాటు గంజాయి, ఇద్దరు నిందితుల అరెస్టు

### వివరాలు వెల్లడించిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్



గురువారం పోలీసు స్టేషన్ ఆవరణలో వివరాలు వెల్లడిస్తున్న కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 4, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న నిషేధిత 650 కేజీల గంజాయిని తరలిస్తున్న లారీని లక్ష్మీదేవిపల్లి పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై తన సిబ్బందితో రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక టాటా లారీ బేరింగ్ నంబర్ ఆర్‌జే 21 జీబీ 5297 నంబర్ గల లారీ గంజాయి తీసుకొని పోతుండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. రాజస్తాన్ రాష్ట్రం బికనీర్ జిల్లా నోఖా ప్రాంతానికి చెందిన ఏ1 ముద్దాయి ఓంప్రకాష్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏ4, ఏ5 నిందితులు పరారీలో ఉండగా, ఏ2 ముద్దాయిగా రాజస్తాన్ రాష్ట్రం నాగూర్ జిల్లా ఆలాయి గ్రామానికి చెందిన సుందర్‌రామ్ లారీ డ్రైవర్, ఓనర్, అదే ప్రాంతానికి చెందిన సురేష్ క్లీనర్‌లు పట్టుబడ్డారు. అయితే లారీ డ్రైవర్ సుందర్‌రాం, క్లీనర్ సురేష్‌లు ఇద్దరు కలిసి గత నెల 22వ తేదీన మూంగ్‌దాల్ లారీలో లోడ్ చేసుకొని నాగూర్ నుంచి రాజమండ్రికి బయలుదేరి 28వ తేదీన సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రాజమండ్రిలో మూంగ్‌దాల్ అన్‌లోడ్ చేసి తర్వాత ఓం ప్రకాష్ చెప్పిన విధంగా గంజాయి తీసుకొని వెళ్దామనుకొని డిసెంబర్ 31వ తేదీన రాజమండ్రి నుంచి చింతూరుకు బయల్దేరి రాత్రి 8 గంటల సమయంలో చింతూరుకు దగ్గరగా అటవీ ప్రాంతానికి వచ్చి ఓం ప్రకాష్‌కు ఫోన్ చేయగా గంజాయి రావడం కోసం రెండు రోజులు పడుతుంది, అక్కడే ఉండమని చెప్పారు. తాము రెండు రోజులుగా అక్కడే ఊరి చివరన మా లారీ పెట్టుకొని ఉన్నామని, ఈ నెల 3వ తేదీ నాడు మేము మరలా ఓం ప్రకాష్‌కు ఫోన్ చేయగా, కొదినద సేపటికి ఓం ప్రకాష్‌ని తెలిసిన ఇద్దరు వ్యక్తులు మా వద్దకు వచ్చి మమ్మల్ని లారీతో సహా కొంతదూరం వరకు అటవీ ప్రాంతం లోపలికి తీసుకొని వెళ్లి అక్కడ తమ లారీలోకి మేము ముందుగానే గంజాయి ఎవరికీ కనపడకుండా ఉండటం కోసం తయారు చేయించిన భాగంలోకి సుమారు 650 కేజీలు గంజాయిని రూ.8 లక్షలకు కొనుక్కొని లోడ్ చేసుకొని రాజస్తాన్‌కి 3వ తేదీ రాత్రి 11 గంటలకు బయల్దేరారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 1,62,50,000 కోట్లు ఉంటుందని చెప్పారు.



# కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషితో సింగరేణి సిఎండి బలరామ్ భేటీ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని సింగరేణి ఇన్‌చార్జి సిఎండి బలరాం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు సింగరేణిలో తెలంగాణకు 51 శాతం వాటా ఉండగా, కేంద్రానికి 49 శాతం వాటా కలిగి ఉన్న నేపథ్యంలో గురువారం ఉదయం ఢిల్లీలో కేంద్ర మంత్రి నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. సింగరేణి కాలరీస్‌లో బొగ్గు ఉత్పత్తి, రవాణా, సంస్థ ఆర్థిక స్థితిగతులను గూర్చి కేంద్ర మంత్రికి వివరించారు. అలాగే సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న థర్మల్, సోలార్, ఫ్లోటింగ్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను విపులీకరించారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రగతికి సందర్భించి నివేదిను మంత్రికి అంద చేశారు.



గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసిన మెగాస్టార్ చిరంజీవి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 4:** డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను గురువారం రాత్రి ప్రజాభవన్‌లో ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి ఆయన సతీమణి సురేఖలు మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కాశ్మీర్ నుంచి తెప్పించిన శాలువాతో చిరంజీవి సత్కరించారు. తర్వాత చిరంజీవి దంపతులకు భట్టి విక్రమార్క పుష్పగుచ్ఛం అందించి శాలువ కప్పి సత్కారం చేశారు. డిప్యూటీ సిఎం వెంట ఆయన సతీమణి మల్లు నందిని విక్రమార్క,కుమారుడు సూర్య విక్రమాదిత్య ఉన్నారు.

# మేడారం పనులకు జనవరి 20 తుదిగడువు

### ప్రారంభమైన ఆర్టీసి క్యూలైన్, పార్కింగ్, ఎండోమెంట్ పనులు

### జంపన్నవాగులో ఇంకా నల్లాల కోసం కొలతల్లోనే పనులు

### సాగునీటి కోసం తపించిపోతున్న భక్తజనాలు

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర సమీపిస్తుంది. భక్తుల తాకిడి మొదలు కావడంతో సౌకర్యాల కల్పనపై దృష్టిపెట్టారు. శాఖల వారీగా పనులను కేటాయించి జనవరి 20లోపు గడువును విధించారు. డెడ్‌లైన్‌గా విధించి పనులను పురోగతిలోకి తేవాలని పదే పదే చెవుతున్నారు. అయినప్పటికి అధికారులెవ్వరూ ఉలుకు పలుకు లేకుండా ఉంటున్నారు. ఆయా శాఖల వారీగా 9 శాఖల అధికారులు ముఖ్యమైన పనులు చేయనున్నారు. ఇప్పటికి జాతరపై మూడు దఫాలుగా సమీక్షలను నిర్వహించారు. భక్తుల రద్దీ పెరుగుతుండగా సౌకర్యాలపై దృష్టిపెట్టిన దాఖలాలు లేకపోలేదు. పనుల మాటను పక్కన పెట్టినా అధికారులు కాలయాపన చేస్తున్నారు. జాతర ఇంకా 50 రోజులే మిగిలిఉంది. సమస్యలు ఇంకా అలాగే మిగిలిపోతున్నాయి. గత ప్రభుత్వంలో కూడా రేపో, మాపో జాతర అనగా పనులు ప్రారంభించడం, దులుపుకోవడం జరిగింది. కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగం చేశారు. జాతర అనంతరం పనులు మాత్రం నాసిరకంగా ఉన్నాయి.

**గుంతలు పడిన రోడ్లతో అవస్థలు**

రోడ్లపై గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. వాహనాలలో వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాడ్వాయి నుండి మేడారం సమీపంలోని శివరాంసాగర్ చెరువు వరకు గుంతలు పడ్డాయి. పస్ర నుండి నార్లాపురం మీదుగా మేడారం చేరుకుంటున్నారు. ప్రైవేటు వాహనదారులు ఎక్కువగా వస్తున్నారు. జూలైలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయాయి. నార్లాపురం వంతెన సమీపంలో రోడ్డంతా కొట్టుకుపోయింది. పెద్ద గుంత ఏర్పడి మరమ్మత్తులు లేకుండా వదిలివేశారు. భక్తులకు ఉపయోగపడే పనులను చేపట్టడం లేదు.



జాతర పరిసరాల్లో నాలుగు శాఖల పనులు మొదలయ్యాయి. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పార్కింగ్ పనులు ఆర్టీసీ వై.జంక్షన్‌లో క్యూలైన్ పనులు, దేవాదాయ శాఖ ద్వారా కాటేజీల మరమ్మత్తులు, ఎదురుకోళ్ళ గడి పనులు చేపట్టారు. ఇంకా ముఖ్యమైనవి బావించే పనులు జంపన్నవాగులో నల్లాల ఏర్పాటు పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి ఏర్పాట్లు పట్టింపులేదు. పుణ్యస్నానాలు చేసేందుకు నీళ్ళు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించినప్పటికి బేఖాతర్‌గానే ఉంటున్నారు. మంత్రి సీతక్క సమీక్షలో తలలు ఊపడమే. ఆ తరువాత పనులు గాలికి వదలడమే అన్న చందంగా మారింది. నీటి పారుదల శాఖ అధికారులు జంపన్నవాగులో నల్లాల ఏర్పాటు కోసం కొలతాలు చేపట్టే పనులు చేస్తున్నారు.

### గ్రామీణ, తండాలకు మండల కేంద్రాల నుంచి

## రహదారులను అనుసంధానం చేయండి

### పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు, తండాలకు మండల కేంద్రాల నుంచి రహదారులు అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు మంత్రికి పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అందరం కలిసి ప నిచేస్తూ శాఖను బలోపేతం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అణగారిన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంలో, వారి జీవన ప్రమాణాలు పెపొందించడంలో గ్రామీణ రహదారులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ రహదారుల నిర్మాణంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ చాలా కీలకమైనందని తెలిపారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలకు తండాలకు మండల కేంద్రాల నుంచి రహదారుల అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంజిఎస్‌వై, నరేగా వంటి వివిధ పతకాల కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సి న నిధులను పొంది సమర్థవంతంగా వాటిని వినియోగించాలని అధి కారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించి నందున 2014 నుంచి నాబార్డు నిధులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పనులకు పొందలేకపోయారని, ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ పనులకు నాబార్డు నుంచి నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, నాసిరకమైన పనులు చేయకూడదని, అలా చేస్తే వారిపై కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నిబద్ధత, సామర్థ్యాలపై మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. సవాళ్లను అధిగమించేందుకు గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను కల్పించడంలో అందరూ సహకరించాలన్నారు.

# కాంగ్రెస్‌లో వైఎస్ వారసత్వం.. షర్మిల హస్తగతం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రాజకీయ వారసత్వాన్ని కూతురు వైఎస్ షర్మిల హస్తగతం చేసుకున్నారు. గడచిన 13 సంవత్సరాల పాటు కాంగ్రెస్‌కు దూరంగా ఉన్న షర్మిల ఎట్టకేలకు తండ్రిని రాజకీయంగా ఉన్నతంగా తీర్చిదిద్దిన కాంగ్రెస్ పార్టీలో చేరడమే గాక తన వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి సంచలనం సృష్టించారు. తన రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా అడుగుపెట్టిన రాజశేఖరరెడ్డి మధ్యలో ఏడాదిపాటు రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నప్పటికీ ఆ తర్వాత మళ్లీ మాతృసంస్థలో చేరి తుది శ్వాస వరకు కాంగ్రెస్‌లోనే ఉన్నారు. కార్యకర్తగా అడుగుపెట్టి అంచెలంచెలుగా సిఎం స్థాయికి ఎదిగారు. సిఎంగా ఎదగటానికి ఆయన ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. వైఎస్ బ్రతికున్నంతవరకు ప్రస్తుత ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా



కాంగ్రెస్‌లోనే ఉన్నారు. ఎంపిగా బాధ్యతలు నిర్వహించారు.కానీ, వైఎస్ చనిపోయిన తర్వాత కాంగ్రెస్‌తో అగాధం ఏర్పడడమే గాక కేసులతో పాటు జైలుపాలయ్యారు. కాంగ్రెస్‌కు దూరమైన తర్వాత సొంతంగా తన తండ్రి వైఎస్ పేర అప్పటికే నమోదై ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని 2011 మార్చిలో తీసుకుని తన పేర నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత ఆ పార్టీని ఒంటి చేత్తో అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. అన్నతో కొంత కాలం సయోధ్యతో ఉన్న చెల్లెలు వైఎస్ షర్మిల అన్నతో విబేధించి 2021 జూలై 8 న సొంతంగా వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీని ఏర్పాటుచేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు తన పార్టీ పని చేస్తుందని, తన పుట్టిల్లు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో సంబంధం లేదని ప్రకటించారు. రెండున్నరేళ్ల పార్టీ జిల్లా, నియోజకవర్గం పరిధిలో కమిటీలు ఏర్పాటుచేశారు. ప్రజా సమస్యలపై ఆందోళనలు కూడా చేపట్టారు. తన పాదయాత్రను సైతం కొనసాగించారు కానీ, ముగించలేకపోయారు. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయకుండా కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే వార్తలు వచ్చాయి. ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకలను కలిశారు. వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. నెలరోజుల జాప్యం తర్వాత ఎట్టకేలకు గురువారం ఎఐసిసి అగ్రనేత మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. సోనియాను కూడా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే తన తండ్రి వైఎస్ లక్ష్యమని, ఆ లక్ష్యం సాధనకోసమే కాంగ్రెస్ చేరినట్లు ప్రకటించారు. అంతేగాక కాంగ్రెస్ ఆదేశిస్తే..., ఎపి కాదు కదా ..అండమాన్‌లోనైనా పని చేస్తానని వినమ్రంగా ప్రకటించడం విశేషం. మొత్తంమీద జగనన్న వదిలిన బాణం.....కాంగ్రెస్ అంబుల పొదిలో చేరింది.

## ఓటమిపాలైనా బిఆర్ఎస్ నేతల వైఖరిలో మార్పులేదు

### మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 4:** ఓటమి పాలైనప్పటికీ బిఆర్ఎస్ నేతల వైఖరిలో మార్పు రాలేదని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. ' మార్పు కావాలని ప్రజలు తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 7వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజే రెండు హామీలు అమలు చేశామన్నారు. కెసిఆర్ రెండోసారి గెలిచాక రెండు నెలల వరకు మంత్రులు కూడా లేరని,మంత్రులు లేకుండా రెండు నెలల పాటు పాలించారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 3,500 రోజులు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిందని, ప్రజలను అవమానిస్తూ కెసిఆర్ పాలన సాగించారన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 30 రోజులు కూడా కాలేదని, ఈ 30 రోజులు కూడా బిఆర్ఎస్ ఓర్వలేకపోయిందని, ఏడాది తర్వాతనో బిఆర్ఎస్ వాళ్లు మమ్మల్ని ప్రశ్నిస్తే అర్థం ఉందని పేర్కొన్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఇప్పటికే 6.50 కోట్ల జీరో టిక్కెట్లు జారీ అయ్యాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. నవ్విపోదురుగాక... నాకేంటీ అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వైఖరి ఉందన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన 20 రోజులకే కెటిఆర్ అక్కసు వెళ్లగక్కుతున్నారని శ్రీధర్‌బాబు విమర్శించారు. బిఆర్ఎస్ నేతలను చూస్తుంటే మాకు సిగ్గు అనిపిస్తోందని, జాలి వేస్తోందని పేర్కొన్నారు. అధికారం వాళ్లకే సొంతం ఇంకా ఎవరు పాలించొద్దనే ధోరణిలో ఉన్నారని, ఓటమి తర్వాత ప్రజల నాడీ అర్థం చేసుకుంటారని అనుకున్నామని, కానీ వారి వ్యవహారం మాత్రం మారలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలపై ఓ బుక్ తీశారని, దానిపై మా అక్షేపణ వ్యక్తం చేస్తున్నామన్నారు.

## రాజమండ్రిలో నేటి నుంచి అంతర్జాతీయ తెలుగు మహాసభలు

### నేడు పలువురు ప్రముఖులకు పూర్ణకుంభ పురస్కారాల ప్రదానం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 4, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా జనవరి 5 నుంచి 7వ తేదీ వరకూ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ తెలిపారు. గైట్ ప్రాంగణంలో తెలుగు మహాసభల నిర్వహణా ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్సీ చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజు, గజల్ శ్రీనివాస్ పరిశీలించారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే అతిధులకు తగిన ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు. నేటి ఉదయం విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వరూపానందేంద్ర మహాస్వామి దివ్య ఆశీస్సులతో తెలుగు మహాసభల అంకురార్పణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (గైట్) ప్రాంగణమంతా తెలుగుదనం ఉట్టి పడేలా గైట్ కళాశాలల విద్యార్థులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో గైట్ ప్రాంగణంలో తెలుగు వైభవం సంతరించుకుంది. మహాసభల ప్రారంభోత్సవ సభా వేదికకు రాజరాజ నరేంద్ర వేదికగా నామకరణం చేశారు. తొలిరోజు ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి హాజరవుతున్నారు. సభకు చైతన్యరాజు అధ్యక్షత వహిస్తారు. రేపటి కార్యక్రమాన్ని స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, విశాఖ శారదాపీఠం పీఠాధిపతి మంగళ శాసనాలతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి చైతన్యరాజు అధ్యక్షత వహిస్తున్నారని, విశిష్ట అతిథులుగా శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్‌రాజు, మంత్రులు బొత్స సత్యనారాయణ, రోజా సెల్వమణి, కొట్టు సత్యనారాయణ, తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, బిజెపినేత వారణాసి రామ్ మాధవ్, పూనూరు గౌతమ్‌రెడ్డి, నన్నయ వీసీ కె పద్మరాజు ఇంకా ఎందరో ప్రముఖ నాయకులు, అధికారులు శాసనసభ్యులు, శాసనసమండలి సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. సాయంకాలం జరిగే పూర్ణకుంభ పురస్కారాల సభ జరుగుతుందని తెలిపారు. కీర్తిశేషులైన తెలుగు వెలుగుల కుటుంబ సభ్యులు, మైలవరం సంస్థనాధీసులు, చింతపల్లి సంస్థానాదీసులు, మహా మహోపాధ్యాయ విశ్వనాథ్ గోపాలకృష్ణ, శలాక రఘునాథశర్మ, జిత్ మోహన్‌మిత్ర, ఎండ్లూరి శివారెడ్డి, రసరాజు, తనికెళ్ల భరణి, కూచిభట్ల ఆనంద ఇలా ఎందరో తెలుగు భాషకి వెలుగులు అందించినటువంటి ఎంతోమంది ఈ పూర్ణ కుంభ పురస్కారాలు అందుకుంటున్నారని తెలిపారు.

## రహదారుల భద్రతపై తీసుకున్న చర్యలేమిటి?

### సుప్రీం మార్గదర్శకాల అమలు ఎంతవరకు వచ్చింది?

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రహదారుల భద్రతకు తీసుకుంటున్న చర్యలతో పాటు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఎంత వరకు అమలు చేస్తున్నారో చెప్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 31 కి వాయిదా వేసింది. రహదారుల భద్రతకు సంబంధించి 2022 లో సర్వోన్నత న్యాయస్థానం రూపొందించిన మార్గదర్శకాలను అమలు చేయటం లేదని, ఆ విషయంలో ప్రభుత్వాలకు తగు ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తు హైదరాబాద్‌కు చెందిన కె అ:ల్, శ్రీగురుతేజ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్ ) ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల నిర్వహణ అత్యంత దారుణంగా ఉందని, గుంతల వల్ల కాలినడకన వెళ్లేవారితో పాటు వాహనదారులు సైతం తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని నివేదించారు. సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విన్నవించారు. ఫుట్‌పాత్‌లు, మ్యాన్‌హోల్స్ నిర్వహణ కూడా అంతంత మాత్రంగానే ఉందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. వాదనలు విన్న ధర్మాసనం కేంద్ర ఉపరితల రవాణా శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతిరాజ్ , రహదారులు, భవనాల శాఖల ముఖ్య కార్యదర్శులు, జిహెచ్ఎంసి కార్యదర్శులను ప్రతివాదులగా నోటీసులు జారీ చేశారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎవరూ కాంగ్రెస్‌లో చేరరు: గంగుల కమలాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 4:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరూ కెసిఆర్‌తోనే ఉన్నారని, ఎవరూ కాంగ్రెస్‌లో చేరరని ఆ పార్టీ సీనియర్ నేత,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కరీంనగర్ పార్ల మెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్టారు. కెసిఆర్‌ను వదిలి ఎవ్వరూ వెళ్లిపోరని, కాంగ్రెస్ వాళ్లు ఒక్కరిని తీసుకెళ్తే... బిఆర్ఎస్‌లోకి పద మంది వస్తారని, మేం గేట్లు తెరిస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బిఆర్ఎస్‌లోకి వచ్చే పరిస్థితి ఉందన్నారు. పదేళ్లు అధికారం లో ఉన్నాం, మాకు అధికారం ముఖ్యం కాదు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీని కోరుతున్నామన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా మరో 12 ఆర్టీఏ కార్యాలయాలు

### ప్రతిపాదనలు సిద్ధం చేసిన రవాణా శాఖ

### హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో 5 ఏర్పాటుచేసే యోచన

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో రోజురోజుకూ వాహనాల సంఖ్య భారీగా పెరుగుతోంది. కరోనా తరువాత ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత వాహనాల వినియోగానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనికి తోడు వ్యాపార, వాణిజ్య, ఉద్యోగ అవసరాల నిమిత్తం రోజూ వివిధ రూట్లలో ప్రయాణించాలంటే వ్యక్తిగత వాహనాల అవసరం తప్పనిసరిగా మారింది. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గత ఏడాది వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన, సత్వర సేవలు అందించడానికి రవాణా శాఖ నూతన కార్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే వీటికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రస్తుతం రవాణా శాఖ కార్యాలయాల్లో వాహనదారులకు లైసెన్సుల మంజూరు, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు, యాజమాన్య హక్కుల మార్పిడి తదితర 56 రకాల సేవలు అందుతున్నాయి. ఆదాయం పరంగానూ ఈ శాఖ మిగతా ప్రభుత్వ శాఖలతో పోలిస్తే ముందు వరుసలో ఉంటోంది. గత ఆర్థిక సంవత్సరం కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు, ఇతర సేవల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.5 వేల కోట్ల మేర ఆదాయం సమకూరింది. గతంతో పోలిస్తే హైదరాబాద్ నగరం భారీగా విస్తరించింది. ముఖ్యంగా నగర శివార్లలో వందల కొద్దీ నివాస సముదాయాలు, కొత్త వెంచర్లు వెలిశాయి. దీంతో వాహనాల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగింది. వీటితో పాటు ప్రజలకు రవాణా సేవలు అందించే ఊబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలకు చెందిన వేలాది వాహనాలు కొత్తగా రోడ్లపైకి వస్తుంటాయి. ఈ కారణంగా కూడా రవాణా శాఖ కార్యాలయాల్లో ఆయా పనుల నిమిత్తం వచ్చే వాహనదారుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో అయిదు ఆర్టీఏ కార్యాలయాలు ఉన్నాయి. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్సుల మంజూరు తదితర పనులకు సంబంధించి సకాలంలో స్లాట్లు లభించడం లేదు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పాటు మరికొన్ని ఇతర జిల్లాల్లోని ఆర్టీఏ కార్యాలయాల్లో సరిపడా సిబ్బంది లేరు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మరో 12 ఆర్టీఏ కార్యాలయాల ఏర్పాటుకు రవాణా శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. వీటిలో హైదరాబాద్ శివార్లలో 3 నుంచి 5 వరకు ముఖ్యంగా ఐటీ సెక్టార్ బాగా విస్తరించిన గచ్చిబౌలి, మాదాపూర్, నానక్‌రాం గూడ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసే ప్రతిపాద నలు ఉన్నట్లు ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మిగతావి రాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాలలో వాహనాల సంఖ్యను బట్టి ఏర్పాటు చేయనున్నారు.

## నేడు యుపిఎస్సీ చైర్మన్‌తో సిఎం రేవంత్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 4:** నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. యుపిఎస్సీ చైర్మన్‌ను శుక్రవారం ఉదయం 11 గంటలకు కలవనున్నామని యూనియన్ పబ్లిక్ కమిషన్ తరహాలో పనిచేసేలా టిఎస్పీఎస్సీని రూపొందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాగా, శుక్రవారంఉదయం ఢిల్లీలో యుపిఎస్సీ చైర్మన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి కలువనున్నారు.

# ఇండియా కూటమితో కలిసి పది భారీ ర్యాలీలు

### 291 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఒంటరి పోటీ?

### అంతర్గత విషయాలతో మీడియాలో రచ్చకెక్కవద్దు

### ఎఐసిసి సమావేశంలో కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం



**న్యూఢిల్లీ, జనవరి 4:** సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయినుంచి పని చేయాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా హాజరయైన నాయకులతో సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతర్గత విషయాలను మీడియాలో చర్చించకూడదని, పార్టీ విజయం కోసం ఒక సమిష్టి టీమ్‌గా పనిచేయాలని సూచిం చారు. అంతేకాకఉండా ఖర్గే తన ప్రసంగంలో బిజెపి గడచిన పదేళ్లలోని వైఫల్యా లను కప్పిపుచ్చు కుంటున్న దని, కార్యకర్తలు సమిష్టిగా వాటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. వారి అభిప్రాయ బేధాలను పక్కనపెట్టాలని, అంతర్గత అంశాలు మీడియాలో చర్చించవద్దని, ఒక సమిష్టి టీమ్‌గా పార్టీ విజయం కోసం విధిగా అంకిత భావంతో పనిచేయాలనిసూచించారు. తన వైఫల్యాలను కప్పిపచుకునేందుకు బిజెపి కాంగ్రెస్ పార్టీని ప్రతి అంశంలోనికి లాగుతోందని దుయ్య బట్టారు. ఇందుకోసం తాము సరైన గుణపాఠం చెప్పాలని ఆయన పేరొనకన్నారు. భారత్‌జోడో యాత్రతోనే రాహుల్‌గాంధీ పార్టీశ్రేణుల్లో ఉత్తేజం నింపారని, మరోసారి భారత్ న్యాయ్‌జోడో యాత్రలో పాల్గొంటుండటం పార్టీకి మరింత బలం ఇస్తుందని ఆయన అన్నారు. మణిపూర్‌నుంచి మహారాష్ట్రవరకూ చేపట్టే ఈ యాత్రలో సామాజిక న్యాయం, అసమానతలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో పది భారీ బహిరంగసభలు నిర్వహించాలని నిర్ణయించారు. కూటమి నేతలందరూ ఐకమత్యంలో ఉంటూ వీటిని నిర్వహించాలని ఆయన ఆకాంక్షను వ్యక్తంచేసారు. పార్టీపరంగా సొంతంగా 291 స్థానాల్లో పోటీ చేయడంతోపాటు మిగిలిన స్థానాల్లో ఇండియా కూటమితోపోటీచేయాలని భావిస్తోంది. ఈ నివేదికపై రాష్ట్రాల నాయకులనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోనున్నారు. భారత్ న్యాయ్ యాత్ర బ్లూప్రింట్ లోగో, థీమ్‌సాంగ్‌ను త్వరలో విడుదలచేయనున్నట్లు పార్టీ సమావేశంలో ప్రకటించారు. ఈ న్యాయ్‌యాత్ర ఒక్క యుపిలోనే పదినుంచి పన్నెండు రోజులు సాగుతుంది.

## కెసిఆర్ పాలనలో రెవెన్యూ శాఖ ఛిన్నాభిన్నం

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్, జనవరి 4,ప్రభాతవార్త:** రెవెన్యూ వ్యవస్థను కెసిఆర్ పాలనలో చిన్నాభిన్నం చేశారని తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అరోపించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే విఆర్ఏ, విఆర్వోలను రెవెన్యూశాఖకు దూరం చేసి పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆక్షేపించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూశాఖలో పనిచేసిన విఆర్ఏ, విఆర్వోలకు గత ప్రభుత్వం జీతాలు ఇవ్వలేదని కొత్తప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి జీతాలు ఇవ్వడం ఒక సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. రెవెనూ ఉద్యోగుల్లో ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సైతం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నిజానికి రెవెన్యూ రికార్డులను సరిచేయడానికి గ్రామస్థాయిలోనే పటిష్టమైన యంత్రాంగం ఉండాలని, ఈయంత్రాంగాన్ని కోపాడుకోవాల్సి న అవసరం ఉందన్నారు. గతప్రభుత్వంలో విఆర్వోలను, విఆర్ఏలను ఇతర శాఖల్లోకి పంపించిందని దీంతో సర్వీసులను కోల్పోయి ఇబ్బందులు పడ్డారన్నారు. మరోవైపు 15,600మంది విఆర్ఏలను కూడా ఇష్టానుసారంగా స్థానికత సూత్రాన్ని పాటించకుండా విచ్చలవిడిగా ట్రాన్స్‌ఫర్ చేసి వారిని సైతం తీవ్ర ఇబ్బంది పెట్టారన్నారు. కుటుంబం కలిసి వంతులుగా చేసుకునే విఆర్ఏల క్రమబద్ధీకరణ జరగలేదన్నారు. రాష్ట్రమంతా వెదజల్లిన విఆర్ఏలను జిల్లాస్థాయికి తీసుకురావాలని, వారి స్థానికతను తగ్గట్లు పోస్టింగ్‌లు ఇవ్వాలని కోరారు.

# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల' సాంగ్

ప్రణవ్, షజ్ఞ శ్రీ హీరో హీరోయిన్లుగా పులకురం దర్శకత్వంలో కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వస్తున్న సినిమా ప్రభుత్వ జూనియర్ కళాశాల ... గతంలో ఈసినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్, టీజర్, సాంగ్ విడుదలై మంచి స్పందన అందుకున్నాయి... ఇపుడు ఈసినిమాకు సంబంధించిన రెండోపాట చల్లగాలి... అంటూ సాగే రొమాంటిక్ .. వీడియో సాంగ్‌ను విడుదల చేశారు.. ఇప్పటి వరకు లిరికల్ సాంగ్స్ రిలీజ్ అవ్వటమే కానీ ఫస్ట్‌టైం మూవీకి సంబంధించిన వీడియో సాంగ్ మూవీ రిలీజ్‌కి ముందే రిలీజ్ చేయటం కొత్తగా ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు ప్రభు హాజరయ్యారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, 2000కి బ్యాక్‌డ్రాప్ నేటివిటికీ తగ్గట్టుగా సినిమాను తీసుకొచ్చారు.. విజువల్స్ చాలా



బాగునాననయి... మంచి సినిమా , మంచి కంటెంట్‌కి మీడియా సపోర్ట్ ఎపడూ ఉంటుందన్నారు.. దర్శ కుడు శ్రీనాథ్ పులకురం మాట్లాడుతూ, ఈ కాలంలో ప్రైవేటు కాలేజీలు తప్ప ప్రభుత్వ జూనియర్ కళాశాల అనే మాట తక్కువ విన్పిస్తోందని అన్నారు.. 2000కు బ్యాక్‌డ్రాప్‌లో పుంగనూరు గ్రామం లో జరిగిన రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించటం జరిగిందన్నారు.చిన్న సినిమా పెద్ద సినిమా అని చూస్తున్నారు. కానీ మేము ఒక మంచి సినిమా మంచి బ్యానర్ అండ్ డీసెంట్ బడ్జెట్‌తో సినిమాను తెరకెక్కించామని తెలిపారు.. ఈసినిమాతో ఆడియెన్స్ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత భువన్‌రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, శ్రీనాథ్ చెప్పిన కథ బాగా నచ్చి తనని నమ్మి కథను నమ్మి సినిమా దర్శకుడు అని పేరే కానీ అన్నీ దగ్గరుండి చూసుకుని మంచి కాన్సెప్ట్‌తో కొత్తకథగా ఈసినిమాను మీ ముందుకు తీసుకురాబోతున్నారని తెలిపారు.. సినిమా మంచి సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో ప్రణవ్, హీరోయిన్ షజ్ఞశ్రీ తదితరులు మాట్లాడారు.

# ఘనంగా 'ప్రేమకథ' ప్రీరిలీజ్ వేడుక

కిశోర్ కెఎస్‌డి, దియా సితెపల్లి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం ప్రేమ కథ... ఈచిత్రాన్ని టాంగా ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి , సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మించాయి... విజయ్ మట్టపల్లి, సుశీల్ వాజపిల్లి, శింగనమల కల్యాణ్ నిరానమతలు.. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. . శివశక్తి రెడ్ డీ దర్శకత్వం వహించారు.. రేపు ప్రేమకథ సినిమా గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్ కు రెడీ అవుతోంది. కాగా ప్రీరిలీజ్ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. నటుడు రాజ్ తిరందాసు మాట్లాడుతూ, ప్రేమకథ సినిమాలో తాను శంకర్ అనే



క్యారెక్టర్‌లో నటించినట్టు తెలిపారు. హీరోకు మంచి ఫ్రెండ్‌గా కన్పిస్తానని అన్నారు.. ప్రతి సందర్భంలోన అతని వెంటే ఉంటాడనాననరు.. మంచి క్యారెక్టర్ ఇచ్చిన దర్శకుడు శివగారికి థాంక్స్ అన్నారు.. దర్శకుడు శివశక్తి రెడ్‌డీ మాట్లాడుతూ, ప్రేమకథ రియాల్టీకి దగ్గరగా ఉండే సినిమా అన్నారు. కార్యక్రమంలో నిర్మాత విజయ్, నిర్మాత సుశీల్, హీరో కిషోర్ కెఎస్డీ, నటుడు నేత్ర సాయ, హీరోయిన్ దియా సితెపల్లి, బిగ్‌బాస్ అమర్ దీప్, శుభశ్రీ, శోభ శెట్టి తదితరులు మాట్లాడారు.




న్యూ ఫొటో లుక్: రాయల్



లేటెస్ట్ ఫొటో షూట్: మౌనిక, దిశాపటానీ

# రిలీజ్‌కు రెడీ అయిన 'గేమ్ ఆన్'



గీతానంద్, నేహా సోలంకి జంటగా నటిస్తున్న చిత్రం గేమ్ ఆన్. గోల్డెన్ కస్తూరి క్రియేషన్స్ అండ్ గ్లోబల్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రూపొందు తోంది. ఈచిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోందని అన్నారు.. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇటీవలనే సెన్సార్ పూర్తిచేసు కుంది. గీతా నంద్ ఈచిత్రంతో హీరోగా నెక్స్ట్ లెవల్‌కు చేరుకుం టారని అన్నారు. తాను కార్తికేయ 2తో గుర్తింపు తెచ్చుకున్న ఆదిత్య మీనన్ బాగా నటించా రని అన్నారు ఈచిత్రం లోని పాత్రలన్నీ రియల్ టైమ్ సైకాలజీ గేమ్ లోకి ఎలా ప్రవేశిస్తా రన్నారు.

# ప్రేమ కథ పరిచయం

కింగ్ నాగార్జున అక్కినేని తాజా చిత్రం నా సామిరంగ... శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నా సామి రంగ నుంచి భాస్కర్ రాజ్ తరుణ్ 80లో ప్రేమకథ అన్నారు.. ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తి రేపుతోంది.. పోస్టర్లు, ఫస్ట్ టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. గురువారం మేకర్స్ 'నా



సామిరంగ' . రాజ్‌తరుణ్, రుక్సార్ జోడీగా నటించారు.. వారి వింటేజ్ స్టోరీస్, చాలా ప్రజెంట్‌గా మనసుని హత్తుకునేలా ఉంటాయన్నారు. జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈచిత్రం విడుదల కానుందని తెలిపారు.

# 'నా సామిరంగ'లో మంగ

కింగ్ నాగార్జున అక్కినేని హెల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ఆసక్తిని రేకెత్తిస్తోంది... పోస్టర్లు, ఫస్ట్ టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. గురవుఆరం మేకర్స్ నా సామిరంగ నుంచి మంగ పాత్రలో మిర్నా మీనన్‌ను పరిచయం చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో మిర్నా మీనన్ సంప్రదాయం ఉట్టిపడే చీరకట్టులో కన్పించారు.. మంచి ప్రేమకథ,స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్స్ కూడిన నా సామిరంగ... సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ... అన్నీ



ప్రామిసింగ్‌గా ఉనాననయి.. ఈచిత్రంలో నాగార్జున సరసన అశికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈచిత్రాన్ని పవన్‌కుమార్‌సమర్పిస్తున్నారు.. శివేంద్ర రాశరధి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈచిత్రానికి మాటలు అందించారు. నా సామిరంగ మూవీ జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'పింకీ' షూటింగ్ కంప్లీట్

విఆర్ పి క్రియేషన్స్ పతాకంపై పి.పద్మాతి సమర్పణలో కిరణ్, మౌర్యాణి జంటగా నటించారు. సుమన్, శుభలేఖ సుధాకర్ , రవి అట్లూరి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం పింకీ. సీరపు రవికుమార్ దర్శకత్వం వహించారు.. పసుపులేటి వెంకట రమణ నిర్మిసునతన్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది.. ఈ



సందర్భంగా తాజాగా ఫిలిం ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు.. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ, జనం జరిగిన కథ చిత్రాలు చేసిన దర్శక,నిర్మాత పసుపులేటి వెంకట రమణగారు అన్నారు. ఆయన దర్శకుడు అయ్యిండి మరో దర్శకుడికి అవకాశం కల్పించటం గొప్ప విషయం అన్నారు. తన నిర్మాణంలో వస్తున్న పింకీ ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానన్నారు. . మరో అతిథి సాయి వెంకట్ మాట్లాడుతూ, ఈ మధ్యే వెంకట రమణగారు జనం అనే సినిమాతో విజయం సాధించారని అన్నారు. సుమన్‌గారు విభిన్నమన పాత్రలో నటిస్తుననట్టు పోస్టర్‌ను చూస్తే తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో నటుడు రవి అట్లూరి,హీరో కిరణ్, నిర్మాత పసుపులేటి వెంకట రమణ, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడారు.

**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హనుమాన్.. తేజ సజ్జ హీరోగా నటించిన ఈసినిమా మాగ్నమ్ ఓవర్ టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..**

**నిర్మాతగా ఇది మీ మొదటి సినిమా కదా.. ఈ అనుభవం ఎలా ఉంది?**

చాలా ఆనందంగా ఉంది.. తొలి సినిమానే ఇంతగ్రాండ్ స్కిల్స్‌లో చేయటం, సంక్రాంతి రావటం సంతోషంగా ఉందన్నారు.. సోసియో ఫాంటసీ ఎలిమెంట్స్‌తో ఉంటుందనాననరు.. సూపర్ హీరో జానర్ మూవీ ఆంజనేయస్వామి చిరంజీవి, ఆయన ఇప్పటికీ హిమాలయాల్లో తపస్సు చేస్తూ ఉన్నారని మనన నమ్ముతామని,హనుమాన్ మన రియల్, యూనివర్సల్ సూపర్ హీరో ఆంజనేయ స్వామిని ఎలా చూద్దామని అనుకుంటారో ఈసినిమా చూసి బయటికి వచ్చినపుడు అది ఫుల్‌ఫిల్

# 'హను-మాన్' అత్యద్భుతంగా ఉంటుంది..



అవుతుందనాననరు. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా ఆనందంగా ఉంటారన్నారు.

**హనుమాన్ ముందు అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువైయిందని విన్నాం?**

అవును.. ఐదారు రెట్లు పెరిగింది.

**ఇంత నమ్మకాన్ని ఇచ్చిన కంటెంట్ ఏంటి?**

దర్శకుడు విజన్,,. ఈకథ చెప్పినపుడే గ్లోబల్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది.. మార్వెల్ డిసిలా మన ఇండియన్ సినిమాకు ఒక ఫ్రాంచైజీ లేదు. అలా మనకీ ఒక ఫ్రాంచైజీ ఉండాలని హనుమాన్ చేశాం... ఇంతింతై అన్నట్టుగా ఇది పెద్దది అవుతుందనే నమ్మకంతో చేశాం.. మా నమ్మకాన్ని నిజం చేస్తూ బిజినెస్ అద్భుతంగా జరిగింది

**హనుమాన్ గ్లోబల్ సక్సెస్ అయ్యే చిత్రమని మీకు ఎపుడు అన్పించింది?**

టీజర్ విడుదలైన తర్వాత మంచి స్పందన వచ్చింది. ఒక్క నెగెటివ్ కామెంట్ కూడ రాలేదు.. ఈ డిజిటల్ యుగంలో ఇలాంటి ఫీట్ సాధించటం చాలా అరుదు..అపుడే ఇది గ్లోబల్ విజయం సాధిస్తుందనే నమ్మకం కలిగింది.. ఈసినిమా కంటెంట్‌కు కావాల్సిన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూర్చాలని నిర్ణయించుకున్నాం.

**ఈచిత్రం ఎలా ఉండబోతోంది?**

హనుమాన్ ట్రైలర్ అందరికీ అద్భుతంగా అన్పించింది.. ట్రైలర్ అంటే పదిరెట్లు అద్భుతంగా ఉం టుంది సినిమా... వందశాతం ప్రేక్షకులకు నచ్చుతుంది.

**మీ కొత్త ప్రాజెక్టులు?**

మా బ్యానర్ నుంచి ఫిబ్రవరిలో మల్టిపుల్ సర్‌ప్రైజింగ్ అనౌన్స్‌మెంట్స్ ఉంటాయి.

# పాకశాస్త్ర ప్రావీణ్యానికి గుర్తింపుగా..



కొంతమంది మహిళలు ఇంటి కోసం కెరీర్‌ను త్యాగం చేస్తుంటారు. మరికొందరు వృత్తి ఉద్యోగాల్లో పడిపోయి ఇంటికి తగిన సమయం కేటాయించలేకపోతారు. అయితే ఈ రెండింట్లో దేన్నీ త్యాగం చేయడానికి ఇష్టపడని వారూ కొందరుంటారు. కెరీర్ దారి కెరీర్‌దే.. ఇల్లు-పిల్లల బాధ్యతా ముఖ్యమే అంటారు. కశ్మీర్ లోయకు చెందిన డాక్టర్ రుక్సార్ సాఖిబ్ ఖాద్రి కూడా ఇదే మాట చెబుతున్నారు. ఆసక్తితో, పిల్లలకూ తగిన సమయం కేటాయించవచ్చన్న ఉద్దేశంతో ఉద్యోగానికి బదులు వ్యాపారానికి ప్రాధాన్యమిచ్చారామె. ఓ ఫుడ్ వెంచర్ ప్రారంభించి కశ్మీర్ రుచుల్ని సరికొత్తగా ఆహార ప్రియులకు చేరువ చేస్తూ అనతికాలంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న రుక్సార్. ఇప్పుడు 'మాస్టర్ చెఫ్ ఇండియా' రియాల్టీ షోలోనూ దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన తొలి కశ్మీరీ మహిళగా ఘనత సాధించిన ఆమె.. అమ్మగా, వ్యాపారవేతగా బిజీగా ఉన్న రుక్సార్ ప్రయాణం మాస్టర్ చెఫ్ దాకా ఎలా సాగిందో తెలుసుకుందాం రండి..

కశ్మీర్ పుల్వామాలోని పామ్‌పోర్ అనే ప్రాంతంలో పుట్టి పెరిగింది రుక్సార్. ఆహారంపై మక్కువతో తనను తాను ఫుడ్ లవర్‌గా పరిచయం చేసుకునే ఆమె.. ఇంట్లో ఖాళీ సమయాల్లో విభిన్న రకాల వంటకాలు తయారుచేసేది. అంతేకాదు. వివిధ రకాల వంటకాలు, వాటి తయారీ, ప్రిజర్వేటివ్స్ ఉపయోగించకుండా సహజసిద్ధంగానే వాటిని నిల్వ చేసే పద్ధతులు. తదితర విషయాల గురించి ఎక్కువగా తెలుసుకోవడానికి ఆసక్తి చూపేది. ఇలా ఆహారంపై ఆమెకున్న అమితాసక్తితోనే ఫుడ్ టెక్నాలజీలో పిహెచ్‌డి పూర్తి చేసింది రుక్సార్.

**రుచికే కాదు.. శుచికీ ప్రాధాన్యం....** శీతలీకరించిన ఆహార పదార్థాల్ని అందించే వేదిక ఇది. ఈ క్రమంలో మాంసాహారంతో చేసిన స్నాక్స్, బేకింగ్ పదార్థాలు.. ఇలా ప్రతిదీ విభిన్న రుచుల్లో ఆరోగ్యకరంగా మార్కెట్లోకి తీసుకొస్తున్నారు రుక్సార్. ఉద్యోగం చేస్తే నేనొక్కదాన్నే లాభపడతాను. అదే వ్యాపారం ప్రారంభిస్తే మరికొందరికి ఉపాధి కల్పించచ్చు. పైగా ఎదిగే పిల్లలకు తల్లి అవసరం చాలానే ఉంటుంది. కాబట్టి ఇటు బిజినెస్ పనులు చేసుకుంటూనే.. అటు పిల్లల్నీ చూసుకోవచ్చనిపించింది. అందుకే ప్రభుత్వోద్యోగం చేసే అవకాశం వచ్చినా దాన్ని వదులుకున్నా. ఇక మార్కెట్లో ఫ్రోజెన్ ఫుడ్స్ చాలానే ఉన్నాయి. అయితే వాటిలోనూ కృత్రిమ ప్రిజర్వేటివ్స్ కలిపినవి, కల్తీ ఉన్నవే ఎక్కువగా దొరుకుతున్నాయి. అందుకే వీటికి భిన్నంగా పూర్తి ఆరోగ్యకరంగా, సహజసిద్ధమైన ప్రిజర్వేటివ్స్ కలిపి తయారుచేసిన ఫ్రోజెన్ ఫుడ్స్‌నే మార్కెట్లోకి తీసుకొస్తున్నా. కశ్మీర్‌లో ప్రాచుర్యం పొందిన రుచులకు ప్రాధాన్యమిస్తున్నా. ప్రస్తుతం మా వద్ద.. చికెన్ కీమా సమోసా, కలరీ ఛీజ్ సమోసా, చికెన్ పాప్‌కార్న్, చికెన్ స్ట్రిప్స్, చికెన్ స్ప్రింగ్ రోల్స్.. ఇలా వెరైటీ మాంసాహార స్నాక్స్, శాకాహార స్నాక్స్, ఇతర బేకింగ్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయి. ఆయా పదార్థాల్ని బట్టి ఎన్ని రోజుల వరకు వాటిని ఉపయోగించచ్చో లేబుల్‌పై తినడానికి సిద్ధంగా ఉఆంక్షన్న ఇలాంటి పదార్థాలు స్కూలుకెళ్లే పిల్లలకు, ఉద్యోగాలు చేసే మహిళలకు.. ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. అందుకే మా ఉత్పత్తుల్ని చాలామంది మహిళలు/అమ్మలు ఆదరిస్తున్నారు. అంటున్నారీ ఫుడ్ లవర్.



**'మాస్టర్ చెఫ్' టైటిల్ వేటలో..** ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా తన ఉత్పత్తుల్ని విక్రయిస్తోన్న రుక్సార్. త్వరలోనే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికం పైకీ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు. అయితే తన పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని మరింతమందికి చేరువ చేసే అరుదైన అవకాశాన్ని 'మాస్టర్ చెఫ్ ఇండియా' రియాల్టీ షో ఆమెకు అందించింది. ప్రముఖ రియాల్టీ షోకు ఎంపికైన తొలి కశ్మీరీ మహిళగా గుర్తింపు పొందిన ఆమె.. తాజాగా టాప్-12లో చోటు దక్కించుకుంది.



ఆంక్షలు కట్టుబాట్ల కారణంగా మా ప్రాంతంలో చాలామంది అమ్మాయిలు ఆసక్తి ఉన్నా ఇలాంటి కార్యక్రమాల్లో పోటీల్లో పాల్గొనలేకపోతున్నారు. ఈ మూసధోరణుల్ని బద్దలు కొడుతూ ధైర్యంగా అడుగు ముందుకు వేయాలి. అప్పుడే మన శక్తి సామర్థ్యాలేంటో బయటపడతాయి. ఇలాంటి ఔత్సాహిక యువతీ యువకుల్ని ప్రోత్సహించడానికే భవిష్యత్తులో ఓ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాలనుకుంటున్నా. పాకశాస్త్రంతో ముందుకెళ్లగలుగుతారు. అంటూ తనలోని సామాజిక స్పృహ చాటుకుంది రుక్సార్. ఇలా తన పాకశాస్త్ర ప్రావీణ్యానికి గుర్తింపుగా పలు అవార్డులు-రివార్డులూ ఆమె సొంతమయ్యాయి. ❑

# 20వ పాశురం

**'ముప్పత్తుమూవర్ అమరర్కుమున్ శెస్టు,**
**కప్పమ్ తవిర్కుమ్ కలియే ! తుయిలెళాయ్,**
**శెప్పముడైయాయ్! తిఱలుడై యాయ్! శెత్తార్కు**
**వెప్పం కొడుక్కుమ్ విమలా! తుయిలెళాయ్**
**శెప్పన్న మెన్ములైచ్చెవ్వాయ్ చ్చిఱు మరుఙ్గుల్**
**నప్పిన్నైనఙ్గాయ్! తిరువే! తుయిలెళాయ్**
**ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై**
**ఇప్పోతే యెమ్మై నీరాట్టేలో రెమ్బువాయ్**



## తిరుప్పావై

**భావం:** ముప్పది మూడుకోట్ల దేవతలకు ఆపద వచ్చునేమోయని, వారి భయమును పోగొట్టు టకై శత్రువులను భయపెట్టువాడు, మనోవ క్కాయ కర్మలచేత ఆశ్రితశత్రువులకు భయ జ్వరము కలిగించువాడు. బలము గలవాడు అయిన ఓ కృష్ణా మేల్కొనుము' 'బంగారు చెండులవంటి మరియు సుకుమారమైన స్థనసౌందర్యముకల ఎర్రని పెదవులుకల సన్నని నడుము కల లక్ష్మీసంపన్నురాలా! నీలా! నిద్ర మేల్కొని నడిచిరావమ్మా! విసనకర్ర మరియు అద్దము ఇవ్వవ్మా! నీ వల్లభుని మాతో స్నామాడుటకు ఒప్పించవమ్మా!' అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు.

**ఫలం :** అన్యోన్నదాంపత్యం. ❑

# వెచ్చదనాన్నిచ్చే గింజలు !



చలి వల్ల మనకు చాలా బద్ధకంగా ఉంటుంది. ఏమీ తినాలనిపించదు. వెచ్చగా దుప్పటి కప్పుకొని అలా ఉండిపోతే చాలనిపిస్తుంది కదూ! ఇలాగైతే రోజూ గడవదు. అనారోగ్యాలూ పలకరిస్తాయి. ఈ గింజలు తినండి. వెచ్చదనంతోపాటు ఒంటికి చురుకుదనాన్నీ ఇస్తాయి.

**వాల్‌నట్స్ :** యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఒంట్లో చురుకుదనాన్ని పెంచడమే కాదు. చర్మానికి తగిన తేమ, మెరుపునీ ఇస్తాయి. మెదడు పని తీరునీ మెరుగు పరుస్తాయి.

**వేరు శనగ..** ప్రొటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు పుష్కలంగా ఉండి తక్షణ, దీర్ఘకాలిక శక్తినిచ్చి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయి. వీటిని రోజుకి ఒక గుప్పెడు, లేదా బెల్లంతో కలిపి తీసుకున్నా ఐరన్ లోపాన్ని నివారించవచ్చు. అమ్మాయిలకి ఈ కాలం నెలసరి సమయంలో అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. వీటిని దూరం చేయాలన్నా పల్లీలు మంచి పరిష్కారం.

**జీడిపప్పు..** గ్రేవీలు, స్వీట్లకు రుచి రావాలంటే ఇవి తప్పనిసరి కదూ! అధిక కొవ్వు అని చాలామంది పక్కన పడేస్తారు. కానీ వీటిల్లోని ఫ్యాటీ యాసిడ్లు చెడు కొవ్వులను తగ్గిస్తాయి.

**బాదం, గుమ్మడి ..** బాదంలో మెగ్నీషియం, విటమిన్ ఇ.. గుమ్మడిలో క్యాల్షియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధకతనుపెంచుతాయి. రక్తప్రసరణ బాగా జరిగేలా చేసి శరీరానికి వెచ్చదనాన్నిస్తాయి.❑

# స్వెట్టర్ల జాగ్రత్తలు



చలికాలంలో మొదలైంది రాత్రి చల్లగా ఉంటుంది. చలికాలం కాకపోయినా వాతావరణం చలిగా అనిపిస్తే పిల్లలకు స్వెట్లర్లను వేస్తాం. జ్వరం, జలుబు వంటి అంటురోగాలకు దూరంగా ఉండేందుకు ముందుజాగ్రత్తల్ని పాటిస్తాం. ఇలా స్వెట్టర్లను వాడుతున్నప్పుడు ఒకటి ఉతికినపుడు మరొకటి వేయవచ్చు. మామూలు బట్టలు ఉతికినట్లు స్వెట్టర్లను ఉతికితే పనికిరాకుండా పోయే అవకాశం ఉంది. వాటినెలా ఉతకాలో, మరో సంవత్సరానికి ఎలా భద్రపరచుకోవాలో తెలుసుకుందాం.

◆ డిటర్జెంట్లు అసలు వాడకూడదు. గోరువెచ్చని నీటిలో కొంచెం సేపు ఉంచి మామూలు సోపుతో సున్నితంగా పైన ఉండే ఊలుకు ఏమాత్రం దెబ్బ తగలకుండా బ్రష్ చేయాలి. ◆ బాగా వేడినీటిని వాడకూడదు. సోపు పూర్తిగా పోయేవరకు నీటిలో జాడించాలే గానీ పిండకూడదు.



◆ ఉతికిన తర్వాత హేంగర్‌కు తగిలించి ఆర వేయాలి. అంతేగాని క్లిప్పులకు పెట్టి వేలాడ దీయ కూడదు. ◆ ఎక్కువ సమయం ఎండలో ఆరవేయ కూడదు. రంగుపోయే అవకాశం ఉంది.

◆ ఇస్త్రీ చేసేట ప్పుడు స్వెట్టర్‌పైన కాగితంగాని లేదా (వేరుచేసిన) వస్త్రంగాని ఇస్త్రీ చేసుకోవాలి. స్వెట్టర్లను రగ్గులను లాండ్రీకి వేయడం కంటే సొంతంగా ఇంట్లో ఉతుక్కోవడం స్వెటర్ల మన్నిక విషయంలో ఎంతైనా అవసరం. ❑

# టొమాటో ఉప్మా

**కావల్సినవి :** బొంబాయి రవ్వ - ఒక కప్పు, టొమాటో ముక్కలు - పావు కప్పు, క్యారట్ తరుగు-పావు కప్పు, ఉల్లిపా తరుగు-అరకప్పు, బఠాణీ-అరకప్పు (నానబెట్టుకోవాలి), పచ్చిమిర్చి-1, అల్లం తరుగు-కొద్దిగా, కరివేపాకు-ఒకరెబ్బ, కొత్తిమీర తరుగు -కొద్దిగా, జీడి పప్పు-గుప్పెడు (నేతిలో వేయించాలి), ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర-1 టీ స్పూన్ చొప్పున, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి -సరిపడా, నీళ్లు-3 కప్పులు.



**తయారీ విధానమిలా:** ముందుగా చిన్న సెగ మీద.. రవ్వను నేతిలో దోరగా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. అనంతరం అదే కళాయిలో టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని.. తాలింపు సామాన్లు వేసుకుని ఆ వెనుకే ఉల్లిపాయ ముక్కలూ వేసి వేయించుకోవాలి. అనంతరం టొమాటో ముక్కలు, కార్యట్ తరుగు, ఆ తర్వాత బఠాణీలు వేసి మగ్గనివ్వాలి. కరివేపాకు వేసుకుని వేగిన తర్వాత పసుపు వేసుకుని మరోసారి గరిటెతో తిప్పాలి. క్యారట్ ముక్క 80 శాతం ఉడికిన తర్వాత నీళ్లు పోసుకుని.. ఎసరు మరగనివ్వాలి. అనంతరం రవ్వ వేసుకుంటూ ఉండలు కాకుండా గరిటెతో తిప్పుతూ ఉండాలి. దగ్గరపడే సమయంలో కొత్తిమీర తురుము, జీడిపప్పు, మిగిలిన నెయ్యి వేసుకుని బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ❑

# మనసు విప్పి మాట్లాడండి..

మనసు విప్పి మాట్లాడండి.. ఈ తరానికి ఓపిక తక్కువ. చాలామంది పెద్దవాళ్లు అనే మాటే ఇది. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఆలుమగలిద్దరూ పనిచేయక తప్పని పరిస్థితి. ఆ ఒత్తిళ్లు, అసమానాలు ఇంటిదాకా రావడం ఒకెత్తయితే. ఇద్దరి మధ్యా అన్యోన్యత తగ్గడంతో కారణం. కొనసాగిస్తే.. పిల్లలపైనా ప్రభావం పడదూ? అలా జరగొద్దంటే..

❖. ఎడతెరిపిలేని పనులతో ఒత్తిడి, ఆందోళన వేధిస్తున్నప్పుడు ఆత్మీయుల పలకరింపు చాలా బాగుంటుంది కదూ! పెదాలపై చిరునవ్వు పూయించడమే కాదు. మనసు భారాన్నీ తగ్గించేస్తుంది. ఆఫీసులో ఏమాత్రం విరామ దొరికినా భాగస్వామికి ఓ మెసేజ్ పెట్టండి. తిన్నావా అన్న ప్రశ్న. పోనీ ఒక స్మైలీ చిన్నదేకానీ. మనసుల్ని దగ్గర చేస్తుంది. ఎంతసేపూ నేనే పెట్టాలా అన్న పోటీ వద్దు. మీవంతుగా పెడుతూ వెళ్లండి. అటు నుంచీ పలకరింపు ప్రారంభమవుతుంది.

❖ శ్రీవారూ.. మీకు ఒక్క బాధ్యతే! దానికే తలనొప్పి వస్తోందంటే.. ఇల్లు, పిల్లలు.. ఆఫీసు పనులనూ చూసుకుంటున్న ఇల్లాలి సంగతేంటి? చిన్న చిన్న పనులు అందుకోండి. తను ధరించిన దుస్తులు, వంట.. ఇలా ఏది బాగున్నా.. చిన్న మెచ్చుకోలు ఇవ్వండి. ఆ గుర్తింపు చాలరూ.. ఆమెకు మీపై ప్రేమ పొంగడానికి?

❖ ఇద్దరూ ఉద్యోగస్తులైతే వచ్చామా.. వేళకింత తిన్నామా అన్నదాంతోనే సరిపోతుంది. ఇక కబుర్లు చెప్పుకోవడానికి సమయమేది? ఇది కూడా దూరానికి కారణమే. రోజూ కలిసి భోజనం చేయడం.. వారంలో ఒకరోజు భాగస్వామికే అని పెట్టుకోవడం చేయండి. మరీఅత్యవసరం అయితే తప్ప నియమాలను విస్మరించొద్దు. అప్పుడు అన్యోన్యత పెరుగుతుంది.

❖ నేనే కష్టపడుతున్నా అనుకోవడంలో తప్పు లేదు. కానీ ఎదుటివారి జీతం తక్కువనో సామర్థ్యాన్ని తక్కువ అంచనా వేయడమో చేస్తేనే ఇద్దరి మధ్యా దూరం తెలియకుండానే



పెరుగుతుంది. ఆందోళనతో ఉన్నప్పుడు సాయం చేయండి. నేనున్నా అంటూ భరోసా ఇవ్వండి. కోపంలో ఏమైనా అన్నా మీరూ తిరిగి అనాలనుకోవద్దు. ఆ క్షణం మౌనంగా ఉన్నా చాలు. తర్వాత వాళ్లే కారణం చెబుతారు. లేదంటే మీరే తెలుసుకొని తోచిన సలహాను ఇవ్వండి. ఇది వారికి మనో ధైర్యాన్నిస్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తనకంటూ ఒకరున్నారన్న ఆలోచన కొత్త శక్తినిస్తుంది. ఏ నిర్ణయమైనా ఉమ్మడిగా తీసుకుంటూ ఒకరికొకరు అండగా నిలుస్తూ సాగండి చిన్న చిన్న అలకలే కానీ.. విభేదాలకు తావుండదు. ఇక అసహనాలు, కొట్లాటలకు ఆస్కారమేది? ❑

# మెడను మెరిపిద్దాం !

వాతావరణ కాలుష్యం, సరైన శ్రద్ధ చూపించకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యాలతో మెడ చుట్టూ నల్లగా మారుతుంది. దీనికి ఈ ఇంటి చిట్కాలు కొంతవరకూ పరిష్కారం చూపిస్తాయి.



మెడ చుట్టూ ఉండే చర్మాన్ని మెరిపించేందుకు బేకింగ్ సోడా వాడొచ్చు. ఇది స్కిన్ క్లెన్సర్‌గా పని చేస్తుంది. ఇందుకోసం మూడు చెంచాల బేకింగ్ సోడాలో కొన్ని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని మెడకు రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడిగేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తే క్రమంగా సమస్య అదుపులోకి వస్తుంది.

◆ చర్మంలో పిహెచ్ స్థాయులు తక్కువగా ఉన్నా ఇలా నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు రెండు చెంచాల ఆపిల్ సిడార్ వెనిగర్‌కు కొన్ని నీళ్లు కలిపి మెడ చుట్టూ రాసుకోవాలి. ఆపై అరగంట ఆరనిచ్చి చల్లటి నీళ్లతో కడిగేయాలి. ఇది చర్మంపైనున్న మృతకణాలను, నలుపు ఛాయానూ దూరం చేసి సహజ కాంతిని తెచ్చిపెడుతుంది.

◆ పావుకప్పు బంగాళదుంప రసాన్ని సమస్య ఉన్న చోట రాసి ఆరనివ్వాలి. ఓ ఇరవై నిమిషాలు ఆగి గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఈ దుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అక్కడి నలుపు క్రమంగా పోతుంది. ❑

# ముత్యాల ముగ్గు



16 చుక్కలు
2 వరుసలు
ఇటు అటే వదిలి
2 వరకు



- సింధూషా
కె.ఆర్.ఆర్.హిల్స్
హైద్రాబాద్



11-6
మధ్య చుక్క



జాస్తి. భాగ్యలక్ష్మి
జయపురం
కృష్ణా జిల్లా

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com




# 92 యేళ్ల రికార్డ్ బద్దలు..

## ఆసీస్‌తో రెండో టెస్టు విజయం సిరీస్ సమంచేసిన భారత్

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండోటెస్ట్‌లో టీమిండియా ఘనవిజయం సాధించింది. 79 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 12 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసి సునాయాస విజయాన్ని అందుకుంది. ఒకటిన్నరరోజులోనే ముగిసిన ఈ మ్యాచ్ సరికొత్తరికార్డును నమోదుచేసింది. టెస్ట్‌క్రికెట్ చరిత్రలోనే అతి తక్కువ ఓవర్లలో ఫలితం తేలిన మ్యాచ్‌గా భారత్ వర్సెస్ సౌతాఫ్రికా రెండోటెస్ట్‌లోనిలిచింది. 107 ఓవర్లలోనే ఈమ్యాచ్ ఫలితం తేలింది. అతి తక్కువ బంతులు బౌలింగ్‌చేసిన టెస్ట్‌మ్యాచ్‌గా చరిత్రకెకినకంది. ఈక్రమంలో 92 ఏళ్లరికార్డును ఈమ్యాచ్‌బ్రేక్‌చేసింది. 1932 మెల్‌బోర్న్ వేదికగా ఆసీస్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్ 656 బంతుల్లోనేముగిసింది.

ఇప్పటివరకూ అదే రికార్డుగా ఉంటే తాజాగా భారత్ వర్సెస్ ప్రొటీస్ మ్యాచ్ ఆరికార్డుబ్రేక్‌చేసింది. మ్యాచ్ ఫలితం 642 బంతుల్లోనే తేలింది. 1935లోఒ వెస్టిండీస్ వర్సెస్ ఇంగ్లండ్‌బ్రిడ్జ్‌టౌన్‌లో 672 పరుగులతో మ్యాచ్ నడిచింది. 1888లో మాంచెస్టర్‌లోజరిగిన ఇంగ్లండ్‌వర్సెస్ ఆసీస్ మానయచ్ 788 బంతుల్లో ఫలితం తేలింది. 1888లోనే లార్డ్స్‌మైదానంలో ఇంగ్లండ్‌వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్ 792 బంతుల్లో ఫలితం తేలింది.

ఒకటిన్నరరోజులోనే ముగిసిన ఈ మానయచ్‌లో టాస్ గెలిచి ముందు బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 23.2 ఓవర్లలో 55పరుగులకే కుప్పలకూలింది. మహనమద్‌సిరాజ్ ఆరువికెట్లు తీసాడు. జస్‌ప్రీత్‌బుమ్రా రెండు, ముకేష్‌కుమార్ రెండు చొప్పున వికెట్లు తీసారు. ఆతర్వాత టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులకు కుప్పకూలింది. ఒదశలో 153/4తో పటిష్టంగా కనిపించిన టీమిండియా ఆ తర్వాత 11 బంతుల వనయవధిలో ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరువికెట్లు నష్టపోయింది. భారత బ్యాటర్లలో విరాట్‌కోహ్లీ 59 బంతుల్లో ఆరుఫోర్లు సిక్స్‌తో 46, శుభ్‌మన్‌గిల్ 55 బంతుల్లో ఐదుఫోర్లతో 36, రోహిత్‌శర్మ 50 బంతుల్లో ఏడుఫోర్లతో 39 పరుగులుచేసి రాణించారు. సఫారీ బౌలర్లలో రబాడా 38 పరుగులిచ్చి మూడు, లుంగి ఎంగిడి 30 పరుగులిచ్చి మూడు, సండ్రే బర్గర్ 42 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించారు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లతో 36.5 ఓవర్లలో 176 పరుగులకు కుప్పకూలింది. జస్‌ప్రీత్ బుమ్రా 61 పరుగులిచ్చి ఆరువికెట్లుతో సఫారీ పతనం శాసించాడు. ఎయిడెన్ మార్‌క్రమ్ 103 బంతుల్లో 17 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 106 పరుగులుచేసాడు.మిగిలిన వారంతా దారుణంగా విఫలం అయ్యారు. భారత బౌలర్లలో బుమ్రాకు తోడుగా ముకేష్‌కుమార్ రెండు వికెట్లు తీస్తే సిరాజ్, ప్రసిద్‌కృష్ణ తలోవికెట్‌తీసారు. 98 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ప్రారంభించిన దక్షిణాఫ్రికా మార్క్‌రమ్ సెంచరీతో 78 పరుగులుమాత్రమే అదనంగాచేసింది. దాంతో టీమిండియా ముందు 79 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదయింది. పూర్తిగా పేస్‌కు అనుకూలించేపిచ్‌ను రెడీచేసి దక్షిణాఫ్రికా మూల్యం చెల్లించుకుంది.




# టి20 ప్రపంచకప్‌లో మరోసారి ఉత్కంఠగా దాయాదుల పోరు

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ మరో ఆరునెలల్లో ప్రారంభం అవుతోంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ పొట్టికప్‌లో దాదాపు 20 జట్లు తలపడేందుకు సిద్ధం అవుతున్నాయి. అయితే అందరి దృష్టిమరోసారి దాయాదులపోరుపై ఉండటం సహజమే. ఇంకా అధికారికంగా షెడ్యూలు ఖరారుకాలేదు. కానీ క్రికెట్‌వర్గాల ప్రకారం భారత్ పాకిస్థాన్ జట్లమధ్య జూన్ తొమ్మిది మ్యాచ్‌జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. గ్రూప్‌స్టేజ్‌లో టీమిండియా మ్యాచ్‌లు జూన్‌ఐదున ప్రారంభం అవుతాయి. మిగతా నాలుగు జట్లతో యుఎస్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఒకవేళ టీమిండియా సూపర్8 దశకు చేరుకున్నాక. జూన్ 20నుంచి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఈ స్టేజ్‌లోమాత్రం టీమిండియా మ్యాచ్‌లు వెస్టిండీస్‌లోనే జరుగుతాయని సమాచారం. జూన్ 29న ఫైనల్‌మ్యాచ్ బార్బడోస్ వేదికగాజరగనుందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. పొట్టికప్‌లో రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లీకూడా ఆడతారనే ఊహాగానాలు వస్తున్నాయి. కానీ సుమారు సంవత్సరంనుంచి వీరిదనదరూ టి20ల్లో పాల్గొనలేదు. ఐపిఎల్‌లోప్రదర్శన ఆధారంగా టీమిండియా ఎంపిక ఉంటుందని బిసిసిఐ వర్గాలు చెప్పాయి. ఐర్లాండ్‌తోన్యూయార్క్‌వేదికగా జూన్ ఐదున పాకిస్థాన్‌తో న్యూయార్క్‌లోనే జూఐన్‌తొమినమదిన,యుఎస్‌ఎతో న్యూయార్క్‌వేదికగా జూన్12న, కెనడాతో ఫ్లోరిడా వేదికగా జూన్15న మ్యాచ్‌లు జరుగుతాయని అంచనాలు జోరుగా ఉన్నాయి.

# మరోసారి రూల్స్‌మార్చిన ఐసిసి

**దుబాయి:** క్రికెట్‌ను ఎప్పటికప్పుడు మరింత ఆసక్తిగా మార్చేందుకు ఐసిసి నిబంధనలను తరచూ సమీక్షిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ జట్లకు సమాన అవకాశాలు ఉండేలా అవసరమైతే రూల్స్ మారుస్తోంది. ఇపుడు మరోసారి అలాంటిరూల్ తెచినచంది. ఇప్పటికే అమలులోకి వచ్చినట్లు చెపుతున్న ఆరూల్‌ప్రకారం ఫీల్డింగ్ జట్టు స్టంపింగ్‌కోసం అప్పీలుచేసినపుడు స్టంప్‌ఔట్‌కోసం మాత్రమే చెక్‌చేసానతరు. గతంలో స్టంపౌట్‌కోసం ఫీల్‌నడ అంపైర్ థర్‌నడ అంపైర్‌కు రిఫర్‌చేసినపుడు స్టంపింగ్‌తోపాటు క్యాచ్‌నూ చెక్‌చేసి ఫలితంఇస్తారు. ఇలాచేయడం వల్ల డిఆర్‌ఎస్‌ను తీసుకోకుండా ఫీల్డింగ్‌జట్టు లబ్ధిపొందుతుందనే విమర్శలు వచానచయి. అందుకే ఐసిసి ఇపుడు కొత్తనిబంధనను తెచ్చింది. ఒకవేళ క్యాచ్‌మీతద ఏదైనా అనుమానం ఉంటే డిఆర్‌ఎస్ తీసుకోవాల్సి ఉంటుంది. కంకషన్ నిబందనలో కూడా మార్పులు తెచ్చింది. ఏ ఆటగాడి ప్లేస్‌లో అయినా కంకషన్ ప్లేయర్‌వసేనత నేరుగా బౌలింగ్ లేదా బ్యాటింగ్‌చేసే ఛాన్స్ ఉంది. ఇకపై కంకషన్‌కు గురయిన ఆటగాడు మ్యాచ్‌లో బౌలింగ్‌నుంచి నిషేధానికి గురైతే సబ్‌స్టిటూనయట్‌గా వచ్చే వ్యక్తికి బౌలింగ్‌చేసే ఛాన్స్ ఉండదు. ఇక ఫుట్‌బాల్‌నోబాల్‌ను థర్డ్ అంపైర్ ఇస్తున్నాడు. ఇకనుంచి దానితోపాటు అన్నిరకాల ఫుట్‌కు సంబంధించిన నోబాల్స్‌ను థర్డ్ అంపైర్‌చెక్‌చేసి ఇవ్వాలి. రిటర్న్‌క్రీజ్‌ను టచ్‌చేసి బౌలింగ్‌చేసినా దానిని నోబాల్‌గాప్రకటించాలి. మైదానంలో గాయపడిన ఆటగాడికి వెంటనే వైద్యసాయం అందిస్తారు. అయితే ఇకనుంచి టైమ్ లిమిట్ ఉంటుంది. వైద్యసాయమంకోసం నాలుగునిమిషాలవరకూ సమయం కేటాయిస్తూ ఐసిసి నిర్ణయం తీసుకుంది.




## ఈ విజయంలో పేసర్లదే క్రెడిట్: రోహిత్

**కేప్‌టౌన్:** రెండుటెస్ట్‌సిరీస్‌లను సమం చేయడంలో పేసర్లదేఅ క్రెడిట్ అని కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. రెండో టెస్ట్‌మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను సమంచేసిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌ల అసాధారణ తీరుతో విజయం సాధించామని ఈ విజయం గొప్ప అనుభూతినిచ్చిందని, సెంచూరియన్ టెస్ట్ ఓటమి అనంతరం తప్పిదాలనుంచి మేం పాఠాలు నేర్చుకున్నామని, ఈమ్యాచ్‌లో సమిష్టి ప్రదర్శనచేసామన్నాడు. పిచ్ బ్యాటింగ్‌కుప్రతికూలంగా ఉన్నా సరేన ప్రదేశంలో బంతులు వేయడం చాలాముఖ్యమని, మాప్రణాళికలకు తగ్గట్లు మాబౌలర్లు మంచి ఫలితం అందించారని, బ్యాటింగ్‌లోకూడా మంచి ప్రదర్శనచేసామన్నారు. 100 పరుగుల ఆధిక్యం సాధించాలన్న లక్ష్యంతోనే బ్యాటింగ్‌చేసామని, ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరు వికెట్లు కోల్పోవడం మాత్రం ఆమోదయోగ్యం కాదని అయితే ఈమ్యాచ్ త్వరగా ముగుస్తున్నదనికూడా మాకు ముందే తెలుసునన్నాడు. సిరాజ్ అసాధారణ తీరుచూపించాడని, అరుదుగా మాత్రమే ఇలాంటిప్రదర్శనలు ఉంటాయమని ఈగెలుపు క్రెడిట్ బుమ్రా, సిరాజ్, ముకేష్; ప్రసిద్‌కృష్ణలదేనని అన్నాడు.

# తొలి ఇన్నింగ్స్ చావుదెబ్బతీసింది

## సౌతాఫ్రికా కెప్టెన్ డీన్ ఎల్గార్




**కేప్‌టౌన్:** తన కెరీర్‌లో చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడిన కెప్టెన్ డీన్ ఎల్గార్ మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ తొలి ఇన్నింగ్స్‌లో చావుదెబ్బ తినడం మా విజయావకాశాలను దెబ్బతీసిందని మార్‌క్రమ్ చిరస్మరణీయ శతకంతో తిరిగి మమ్మల్ని మ్యాచ్‌లోకి తెచ్చాడన్నాడు. భారత పేసర్లు పరిస్థితులు సద్వినియోగంచేసుకుని అద్భుతంగా బౌలింగ్‌చేసారు. ఈ ఓటమిని జీర్ణించుకోవడం కాస్త కఠినమే. 2-0 తేడాతో సిరీస్‌ను గెలిచుంటే బాగుండేది. అయినా పర్లేదని గెలుపుకోసం మా వంతుపోరాటం చేసామన్నాడు.

మా కుర్రాళ్లప్రదర్శనపట్ల గర్వంగా ఉందని సిరీస్ ఆద్యంతం పేసర్లు బౌలింగ్‌చేసిన తీరు ఈమ్యాచ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో మార్‌క్రమ్ బ్యాటింగ్ చేసిన తీరు అతత్యద్భుతమని అన్నాడు. ఈ పిచ్‌పై ఫలితం అందరి ఊహలకు విరుద్ధంగా వచినచందని, దురదృష్టవశాత్తూమేమే బాధితులమయ్యామని ఈ ఫలితం ఒగుణపాఠం లాంటిది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకోవడంపై స్పందిస్తూ రోహిత్‌శర్మ సైతం అదేపనిచేసేవాడన్నాడు. అంతిమంగా చూస్తే తొలిరోజు తొలిసెషనే మాకొంపముంచిందని ఎల్గర్ అన్నాడు.

# తొమ్మిది వికెట్ల తేడాతో అఫ్ఘాన్ ఓటమి

## జోహాన్స్‌బర్గ్‌లో చెలరేగిని అండర్19 టీమిండియా

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలోజరుగుతున్న అండర్19 ముక్కోణపు సిరీస్‌లో యువభారత జట్టు చెలరేగిపోయింది. ఈసిరీస్‌లో ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా జట్లను మట్టికరిపించిన భారత్ తాజాగా ఆఫ్ఘనిస్తాన్‌ను మరోసారి చిత్తుచేసింది. ఈరోజుజరిగిన మ్యాచ్‌లో భారత అండర్19 జట్టు ఆఫ్ఘనిస్తాన్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘన్ నమన్ తివారీ 7-1-11-4 ప్రియాన్షుమోలియా 5-0-15-2, ఆరాధ్యశుక్లా 6-120-2, ధనుశ్‌గౌడ 8-2-23-2 ధాటికి 33 ఓవర్లలో 88 పరుగులకే చాపచుట్టేసింది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌లో ముగ్గురుడకౌట్లు కాగా నసీర్‌హాస్సన్31, సోహిల్‌ఖాన్ 21, రహీముల్లాజుర్మతై 11మాత్రమే రెండంకెల స్కోర్లుచేసారు. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనకు దిగినభారత్ ఆదర్శ్‌సింగ్ 52 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అర్ధసెంచరీతోరాణించాడు. 12.1 ఓవర్లలోనే వికెట్ కోల్పోయి టీమిండియా విజయాన్ని సాధించింది. మహజన్ 12 పరుగులకు ఔట్‌కాగా ముషీర్‌ఖాన్ 14 పరుగులతో అజేయంగా నిలిచాడు. అల్లాఘున్సర్‌కు మహజన్ వికెట్‌లభించింది. ఈ సిరీస్‌లో జనవరి ఆరోతేదీ జరిగే తదుపరిమ్యాచ్‌లో భారత్ దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. 8వ తేదీ దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, జనవరి 10న ఫైనల్ మ్యాచ్‌లు ఆడతాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 4:** దలాల్ స్ట్రీట్ మళ్లీ లాభాలతో కళకళలాడింది. గత రెండు సెషన్లలో వరుస నష్టాల నుంచి తేరుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయంగా ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది. కంపెనీల అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. చివరికి సెన్సెక్స్ 490.07 పాయింట్లు లాభంతో 71,847.57 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 141.26 పాయింట్లు పెరిగి 21,658.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.22 వద్ద నిలిచింది. రంగాల వారీగా రియాల్టీ సూచి అత్యధికంగా



6.6శాతం మేర పెరిగింది. విద్యుత్ రంగ సూచి 2 శాతం పెరిగింది. బ్యాంకు, కేపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, చమురు, గ్యాస్ రంగ సూచీలు 0.5-1 శాతం మేర పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, ఒఎన్‌జిసి, టాటా కన్స్యూమర్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. భారత్ పెట్రోలియం, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్, హీరోమోటార్స్ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి.

# ఇపిఎఫ్ఒ గడువు పొడిగింపు

**ముంబై, జనవరి 4:** అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ల ధ్రువీకరణకోసం ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) గడువును మరోసారి పొడిగించింది. పెన్షన్ కోసం ఉద్యోగులు సమర్పించిన లక్షలాది దరఖాస్తులు యాజమాన్యాల దగ్గర పెండింగ్ ఉండడంతో గడువు పొడిగించే ప్రతిపాదనను ఇపిఎఫ్ఒ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఆమోదించింది. అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ లేదా జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం దరఖాస్తులను సమర్పించడానికి ఇపిఎఫ్ఒ గతంలో ఆన్‌లైన్ సదుపాయాన్ని




అందుబాటులోకి తెచ్చింది. 2022 నవంబర్ 4 నాటి సుప్రీం కోర్టు ఆర్డర్‌కు అనుగుణంగా అర్హులైన పెన్షనర్లు/ సభ్యుల కోసం 2023 ఫిబ్రవరి 26న ఈ సదుపాయాన్ని ప్రారంభించింది. 2023 మే 3 వరకు మాత్రమే ఇది అందుబాటులోఉండగా ఉద్యోగుల అభ్యర్థన మేరకు గడువును మరో నాలుగు నెలలు అంటే 2023 జూన్ 26 వరకు పొడిగించింది. ఆ తర్వాత 2023 జులై 11 వరకు 15 రోజుల అవకాశం ఇచ్చింది. 2023 జులై 11 నాటికి ఆప్షన్/జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం పెన్షనర్ల నుంచి 17.49 లక్షల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారు పెన్షనర్లు వేతన వివరాలను అప్‌లోడ్ చేయడానికి వ్యవధిని పొడిగించాలని ఎంప్లాయర్స్ అండ్ ఎంప్లాయర్స్ అసోసియేషన్‌ల నుంచి అభ్యర్థనలు రావడంతో యజమానులకు వేతన వివరాలను ఆన్‌లైన్‌లో ఆ తర్వాత కూడా ఆప్షన్ ధ్రువీకరణ కోసం 3.6 లక్షల కంటే ఎక్కువ దరఖాస్తులు ప్రాసెసింగ్ కోసం యజమాన్యాల వద్ద ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో ఈ మిగిలిన దరఖాస్తులను ప్రాసెస్ చేయడం కోసం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ మరోసారి సమయాన్ని పొడిగించే ప్రతిపాదనను ఆమోదించింది. 2024 మే 31లోపు యాజమాన్యాలు తమ ఉద్యోగుల వేతన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

# ఇంధన ఛార్జీలను తొలగించిన ఇండిగో

**ముంబై, జనవరి 4:** విమానయాన సంస్థ ఇండిగో కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల నుంచి టిక్కెట్లపై వసూలు చేసే ఇంధన ఛార్జీలను తొలగించినట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇది తక్షణం జనవరి 4 నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలు పెరిగిన నేపథ్యంలో అక్టోబర్ 2023లో ఇంధన ఛార్జీలను విధించింది.




అయితే ఇటీవల ప్రభుత్వం ఎటిఎఫ్ ధరలను తగ్గించడంతో 'ఇంధన ఛార్జీ'ని తొలగించినట్లు తెలిపింది. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఇండిగో అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నటువంటి విమానయాన సంస్థ నిర్వహణ వ్యయంలో 40శాతం వరకు ఉండే ఎటిఎఫ్ ధరలు పెరగడంతో నిర్వహణ మరింత భారం అవడంతో ఇంధన ఛార్జీలను తీసుకొచ్చింది. అయితే ఇంధన ధరలను ప్రభుత్వం తగ్గించడం వల్ల ఎయిర్‌లైన్స్‌కు ఉపశమనం లభించినట్లయింది.

# పెట్రోడీజిల్‌పై ఆయిల్ కంపెనీలకు లాభాలు : ఖర్గే

**న్యూఢిల్లీ, జనవరి 4:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పట్లో తగ్గించేది లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం విదితమే. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ దోపిడీపై మాత్రం నియంత్రణ లేదని దుయ్యబట్టారు. కొంతకాలంగా ముడిచమురు ధరలు తగ్గినట్లు వచ్చిన వార్తా కథనాన్ని ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యం 'ఎక్స్'లో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నాయి. కానీ, కేంద్ర ప్రభుత్వ దోపిడీ మాత్రం ఆగడంలేదు. ధరలుతగ్గించే విషయంపై ఆయిల్ కంపెనీలతో చర్చలు జరపలేదని కేంద్రమంత్రులే చెబుతున్నారు. ఆయిల్ కంపెనీలు పెట్రోల్‌పై రూ.8 నుంచి రూ.10, డీజిల్‌పై రూ.3 నుంచి రూ.4లాభం పొందుతున్నాయి' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. 19 నెలల్లో క్రూడాయిల్ ధర 39 శాతం తగ్గిందని కూడా కొన్ని కథనాలు వెలువడ్డాయి.



ఇదిలా ఉండగా, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని, చమురు ధరల్లో స్థిరత్వం వచ్చే వరకూ ధరల తగ్గింపు అవకాశం లేదని కేంద్రపెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తేల్చిచెప్పిన విషయంవిదితమే. ఈ విషయంపై దేశీయఆయిల్ మార్కెటింగ్ సంస్థలతో ఎటువంటి చర్చలు జరగలేదని చెప్పిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఈవిధంగా స్పందించారు.

# 'జిరాక్స్' నుంచి 3వేల మంది ఔట్!

**ముంబై, జనవరి 4:** సంవత్సరం మారినా టెక్ ఉద్యోగుల ఆందోళనలు మాత్రం తగ్గడం లేదు. రోజులు గడిచే కొద్దీ మరిన్న కంపెనీలు తమ ఉద్యోగులను తగ్గించే పనిని ముమ్మరం చేస్తున్నాయి. దీంతో 2024లో టెక్ లేఆఫ్స్ మళ్లీ మొదలయ్యాయి. ప్రపంచ దిగ్గజమైన డిజిటల్ ప్రింటింగ్ అండ్ డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీస్ సంస్థ జిరాక్స్ తాజాగా ఉద్యోగుల లేఆఫ్స్ గురించి కీలక ప్రకటన చేసింది. ఈ యేడాది దాదాపు 15శాతం అంటే 3వేల మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. కొత్త సంస్థాగత నిర్మాణం, ఆపరేటింగ్ మోడల్‌ను పరిచయం చేసే ప్రణాళికలో భాగంగా తాజా తొలగింపులు వస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త ఎగ్జిక్యూటివ్ నాయకత్వ జాబితాను కూడా కంపెనీ ప్రకటించింది. వాస్తవానికి గత యేడాది చివరి నాటికి కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 20,500 మంది ఉద్యోగులను కలిగి ఉంది. ప్రకటించిన ఉద్యోగుల తొలగింపులు ఈ త్రైమాసికంలో పూర్తిచేయాలని కంపెనీ యోచిస్తోంది. కంపెనీ చేసిన తాజా ప్రకటనతో షేర్ ధర 12 శాతానికిపైగా పడిపోయాయి. ప్రపంచ వ్యాపార సేవలలో సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఐటి, ఇతర డిజిటల్ సేవలపై కంపెనీ దృష్టిని పెంచడం వంటివి ఉన్నాయి. జిరాక్స్ రీఇన్వెన్షన్ పరిణామం కంపెనీలోని మానవ వనరులను మూడు కీలక రంగాల్లో సమలేఖనం చేస్తుందని సిఇఒ స్టీవెన్ బాండ్రోక్జాక్ పేర్కొన్నారు. కంపెనీ ప్రాధాన్యత తమ ప్రింటింగ్ వ్యాపారాన్ని మెరుగుపరిచి స్థిరీకరించడంతో పాటు, కొత్త గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఏర్పాటు ద్వారా ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచడం అని పేర్కొన్నారు.

# మస్క్ కొనుగోలు తర్వాత 'ఎక్స్' విలువ 71% పతనం!

**వాషింగ్టన్, జనవరి 4:** సామాజిక మాధ్యమ దిగ్గజం 'ఎక్స్' విలువ గణనీయంగా పడిపోయినట్లు ప్రముఖ పెట్టుబడుల సంస్థ నివేదిక వెల్లడించింది. యూజర్ల సంఖ్య తగ్గడం, వాణిజ్య ప్రకటనల ఆదాయంలో కుంగుబాటు, కంటెంట్‌పై ఆందోళనలు వ్యక్తమవడం వంటివి దీనికి కారణమని పేర్కొంది. 'ఎక్స్'ను బిలియనీర్ ఎలాన్ మస్క్ 2022 అక్టోబర్‌లో 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. ఈ మొత్తంతో పోలిస్తే కంపెనీ విలువ 2023 డిసెంబరు 30 నాటికి 12.5 బిలియన్ డాలర్లకు పతనమైనట్లు కూడా వెల్లడించింది. అంటే 71.5 శాతం కంపెనీ విలువ ఆవిరైంది. మస్క్ దాన్ని సొంతం చేసుకున్న కొన్ని నెలల్లోనే యూజర్ల సంఖ్య 15శాతం తగ్గినట్లు తెలిపింది. ట్విట్టర్ పేరును 'ఎక్స్'గా మార్చడం సహా మస్క్ హయాంలో ఈ సామాజిక మాధ్యమంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు 50శాతం మంది ఉద్యోగులను తొలగించారు. కంటెంట్ నియంత్రణ విషయంలో ఉదార విధానాలను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో తప్పుడు సమాచారం 'ఎక్స్'లో ఎక్కువవుతోందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇతర దిగ్గజ సామాజిక మాధ్యమాలతో పోలిస్తే ఎక్స్‌లోనే తప్పుడు సమాచారం అధికమని గత సెప్టెంబర్‌లో ఐరోపా సమాఖ్య హెచ్చరించింది. ఎక్స్‌లో వచ్చిన మార్పులు, సమాచార నియంత్రణా విధానాలను నిరసిస్తూ పలు సంస్థలు వాణిజ్య ప్రకటనలను నిలిపివేశాయి. యూదు వ్యతిరేక పోస్టులకు మస్క్ మద్దతు తెలపడాన్ని ఆక్షేపిస్తూ డిస్నీ, ఆపిల్, కోకాకోలా వంటి సంస్థలు దూరమయ్యాయి.

# వాణిజ్యం

## సౌదీలో భారీగా బంగారం నిల్వలు..

**రియాద్, జనవరి 4:** ఇప్పటి వరకు క్రూడాయిల్ నిక్షేపాలతో ప్రపంచాన్ని శాసిస్తూ ధనిక దేశంగా మారింది సౌదీ అరేబియా. అయితే ఇప్పుడు ఆ దేశానికి భారీ ఆదాయాన్ని అందించే గోల్డ్ నిక్షేపాలు ఇటీవల బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే, సౌదీఅరేబియా ఇటీవల భారీగా బంగారు వనరులను కనుగొన్నట్లు ప్రకటించింది. దీంతో సౌదీ అరేబియా ముడి చమురు నిల్వలకు అదనపు బలంచేకూరింది. సౌదీలోని మక్కా ప్రాంతంలోని అల్ ఖుర్మా గవర్నరేట్‌లో ప్రస్తుతం ఉన్న మన్సూరా మస్సరా బంగారు గనికి దక్షిణంగా




100 కి.మీ విస్తీర్ణంలో నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ఇదే విషయాన్ని సౌదీ అరేబియా మైనింగ్ కంపెనీ ధృవీకరించింది. 2022లో స్థాపించబడిన కంపెనీ మంచి ఫలితాలను సూచిస్తోంది. డ్రిల్ ఫలితాలు మన్సూరా నిక్షేపానికి భౌగోళిక సారూప్యతలను ప్రదర్శించాయి. వివిధ సైట్‌ల నుంచి నమూనాను పరిశీలించగా, ఒక చోట టన్నుకు 10.4 గ్రాముల బంగారం, మరొక చోట 20.6 గ్రాముల హై గ్రేడ్ గోల్డ్ నిక్షేపాలను డ్రిల్లింగ్ ప్రక్రియలో గుర్తించబడ్డాయి. తాజా అన్వేషణలు ఫలవంతం కావడంతో మాడెన్‌సంస్థ 2024లో మన్సూరా చుట్టూ డ్రిల్లింగ్ కార్యకలాపాలను తీవ్రతరం చేయాలని చూస్తోంది. 2023 చివరి నాటికి మన్సూరా బంగారు గని సుమారు 7 మిలియన్ ఔన్సుల బంగారు ఖనిజాన్ని కలిగి ఉన్నట్లు నివేదించింది. ఇది సంవత్సరానికి 2,50,000 ఔన్సుల బంగారాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్లు నివేదించింది. కంపెనీ 2022లో 11,982.84 ఔన్సుల బంగారం ఉత్పత్తి చేసింది. ప్రస్తుతం కనుగొన్న కొత్త గోల్డ్ నిక్షేపాలు ప్రపంచంలోని తదుపరి గోల్డ్ రష్‌కు కేంద్ర బిందువుగా మారుతుందని మాడెన్ సిఇఒ రాబర్ట్ విల్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.